# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, డిసెంబరు 14, 2005

12 వ శా. స. V స. వాల్యూం -- IX నంబరు --3

శక సంవత్సరము - 1927, అగ్రహాయణం - 23

**WEDNESDAY, THE 14th DECEMBER, 2005**

**12 L.A. V S. VOL-- IX No. - 3**

23 **- Agrahayan , 1927 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>శ్రీమతి కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. అశోక్‌రావు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**( ఐదవ సమావేశము : తొమ్మిదవరోజు )**

**బుధవారము, డిసెంబరు 14, 2005**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

విషయ సూచిక

1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్న
4. జీరో అవర్
5. ప్రభుత్వ బిల్లులు

1. 2005, ఎన్.టి.ఆర్. ఆరోగ్య విజ్ఞానశాస్త్రముల విశ్వవిద్యాలయం( సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

6. అర్జీ సమర్పణ

7. సంతాప ప్రతిపాదనలు

   1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి గారి మృతి పట్ల
   2. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఎం. రామచంద్రయ్య గారి మృతి పట్ల

8. ప్రకటన

9. లఘుచర్చ

   వెనుకబడిన తరగతులు, గ్రామీణ చేతి వృత్తులవారి సంక్షేమం గురించి (కొనసాగింపు)

&&&&&&&&&&&

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER : Adjournment Motions have been received today.

1. Adjournment Motion given notice of by Sri K. Kala Venkata Rao Garu and others regarding stoppage of revolving fund to DWACRA GROUPS in the State is disallowed.
2. Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao Garu and others regarding taking up of immediate repair works to all minor irrigation tanks and lakes in Telangana region is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Nomula Nrasimhaiah Garu and others regarding non - providing of medical facilities to the down trodden by the Corporate hospitals though they are getting various tax exemptions from the Government is disallowed.
4. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding non - providing of medical facilities to the public by the Corporate and Multi Speciality hospitals though they are getting various exemptions from the Government is disallowed.
5. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding sale of prime lands of Government at throwaway prices in Hyderabad, in and around Ranga Reddy District and also in other districts to private organizations is disallowed and
6. the last Adjournment Motion given notice of by Sri Komireddi Ramlu Garu regarding regularisation of services of all contract employees working in Government departments is also disallowed.

All the six Adjournment Motions have not been allowed. We will go into the Question Hour. Question No. 4118.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): అధ్యక్షా, ప్రయివేటు ఆసుపత్రులలో పేదల శవాల్ని 2,5 లక్షల రూపాయలకు అమ్ముకుంటున్నారు.

("కార్పొరేట్ వైద్యశాలలపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలి" అనే ప్ల కార్డ్సు సిపిఐ (ఎం) సిపిఐ పార్టీ సభ్యులు ప్రదర్శించారు)

MR. SPEAKER : You come and meet me in the Chambers and then we will find a way out. We have to finish today's agenda. Unless you cooperate, these issues will not come up for discussion. Please take your seats. All the issues will come up.

(Members belonging to CPI (M) and CPI resumed their seats.)

( డ్వాక్రా పథకాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రభుత్వ కుట్ర అని తెలుగుదేశం పార్టీ సభ్యులు ప్ల కార్డ్సు ప్రదర్శించారు)

డా.జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్): అధ్యక్షా, తెలంగాణా ప్రాంతంలో చెరువులకు, కుంటలకు మరమత్తులు లేకపోవడంవలన గండ్లు పడుతున్నాయి.

మిష్టర్ స్పీకర్: విజయరామారావుగారు మీరు ఇచ్చిన ఎడ్జెర్నమెంటు మోషన్ పై the reply from the Chair would be...... ఇస్యూ ఏదైనా, అవునండీ ఈ ఆవేదన రోజు ఎజెండా పూర్తి చేయడంలో ఉండాలి. ఏ రోజు ఆ రోజు లిస్టుఅయిన ఎజండా పూర్తి అయ్యే దానికి మీరు సహకరించండి. The Chair can only suggest one thing which I have been repeatedly saying. Otherwise, it will not be possible.

శ్రీ కె.రోశయ్య:అధ్యక్షా, నోముల నరసింహయ్యగారు, వెంకటరెడ్డిగారు ఇచ్చిన ఎడ్జెర్నమెంటు మోషన్ మొన్న ప్రశ్న రూపంలో వచ్చింది. నేను సమాధానం కూడా కలక్టు చేసి రెడిగా వచ్చాను. నేను కూడా అనుకున్నాను. ఇక్కడ ప్రశ్న కు సమాధానం చెప్పే అవకాశం వస్తే మంచిది అని చెప్పి. కొంత నిర్లప్తత ఉన్నమాట నిజం, ఇవాళ కాదు చాలా కాలంగా వాళ్లు సదుపాయిలు పొంది కూడా తిరిగి ప్రజలకు ఏమి సేవచేయడంలేదు. గౌరవనీయులైన శాసన సభ్యుల సలహాలు కూడా తీసుకొని హౌ టు స్ట్రీమ్‌లైన్ ఇట్ అనేది మా అంతట మేము ఆలోచిస్తున్నా వీరి సలహాలు కూడా పనికి వస్తాయని అనుకున్నా కాని దురదృ

ష్టవశాత్తు సమయాభావంచేత రాలా. అందువల్ల ఎప్పుడైనా మీరు ప్రశ్న రూపంలో మరొక రూపంలోనో తమ అనుమతితో రైజ్ చేస్తే, I have no hesitation.

(అంతరాయం)

శాసనసభలో అక్కరలేదా, బయట పిలవమంటారా? శాసన సభలో చర్చిస్తే ఎక్కువ మంది సలహాలు వస్తాయని అనుకున్నాను. దానికి అవకాశం లేకపోతే, ఎప్పుడైనా మీ నల్గురుని పిల్చి మాట్లాడడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నది.

(అంతరాయం)

DR. G. VIJAYA RAMA RAO : Let the Government respond on the other issues also.

MR. SPEAKER : You meet me in the Chambers. We will find a way out to take it up.

డా.ఎన్.జనార్ధనరెడ్డి (నాగర్‌కర్నూలు): అధ్యక్షా, స్టేట్‌మెంటు ఇవ్వమనండి.

మిస్టర్ స్పీకర్: ఇష్యూని ఏవిధంగా టేకప్ చేయాలి, స్టేటుమెంటా, షార్టు డిస్‌కషనా, 304, we will find a way out. Let us complete the question hour first.

DR.N.JANARDHAN REDDY : Let the Government give a Statement.

MR. SPEAKER : Your Adjournment Motion has been disallowed. You meet me in my office. I will find a way out.

(INTERRUPTIONS)

I will examine your request. You cannot direct like that. I am advising you, I will find a way out. It will come up. Now we have to go on to the question hour.

ఉ.8.40

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TDP PARTY)

MR. SPEAKER : Whether it is a Statement, Short Discussion or under Rule 304, we will decide. The issue is not closed. Your Adjournment Motion has been disallowed. You meet me in my Chambers. I will let you know. You cannot compel like this.

(INTERRUPTIONS CONTINUED)

I will let you know. I am advising you N.Janardhana Reddy Garu, you meet me in my Chambers. I will find a way out. But the first hour is meant for questions. ఈవిధంగా చేస్తే ఒక్క ఇష్యూ కూడా రాదు. ఎజెండా పూర్తి కావటంలేదు. ప్రతి రోజు ప్రారంభంలో మనం సమయం కోల్పోతున్నాము. whatever issues have come up, they have been accommodated. They have not been out rightly rejected. They have been taken up under different provisions. I am advising you, the issue is not closed. You meet me in my Chambers. I will find a way out.

(INTERRUPTIONS CONTINUED)

We have to take up the issue. The agenda has to be completed. Every morning, we are losing time. What can we do? It is the responsibility of everyone to cooperate. Unless you cooperate, it becomes difficult. I have made it very clear. You meet me in my Chambers. I will find a way out. Then you ask. I will find a way out. Please take your seats.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): గవర్నమెంట్ పాజిటివ్‌గా ముందుకు వస్తుందేమో అడగండి. మీరు అడగకపోతే ఎట్లా?

MR. SPEAKER : I am making it very clear. You meet me in my Chambers. I will find a way out.

SRI P. KESHAV : You are not asking the Government.

MR. SPEAKER : The Chair itself is assuring you. You can come and meet me. I will find a way out. I cannot allow a Discussion now. You meet me in my Chambers. I have come to your rescue. I said, I will find a way out. This is not proper. We will find a way out.

శ్రీ పి. కేశవ్: మాకు చెబుతున్నారు. గవర్నమెంట్‌ను మీరు అడగరా? Advise the government.

MR. SPEAKER : I have said, I will find a way out. Now please take your seats. But this is not the Floor to discuss. I am sorry. This is not proper. I have already made it very clear. You meet me in my Chambers. I will find a way out.

(INTERRUPTIONS CONTINUED FROM TDP MEMBERS)

Whether under Rule 304, or a Statement, you meet me in my Chambers. I have to find time for it. You come to me. I will find a way out.

డా. ఎన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా,...............(అంతరాయం)

MR. SPEAKER : Do not come to your own presumptions.

DR. N. JANARDHANA REDDY : This is not a responsible Government.

MR. SPEAKER : Please take your seats. You meet me in my Chambers. I will find a way out.
శ్రీ ఇ. దయాకరరావు (వర్ధన్నపేట): అధ్యక్షా, ...............(అంతరాయం)

MR. SPEAKER : I have already told you, I will find a way out. You meet me in my Chambers.

SRI P. KESHAV : Speaker Sir, you ask the Government as to whether they will come forward and react.

MR. SPEAKER : That option will be utilized.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, శాసనసభలో ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్ పేరుతో వచ్చినా, మరొక రకంగా ప్రస్తావనకు వచ్చినా ఆ ప్రస్తావనలు మనసులో పెట్టుకుని తగురీతిలో చర్య తీసుకుంటుంది తప్ప అవి పెద్ద సీరియస్ కాదని మేము నిర్లక్ష్యం చేయటం లేదు. తమరికి నోటీసు ఇచ్చారు. తమరు డిస్‌ఎలౌ చేశారు. ప్రెస్‌లో కూడా ఒక ఐటమ్ వచ్చింది. Yes. Government will also look to it. గవర్నమెంట్ తగు చర్య తీసుకోదు అనే సందేహం అవసరం లేదు. గవర్నమెంట్‌కు చేతులు, కాళ్లు ఉన్నాయి. వాటితోపాటు విజ్ఞత కూడా ఉపయోగించి తగు నిర్ణయం చేస్తాము. స్పీకర్‌గారి ఆదేశం ప్రకారం ఏమి చేయమంటే అది చేస్తాము.

MR. SPEAKER : I will call the Hon'ble Minister and you and we will sit in the Chambers and sort it out. Now, please take your seats. Question No. 4118.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## కాలుష్య నియంత్రణ మండలిలో సాంకేతిక సిబ్బంది కొరత

ప్రశ్న సంఖ్య.71 (4118)

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఇల్లందు) - గౌరవనీయులైన అటవీ, పర్యావరణశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) రాష్ట్రంలోని కాలుష్య నియంత్రణ అంశాలను పర్యవేక్షించటానికి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలివద్ద సాంకేతిక సిబ్బంది తక్కువగా ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ) ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలిలోని ప్రజాసంబంధాల కార్యాలయానికి బడ్జెట్‌లో అధికంగా కేటాయించిన నిధులు పూర్తిగా అనవసరమనే విషయం వాస్తవమేనా?

ఇ) ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలిలో వృధావ్యయాన్ని తగ్గించేందుకు కార్యక్రమాన్ని రూపొందించి రాష్ట్రంలో కాలుష్య నియంత్రణ అంశాలను పర్యవేక్షించేందుకు అవసరమైన యంత్ర సాధనాలను సేకరించుచున్నదా?

**అటవీ, పర్యావరణశాఖామంత్రి (శ్రీ ఎస్. విజయరామరాజు):**

అ) అవునండీ. 203 మంజూరుచేసిన పదవులు ఉండగా 152 మంది సాంకేతిక సిబ్బంది మాత్రమే ఉన్నారు.

ఆ) ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలిలోని ప్రజా సంబంధాల కార్యాలయానికి బడ్జెట్‌లో అధికంగా ఎట్టి నిధులను కేటాయించలేదు.

ఇ) ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలిలో వృథా వ్యయం ఏదీ లేదు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలిలోని అన్ని లేబొరేటరీలకు అవసరమైన లేబరేటరీ పరికరాలను సేకరించటం జరిగింది. ఎ.పి.పి.సి.బి. ఎప్పుడు అవసరమైతే అప్పుడు ఇంకా అవసరమైన పరికరాలను సేకరించాలి.

శ్రీ గుమ్మడి నర్సయ్య: అధ్యక్షా, మంత్రిగారు 'ఎ' ప్రశ్నకు సమాధానమిస్తూ అవునండీ అంటూ 203 మంజూరుచేసిన పదవులు ఉండగా 152 మంది మాత్రమే సాంకేతిక సిబ్బంది ఉన్నారని చెప్పారు. ఇంకా 51 మందిని ఫిలప్‌చేయాలి. ఆ ఖాళీలు ఎప్పుడు భర్తీచేస్తారు? మనం పూర్తిగా కాలుష్య వాతావరణంలో ఉన్నామనే విషయాన్ని ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నాను. గాలి, నీరు, వాతావరణం విషపూరితమైపోతున్నాయి. మనకు ఉన్న సిబ్బందిలో వాటిని కనిపెట్టగిలిగే సిబ్బంది ఉన్నారా? అనేక రకాలైన పరిశ్రమలు వస్తున్నాయి. వాటినుండి విషపూరితమైన వ్యర్థపదార్థాలను బయటపడేస్తున్నారు. అదేవిధంగా హాస్పటల్స్‌నుండి వస్తున్న వ్యర్థాలను కూడా కాల్వల్లో పడేస్తున్నారు. అటువంటి వ్యర్థాలతో కాలువలు నిండిపోయి ఉన్నాయి. అవన్నీ కూడా విషాన్ని చిమ్ముతున్నాయి. దానిని నియంత్రించటానికై మనం తీసుకున్న చర్యలేవి? ఈనాడు మరొక ప్రమాదం ఉన్నది. డబ్ల్యు.టి.ఓ. ప్రవాహంవలన ఇతర దేశాలనుండి మన దేశానికి వస్తువులు దిగుమతి అవుతున్నాయి. వాటిని పరీక్షించటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందుకు తగిన సిబ్బంది మనవద్ద ఉన్నారా?

శ్రీ ఎస్. విజయరామారాజు: గౌరవసభ్యులు గుమ్మడి నర్సయ్యగారు అడగటం జరిగింది. సిబ్బందిగురించి ఇంతకుముందే చెప్పాను. 51 ఖాళీలు ఉన్న మాట వాస్తవం. కాంట్రాక్ట్ బేసిస్‌మీద పనిచేసే ఇంజనీర్స్ 37 మంది ఉన్నారు. అదేవిధంగా 8 మంది ఎనలిస్ట్‌లు కూడా పనిచేస్తున్నారు. They are working on contract basis on consolidated pay. Speaker Sir, it is an autonomous body. దానికి ఒక బోర్డ్ ఉంటుంది, ఛైర్మన్ ఉంటారు. వారికి అధికారం ఉంటుంది. In principle we have taken a decision. Shortly we are going to fill up the vacancies. కాలుష్యాన్ని పసిగట్టేవారు ఉన్నారా, లేదా అని అడిగారు. చక్కటి ప్రశ్న. సైంటిస్ట్స్ పోస్ట్‌లు 60 ఉండగా దాంట్లో 46 మంది పనిచేస్తున్నారు, 19 ఖాళీలు ఉన్నాయి. ఇప్పుడు చెప్పినట్లు 9 ఎనలిస్ట్ వేకెన్సీస్ కూడా షార్ట్‌లీ ఫిలప్ చేస్తాము. తప్పకుండా చర్య తీసుకుంటాము.

శ్రీ నరేష్‌కుమార్ అగర్వాల్ (ఇచ్ఛాపురం): శ్రీకాకుళం జిల్లా పలాస–కాశీబుగ్గకు సంబంధించి సుమారు 250 కేష్యూ ఇండస్ట్రీస్ ఉన్నాయి. దానివల్ల పొల్యూషన్ విడుదలవుతోంది.

మిస్టర్ స్పీకర్: ప్రశ్నకు సంబంధం ఉన్న ఉప ప్రశ్నలు వేస్తే సమాధానం వస్తుంది.
ఉ.8.50

నరేష్ కుమార్ గారూ, ప్రశ్నకు సంబంధించిన ఉప ప్రశ్నలు వేస్తే మీకు సమాధానం వస్తుంది.

శ్రీ నరేష్ కుమార్ అగర్వాల్: అధ్యక్షా, పొల్యూషన్‌కు సంబంధించిన కారణాలతో పలాస-కాశీబుగ్గ ప్రాంతంలోని క్యాష్యూ ఫ్యాక్టరీస్ బ్యాన్ చేయకుండా వాటినన్నిటినీ కలిపి సెపరేట్‌గా ఒక క్యాష్యూ ఇండస్ట్రీస్ జోన్ క్రింద పెట్టే ఆలోచన ప్రభుత్వం ఏమైనా చేస్తుందా అని నేను మంత్రి గారిని అడుగుతున్నాను. ఈ క్యాష్యూ యూనిట్స్‌కు సంబంధించి సుమారు ఆరు వేల మంది కార్మికులు పని చేస్తున్నారు. పైగా ఇది ఈ రోజు వచ్చిన విజ్ఞప్తి కాదు. గత 10, 15 సంవత్సరాలుగా వున్న విజ్ఞప్తే. అక్కడ ప్రత్యేకంగా మెండ్ తోట అని చెప్పి ఒకక్యాష్యూ గార్డెన్ వుంది. దానిలో ఈ యూనిట్స్ అన్నిటినీ డంప్ చేస్తే బాగుంటుంది. కాబట్టి ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని నేను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు: స్పీకర్ సర్, వారు అడిగిన ప్రశ్న వేరే అయినప్పటికీ వారి ప్రశ్నకు సంబంధించి ఆ జిల్లాకు చెందిన గౌరవ సభ్యులు కొంతమంది కోరిన మీదట క్లోజర్‌కు గత సంవత్సరమే ఉత్తర్వులిచ్చాము. ప్రస్తుతం అక్కడ బాయిల్ చేయడం లేదు. అయితే జిల్లాకు చెందిన Hon'ble Members were requested to give stay for one year more. So, we have given the stay also, After that, I think, we have given direction for the closure.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, కాలుష్య నియంత్రణకు సంబంధించి దానిని పసిగట్టి ప్రజలను అనారోగ్యం నుండి కాపాడే ఈ కాలుష్య నియంత్రణ బోర్డులో తగిన సిబ్బంది లేనందువల్ల ఇబ్బందులెదురవుతున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే కంప్లెయింట్ ఇచ్చినా పట్టించుకోని వాళ్లు ఎటువంటి కంప్లెయింట్ లేకుండానే, బోర్డుకు సంబంధించిన వాళ్లు ఎవరూ ఇన్‌స్పెక్ట్ చేయకుండానే భోన్‌గిరిలోని ఒక కెమికల్ ఫ్యాక్టరీకి సంబంధించి రెండవ యూనిట్ పెట్టుకుంటాము పర్మిషన్ ఇవ్వమని అడిగితే ఆ రెండో యూనిట్ ఇనాగరేషన్ టైంకి......బేరసారాలు కుదరలేదే ఏమో కాని మొదటి యూనిట్‌ను కూడా మూసివేయమని చెప్పి రెండింటినీ మూసివేయించారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) : అధ్యక్షా, కాలుష్య నియంత్రణ బోర్డులో మంజూరైన పోస్టులు 203 మాత్రమే అన్నారు. ఇంత తక్కువ సిబ్బందితో ఆ బోర్డు పనిచేయాలంటే చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందువల్ల సక్రమంగా ఆ బోర్డు పని చేసే స్థితిలో లేదు కాబట్టి సక్రమంగా పని చేయడం కోసం అడిషనల్ పోస్టులను క్రియేట్ చేయవలసిన అవసరముంది. ఎందుకంటే ఈనాడు హైదరాబాదు నగరం కాని ఇతర ప్రాంతాలలో కాని పరిశ్రమలు పెరిగిపోయాయి.అందువల్ల వాతావరణ కాలుష్యం కూడా బాగా పెరిగిపోయింది. దానిని నివారించడంలో బోర్డు సక్రమంగా పని చేయడం లేదు. అందుకు నేను బోర్డును తప్పు పట్టడం లేదు. ఎందుకంటే బోర్డులో సిబ్బంది చాలా తక్కువగా వుంది. అటువంటి పరిస్థితులలో ఇంత తక్కువ సిబ్బందితో బోర్డు తన కార్యకలాపాలను సక్రమంగా, సమర్థమంతంగా నిర్వహించడం కష్టం కాబట్టి వాతావరణ కాలుష్యాన్ని సక్రమమైన పద్ధతులలో తొలగించి ప్రజల ఆరోగ్యాన్ని కాపడడం కోసం బోర్డులో అడిషనల్‌గా పోస్టులను క్రియేట్ చేసి అవసరమైన సిబ్బందిని రిక్రూట్ చేస్తారా అని నేను మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజుః అధ్యక్షా, గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు చాలా సమంజసమైన ప్రశ్న అడిగారు. బోర్డులో సిబ్బంది చాలా తక్కువగా వుందని అందరికీ తెలుసు. ప్రస్తుతం బోర్డులో ఐదుమంది జోనల్ ఆఫీసర్లు, 19 మంది రీజనల్ ఆఫీసర్లు పని చేస్తున్నారు. ఇప్పటికీ కొన్ని ఖాళీలున్నాయి. వారు చెప్పిన విషయాన్ని ఆలోచించి అవసరమైనప్పుడు తప్పకుండా we will create additional posts. అప్పుడు ఆ పోస్టులను రిక్రూట్ చేసుకుంటాము. ఇక నర్సింహయ్య గారు చెప్పిన విషయానికి సంబంధించి అసలు బేరసారాలనేవే లేవు. నేను బేరసారాలనే పొల్యూషన్‌కు దూరంగా వుంటానని అందరికీ తెలుసు. గత 30 సంవత్సరాలలో నేను ఐదు సార్లు ఎమ్ ఎల్ ఎ గా, మూడు సార్లు ఎమ్ పి గా చేశాను. I have not given a room fo any corruption. వారు చెప్పిన విషయాన్ని స్పెసిఫిక్‌గా ఇస్తే దానిపై I will take action definitely. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనేది అటానమస్ బాడీ. అక్కడి నుండి నాకు ఫైల్స్ రావు, ఏమీ రావు I am intended to give replies in the House. అందుచేత వారు స్పెసిఫిక్‌గా ఇస్తే ఐ విల్ టేక్ యాక్షన్ అని మరొకసారి తెలియజేస్తున్నాను.

## ఆర్యవటం నుండి వేళంగి వరకు గల పంచాయితీ రాజ్ రోడ్డు శిధిలావస్థ

ప్రశ్న నెం. 72(3940 )

శ్రీ డి. వెంకటేశ్వర్లు (తాళ్లరేవు)– గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారాః

అ. తూర్పు గోదావరి జిల్లా, ఆర్యవటం నుండి తుమ్మలపల్లి లంక రోడ్డు మీదుగా వేలంగి వరకు వేసిన తొమ్మిది కిలోమీటర్ల పంచాయతీ రాజ్ రోడ్డు పూర్తిగా దెబ్బ తిని రాకపోకలకు అనువుగా లేనందున ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురి అవుతున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, ఎప్పటిలోగా సదరు రోడ్డు పనుల కోసం నిధులను మంజూరు చేస్తారు?

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి):**

అ. అవునండీ.

ఆ. తదుపరి ఆర్థిక సంవత్సరం అంటే 2006-2007లో ప్రాధాన్యత ప్రకారంగా పనిని చేపట్టడమవుతుంది.

శ్రీ డి. వెంకటేశ్వర్లుః అధ్యక్షా, ఈ రోడ్డు ఆవశ్యకతను మంత్రి గారు గుర్తించినందుకు కృతజ్ఞతలు. తూర్పుగోదావరి జిల్లా, తాళ్లరేవు నియోజకవర్గంలోని కాజులూరు-కరణాల మండలాల మధ్యనున్న ప్రధాన రహదారి ఇది. ఆర్యవటం నుండి తుమ్మలపల్లి లంక వరకు వేలంగి పోయే రహదారి తొమ్మిది కిలోమీటర్ల దూరం వుంటుంది. ఈ మార్గంలో మొత్తం ఏడు గ్రామాలున్నాయి. ఆర్యవటం, తుమ్మలపల్లి లంక, శ్రీగలిపల్లి లంక, ఎండమూరు, వడ్డిపాలెం, పెద కొత్తూరు, చిన కొత్తూరు, వేలంగి..... ఈ మార్గంలో జనం నిత్యం రద్దీగా తిరుగుతారు. ఇది పంచాయతీరాజ్‌కు సంబంధించిన రోడ్డు. చాలా పాడై పోయి వుంది. ముఖ్యంగా ఈ రోడ్డు మీద నిత్యం ప్రయాణించేవారు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఈ రహదారిలో తుమ్మలపల్లి లంక, శ్రీగలిపల్లి లంక, వడ్డిపాలెం అనే మూడు గ్రామాలున్నాయి. వీటికి ఈ దారి తప్ప వేరే దారి లేదు. ఈ మూడు గ్రామాల ప్రజల నిత్యం ఈతొమ్మిది కిలోమీటర్ల దూరం వెళ్లాలి. ఈ రోడ్డులో మూడు కిలోమీటర్లు మొత్తం మట్టి రోడ్డు. గ్రావెల్‌కుకూడా నోచుకలేదు.

గతంలో నిర్లక్ష్యానికి గురైన ఈ రోడ్డును ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలోనే మంజూరు చేయమని అడుగుతున్నాను. ఇంకొక ముఖ్యమైన విషయమేమంటే ఈ రోడ్డు ప్రక్కనే కోరాడ మీడియం డ్రైయిన్‌కు సంబంధించిన రోడ్డు వుంది. ఈడ్రెయిన్ క్రింద పదివేల ఎకరాల్లో రైతాంగం పంట పండిస్తున్నారు. సంవత్సరానికి మూడు పంటలు పండిస్తున్నారు. ఈ డ్రెయిన్ మీద, పాడై పోయిన రోడ్డు మీద గ్రామానికి, రైస్ మిల్లుకి రైతులు తమ వుత్పత్తులను తీసుకురావాలంటే బస్తాకి పది రూపాయల చొప్పున అవుతుంది. దాని వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇక వర్షం వస్తే ఇంకా ఎన్నో బాధలు పడవలసి వస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ ఆర్థిక సంవత్సరంలోనే మంత్రి గారు పంచాయతీరాజ్ నుండి కాని, నాబార్డు నుండి కాని లేకపోతే ప్రైమ్ మినిస్టర్ గ్రామ సడక్ యోజన క్రింద కాని మంజూరు చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః అధ్యక్షా, ఈ ఆర్యవటం నుండి వేలంగి వరకు వున్న రోడ్డు వారన్నట్లు తొమ్మిది కిలోమీటర్లు కాదు. ఆరు కిలోమీటర్లే వుంటుంది. మధ్యలో తుమ్మలపల్లి లంక అనే విలేజ్ వుంది. అది కేవలం 552 మంది జనాభా వున్న ఒక చిన్న కుగ్రామం. ఆరు కిలోమీటర్ల రోడ్డు వుంటే అందులో రెండు కిలోమీటర్లు WBMరోడ్డు వుంది.0.6 కిలోమీటర్లు గ్రావెల్ రోడ్డువుంది. అట్లాగే వేలంగి తుమ్మలపల్లి లంక మధ్య ఒక కిలోమీటర్ ఎర్త్ వైడ్ రోడ్డు, 2.5 కిలోమీటర్ల గ్రావెల్ రోడ్డు వుంది. మరి ఆ రోడ్డులో బస్సులు ఎందుకు నడపడం లేదో నాకు అర్థం కావడం లేదు. అంత కంటే అధ్వాన్నమైన రోడ్లు చాలా వున్నాయి. అలాంటి రోడ్ల మీద కూడా బస్సులు నడుస్తున్నాయి. ఏది యేమైనా వారడిగినట్లు రాబోయే ఆర్థిక సంవత్సరంలో తప్పకుండా ఈ పనిని టేకప్ చేయడం జరుగుతుంది.

ఉ.9.00

శ్రీ కె. వెంకట నర్సయ్య (మధిర) ః అధ్యక్షా, మొన్న సెప్టెంబరులో వచ్చిన తుఫాను రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన సంద ర్భంలో మా ఖమ్మం జిల్లాలో చాలా పెద్ద ఎత్తున వరదలు వచ్చాయి. మధిర నియోజకవర్గంలో టోటల్‌గా మూడు నదులు ప్రవ హించి రోడ్లన్నీ చిన్నాభిన్నం అయ్యాయి. వరదల వల్ల జరిగిన నష్టానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా రాలేదు, రాష్ట్రానికే వచ్చిన పరిస్థితి లేదు. అంత పెద్ద ఎత్తున తుఫాను వచ్చి ఇప్పటికి మూడు నెలలు దాటినా , ఆ దెబ్బతిన్న రోడ్లను ఇంతవరకు బాగు చేయలేదు. నా నియోజకవర్గంలో తీవ్రమైన నష్టాలు జరిగాయి. ఒక్క రోడ్డు కూడా బాగు చేయలేదు. ప్రజలు నిత్యం నడిచే రోడ్లన్నీ ఖరాబైన పరిస్థితి వుంది. తుఫాను వల్ల నష్టపోయిన ప్రాంతాలకు నిధులు వెంటనే ఇచ్చి అక్కడి రోడ్లు బాగు చేయకపోతే చాలా నష్టదాయకంగా ఉంటుందని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

MR. SPEAKER : Minister garu, just make a note of it.

## శ్రీకాకుళం జిల్లాలో పి.హెచ్.రోడ్ల శిథిలావస్థ

ప్రశ్న నెం .73(4354)

శ్రీ కె. మోహన్‌రావు (పాతపట్నం) – గౌరవనీయులైన రోడ్లు, భవనాలు శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమా చారం తెలియజేస్తారాః

అ) శ్రీకాకుళం జిల్లాలో పిహెచ్ రోడ్లపై టన్నుల కొద్ది గ్రానైటు రాళ్లను రవాణా చేస్తున్నందు వల్ల రాకపోకలకు అంతరాయం కలు గుతూ, రోడ్లు దెబ్బతింటున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**రోడ్లు, భవనాలు, ఓడరేవుల శాఖ మంత్రి తరపున రెవెన్యూ శాఖా మంత్రి ( శ్రీ ధర్మాన ప్రసాదరావు )ః**

అ) అవునండీ
ఆ) గ్రానైట్ రాయి తీసుకెళుతున్న ట్రెయిలర్లు తరచుగా పాలకొండ –హద్దుబంగి రోడ్డుపై వెళుతున్నాయి. 2005 సెప్టెంబరు, అక్టోబరు మాసాలలో వచ్చిన తుఫాను, భారీ వర్షాల వల్ల సమస్య తీవ్రమయింది కొన్ని ప్రాంతాలలో ఈ రోడ్డు కుంగిపోయి, పెద్ద పెద్ద రంధ్రాలు పడ్డాయి. దరిమిలా, 2005 అక్టోబరులో గ్రానైట్ రాళ్లను తీసుకువెళుతున్న కొన్ని ట్రెయిలర్లు కుంగిపోయిన రోడ్డుపై కూరుకుపోయి రాకపోకలకు అంతరాయం కలిగింది. అయితే, అవసరమైన ప్యాచ్ వర్క్ పనిని వెంటనే పూర్తి చేసి రోడ్డును రాకపోకలు సజావుగా సాగడానికి వీలుగా బాగు చేయడమయింది.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం) : అధ్యక్షా, స్టేట్ హైవేస్‌ను గాని, పంచాయతీ రాజ్ రోడ్లను గాని పది నుంచి పదిహేను టన్నులు రవాణా చేసుకోవడానికి మనం ఆ రోడ్లను డిజైను చేసుకుంటాం . మా జిల్లాలో గ్రానైట్స్ ఎక్కువగా వున్నాయి . ఒక్కొక్క రోడ్డుపై యాభై టన్నులతో లారీలు వెళ్లడం వల్ల రోడ్లు ఎన్నిసార్లు వేసినా వెంటనే పాడైపోతున్నాయి. అందులో ప్రధానంగా పాలకొండ –హద్దుబంగి రోడ్డు చాలా అధ్వాన్నంగా ఉంది. పర్లకామిడిలో జరుగుతున్న గ్రానైట్స్‌ను ఇక్కడకి తీసుకరావడం వల్ల ఈ రోడ్డు పూర్తిగా పాడైపోయింది. టెంపరరీగా మరమ్మత్తులు చేస్తున్నామని మంత్రిగారు చెబుతున్నారు, ఇంతవరకు ఎక్కడా కూడా పనులు ప్రారంభం చేయలేదు. అదృష్టం కొద్దీ ఆర్ అండ్ బి శాఖను కూడా మా జిల్లా మంత్రిగారే చూస్తున్నారు. మా జిల్లాలో ఉన్న రోడ్ల పరిస్థితి వారికి స్పష్టంగా తెలుసు . మేము ఏదైనా అడిగితే తొమ్మిది సంవత్సరాల నుంచి మీరు ఏమి చేశారంటున్నారు. మీరు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైనా ఇంకా తొమ్మిది సంవత్సరాల గురించే మాట్లాడుతున్నారు. మాజిల్లా రోడ్ల పరిస్థితి మంత్రిగారికి స్పష్టంగా తెలుసు . గత సెప్టెంబరులో వచ్చిన భారీ వర్షాల వల్ల హద్దుబంగి–పాలకొండ రోడ్డు మాత్రమే కాదు ఏ రోడ్డు కూడా సరిగా లేదు. మంత్రిగారు కూడా మొన్న జరిగిన డిడిఆర్‌సి మీటింగులో అంగీకరించారు. పాట్ హోల్స్ కప్పండి, మరమ్మత్తులు చేయండని అధికారులకు ఆదేశాలిస్తున్నారు గాని, ఈ సంవత్సరం కురిసిన భారీ వర్షాల వల్ల పాడై పోయిన రోడ్లకు ఆర్ అండ్ బి నుంచి గాని, పంచాయతీరాజ్ డిపార్టుమెంటు నుంచి గాని ఒక్క పైసా కూడా రిలీజ్ కాలేదు. ఉదాహరణకు టెక్కలి–పాతపట్నం రోడ్డు చాలా ప్రధానమైన రహదారి . మనుష్యులు కూడా నడవలేని పరిస్థితి వుంది. అలాగే జిపిన్ (జడ్డంగి–పింద్రువాక) రోడ్డు కూడా అలాగే వుంది. మంత్రిగారు మాజిల్లాకు చెందిన వారే కాబట్టి వారికి చెప్పనవసరం లేదు. జిల్లాలో రోడ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది కాబట్టి వెంటనే స్పందించాలి.

మాజిల్లాకు సంబంధించి ఆర్ అండ్ బి డివిజన్లు రెండున్నాయి. ఒకటి – టెక్కలి, రెండు–శ్రీకాకుళం . ఈ రెండు డివిజన్లకు సంవత్సరం నుంచి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు లేరు. శ్రీకాకుళం డివిజనుకు విజయనగరం నుంచి వచ్చిన అధికారి ఇన్‌ఛార్జ్‌గా పని చేస్తున్నారు, అలాగే టెక్కలి డివిజనుకు పార్వతీపురం నుంచి వచ్చిన అధికారి ఇన్‌ఛార్జ్ గా పని చేస్తున్నారు. వాళ్లు వారివారి డివిజన్లలోనే రోడ్లను సరిగా చూడలేని పరిస్థితి వుంది. అలాంటపుడు అంత దూరం నుంచి వచ్చి ఈ రోడ్లను పరిశీలించాలంటే ఇక పరిస్థితి ఏవిధంగా ఉంటుందో మనందరికీ తెలుసు . ఈ రెండు డివిజన్లకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లను వెంటనే నియమించాలి, రోడ్ల మరమ్మత్తులకు ఒక్క పైసా కూడా రిలీజ్ కాలేదు. కాబట్టి వెంటనే నిధుల రిలీజ్ చేసి కనీసం పాట్ హోల్స్‌ను కప్పే చర్యలు చేపట్టండి, వీటినైనా చేపట్టకపోతే పరిస్థితి ఇంకా విషమిస్తుంది, ఇప్పటికే చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. కల్వర్టులన్నీ పోయాయి, మంత్రిగారు వెంటనే స్పందించి మా జిల్లాకు న్యాయం చేయాలి. జిల్లా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు . మినిష్టర్‌గారు గత తొమ్మిది సంవత్సరాల గురించి మాట్లాడకుండా వెంటనే శ్రీకాకుళం జిల్లాలో రోడ్ల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ జి.ఎస్.ఎస్. శివాజీ (సోంపేట) : అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించి మంత్రిగారిని మీద్వారా రెండు ఉప ప్రశ్నలు అడుగుతున్నాను. ఒకటి – ఓవర్ లోడుతో వెళుతున్న వెహికిల్స్‌ను నియంత్రించే పద్ధతి ఉన్నప్పటికీ ఆ పద్దతి ప్రకారం నియంత్రణను

ఎందుకు అమలు చేయడం లేదు? గ్రానైట్‌ను తీసుకువెళుతున్న లారీలు ఓవర్ లోడుతో వెళుతున్నాయి. ఆ వెయిట్‌ను మనం ఎస్కేప్ చేయలేం . అది నియంత్రిస్తే ఈ కార్యక్రమం ఆపడానికి కొంత సాధ్యమవుతుంది. నియంత్రణ కార్యక్రమాలు స్ట్రిక్ట్‌గా అమలు చేస్తారా? రెండు – ఈ మైనింగ్ సెస్ రాష్ట్ర ఖజానాకు జమ అవుతున్న విషయం మంత్రిగారికి తెలుసు . గ్రానైట్ వల్ల ఏదైతే మైనింగ్ సెస్ రాష్ట్రానికి జమ అవుతోందో ఆ సెస్‌ను ఈ రహదారులకు అత్యంత ప్రాధాన్యత క్రింద ఖర్చు చేసి పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయాలి. టెంపరరీ రిలీఫ్ క్రింద చేపడతామని మంత్రిగారు చెబుతున్నారు , అలా గాకుండా పూర్తి స్థాయిలో ఈ రోడ్ల మరమ్మత్తులు చేస్తారా? అని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల రోడ్లు పాడైపోయిన మాట వాస్తవం . ఈ సంవత్సరం నాన్ ప్లాన్ వర్క్స్‌లో పాలకొండ – హద్దుబంగి రోడ్డు కు కొన్ని రీచెస్‌కు అవసరమైన మేరకు నిధులు కేటాయించడం జరిగింది. కొన్ని పనులు జరుగుతున్నాయి, కొన్ని జరగవలసిన అవసరం వుంది. రీచ్‌వైజ్ డీటెయిల్స్ ప్రకారం మార్చి 31కల్లా ఈ పర్టిక్యులర్ రోడ్డుకు వుండే పనుల మరమ్మత్తులను పూర్తి చేయడం జరుగుతుంది. ఇప్పటికే వర్షాలు ముగిశాయి కాబట్టి జిల్లాలో పాడైపోయిన రోడ్లు, పాట్ హోల్స్‌ను కప్పడం తదితర పనులు ఈ సీజనులో పూర్తి చేసి తప్పకుండా రోడ్లన్నీ కూడా traffic worthy గా ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

అలాగే డివిజన్లలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు లేరనే మాట వాస్తవం . రీసెంటుగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను పోస్ట్ చేయడం జరిగింది. ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విధులలో చేరినట్లు తెలిసింది, మరొకాయన ఇంకా చేరవలసి వుంది. అక్కడ వున్న వర్క్‌లోడును దృష్టిలో పెట్టుకుని శ్రీకాకుళం, విజయనగరాలకు ఒక సర్కిల్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ ఒక సూపరింటెండింగ్ ఇంజనీర్‌ను పోస్ట్ చేశారు. ఆయన నాలుగు రోజుల క్రితమే ఛార్జ్ తీసుకుని పనులను మానీటర్ చేయడం జరుగుతోంది. గత తొమ్మిది సంవత్సరాల నుంచి వర్షాలు అంతగా లేవు, ఈ సంవత్సరం శ్రీకాకుళంలో భారీ వర్షాలు పడడం వల్ల రోడ్లన్నీ పాడైపోయిన మాట నిజమే . ప్రాధాన్యతలను బట్టి, నిధుల సావకాశాన్ని బట్టి రోడ్ల మరమ్మత్తులకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

అవసరమైన అర్హతలు, అనుమతులు లేకుండా లారీలు లోడ్లు తీసుకెళుతున్న మాట వాస్తవం . కాని దీనిలో మార్పులు చేయడానికి ఆర్ అండ్ బి కు మెకానిజం లేదు. వెహికిల్స్ అంత లోడును తీసుకెళ్లడానికి పర్మిషన్ ఉందా లేదా అన్నది ట్రాన్స్‌పోర్టు వాళ్లు చూడవలసిన అవసరం వుంది. వెహికిల్ హార్స్ పవర్‌ను బట్టి ఎంత లోడుతో వెళ్లాలనే విధానం ట్రాన్స్‌పోర్టులో ఉన్నట్లుంది. అలాంటి చట్టాన్ని కేంద్రప్రభుత్వం ఇప్పటికే తీసుకరావడం జరిగింది. దానికి అనుబంధంగా రాష్ట్రంలో కూడా ఒక చట్టాన్ని తీసుకొచ్చి ఇలాంటివి మానీటర్ చేయాలని రకరకాల సంఘాల ప్రతినిధుల నుంచి, వివిధ వర్గాల నుంచి ప్రతిపాదనలు వస్తున్నాయి. వాటిని పరిశీలన చేయవలసిన అవసరం ఉంది. ఇలాంటి చట్టం తీసుకొచ్చినపుడు ఆర్ అండ్ బి వాళ్లు వీటిని నియంత్రించే అవకాశం వస్తుందని మనవి చేస్తున్నాను. అలాగే మైనింగ్ సెస్ అన్నది ఇప్పటికే అక్కడి స్థానిక సంస్థలకు, ప్రభుత్వానికి ఏదో కొంత రేషియోలో వెళుతున్నట్లుంది. దాన్ని నేరుగా ఆర్ అండ్ బి వాళ్లు తీసుకోవడం కుదరదు. ప్రభుత్వమే ఆ శాఖకు ఆ ఫైనాన్షియల్ ఇయర్‌లో నిధులు కేటాయించే అవకాశం ఉంది. అన్ని సెస్‌లను లేదా ట్యాక్స్‌లను ఏ డిపార్టుమెంటుకు ఆ డిపార్టుమెంటు తీసేసుకుంటే ప్రభుత్వాన్ని రన్ చేయడం వీలు కాదు. అది సమంజసం కాదు, ప్రభుత్వమే చూసి అవసరాన్ని బట్టి నిధులను రిలీజ్ చేస్తుంది.

ఉ–.9.10

శ్రీ కె. అచ్చన్నాయుడు: అధ్యక్షా, మంత్రిగారు మా జిల్లాకు వచ్చినప్పుడు ఏమి సమాధానం చెప్పారో అదే సమాధానం యిక్కడ కూడా చెప్పారు. ఈ సంవత్సరం భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రోడ్స్‌కు ఏమైనా డబ్బు రిలీజ్ చేశారా? జిల్లాల

వారీగా ఎంత గ్రాంట్స్ యిచ్చారనేది చెప్పమనండి. ఈనాడు ఆర్ అండ్ బి శాఖవారు ముఖ్యమంత్రిగారి జిల్లా అయిన కడప జిల్లాకు భారీ స్థాయిలో నిధులు యిస్తున్నారు. మంత్రిగారి జిల్లా అయిన తూర్పు గోదావరి జిల్లాకు కూడా విపరీతంగా నిధులు యిస్తున్నారు. కనీస స్థాయిలో అయినా మిగతా జిల్లాలకు నిధులు మంజూరు చేయాలి కదా. అక్కడ రోడ్స్ చాలా అధ్వాన్న పరిస్థితిలో వున్నాయి. మేము రోడ్లను బంగారంతో వేయండని అడగడం లేదు. రాకపోకలకు వీలుపడే విధంగా కనీస స్థాయిలో అయినా రోడ్స్ వేయాలి. మేము ఏది అడిగినా మాటలు చెబుతున్నారు. ఆర్ అండ్ బి శాఖను మా జిల్లాలో రు. 20 కోట్లు అడుగుతే ఒక్క రూపాయి కూడా రిలీజ్ చేయలేదు. మీటింగ్స్‌లో అధికారులను అడుగుతే , డబ్బు లేదని మంత్రిగారే స్వయంగా ఆదేశాలు యిస్తున్నారని అంటున్నారు. రు. 20 కోట్లు అడుగుతే కనీసం, రు 5 కోట్లు, రు. 10 కోట్లు అయినా యివ్వవచ్చును కదా. మాటలతో కాలయాపన చేయడం భావ్యం కాదు. దయచేసి వెంటనే డబ్బు రిలీజ్ చేయండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, సహజంగా జిల్లాల నుండి ప్రతిపాదనలు వస్తాయి. ప్రాధాన్యతా క్రమాన్ని బట్టి అవసరమైన నిధులను శాంక్షన్ చేస్తాము. మార్చ్ వరకు నిధులకు సంబంధించి ఎక్కడ ఎంత అనేది ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుంది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్(మేడ్చల్): అధ్యక్షా, ఫస్ట్ ఆఫ్ ఆల్ , రాష్ట్రవ్యాప్తంగా రోడ్స్‌కు జరిగిన డ్యామేజ్ తీవ్రంగా వుంది. అన్ని రోడ్స్ చాలా చెడిపోయి వున్నాయి. పాట్ హోల్స్‌ను నెగ్లెక్ట్ చేస్తే రోడ్డు మొత్తం పాడవుతుంది. అన్ని రోడ్ల పరిస్థితి అదేమాదిరిగా వుంది. ఇచ్చిన గ్రాంట్స్ తక్కువ . అందులోను రెండు జిల్లాలకు ఎక్కువ శాంక్షన్స్ యిచ్చారనేది ఆరోపణ మాత్రమే కాదు. పత్రికల్లో కూడా వచ్చింది. ఏ జిల్లాకు ఎంత గ్రాంట్స్ యిచ్చారో మంత్రిగారిని ఫిగర్స్ చెప్పమనండి. కడప జిల్లాకు, తూర్పు గోదావరి జిల్లాకు మేగ్జిమం గ్రాంట్స్ వెళ్లిపోయినట్లుగా అధికారులు చెబుతున్నారు. గ్రాంట్స్‌కు సంబంధించి మమ్మలను ఏమి చేయమంటారో మంత్రిగారిని చెప్పమనండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: గత పది సంవత్సరాల్లో ఎన్నడూ లేనంత వర్షపాతం ఈసంవత్సరం వుండడం వల్ల రోడ్స్ పాడైనందున రిపెయిర్స్ చేయవలసిన అవసరం వుంది. ప్రాధాన్యతా క్రమంలో చేయవలసి వున్నది. ప్రధాన ప్రశ్న పాలకొండ – హద్దుబంగి రోడ్డుకు సంబంధించింది. దీనికి సంబంధించిన సమాచారం నా దగ్గర వుంది. ఆ రోడ్డుకు సంబంధించి ఎంత ఖర్చు చేస్తున్నామనేది, ఎప్పటికి పూర్తి చేస్తామనేది యిప్పుడు యివ్వగలను. నిధుల ఎలకేషన్‌కు సంబంధించి ప్రభుత్వం ఏ జిల్లాకు ఎంత యిచ్చిందనేది రహస్యం కాదు. డ్యామేజెస్ ఎక్కువగా వున్నాయని భావిస్తే ప్రభుత్వం అటువంటి చోట్ల అవసరమైన చర్యలు తీసుకుంటుంది. ఇది ప్రజలకు తెలియకుండా చేసేది కాదు కదా. ఇంకా ఎక్కువ వివరాలు కావాలంటే మరొక రూపంలో వస్తే సమాచారం యిస్తాము.

శ్రీ కె. అచ్చన్నాయుడు: మాకు కరెక్ట్ సమాధానం చెప్పమనండి అధ్యక్షా. నేను స్పష్టంగా అడిగాను.

మిస్టర్ స్పీకర్: ఇదే లాస్ట్ సప్లిమెంటరీ .

శ్రీ కె. అచ్చన్నాయుడు: మొన్న సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాల కారణంగా పాడైపోయిన రోడ్లకు సంబంధించి ఏ జిల్లాకు ఎన్ని నిధులు కేటాయించారు?

మిస్టర్ స్పీకర్: ఇది శ్రీకాకుళం జిల్లాకు సంబంధించిన ప్రశ్న .

శ్రీ కె. అచ్చన్నాయుడు: శ్రీకాకుళం జిల్లా బాగా నష్టపోయిన జిల్లా. ఆ జిల్లాకు ఎన్ని నిధులిచ్చారో చెప్పమనండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, (అ) శ్రీకాకుళం జిల్లా , పెహెచ్ రోడ్డుపై టన్నుల కొద్ది గ్రనైట్ రాళ్లను రవాణా చేస్తున్నందువల్ల రాకపోకలకు అంతరాయం కలుగుతూ , రోడ్లు దెబ్బతింటున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? (ఆ) అయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? ఈ ప్రశ్నలకు జిల్లాలవారీ ఎలకేషన్‌కు ఏమిటి సంబంధం? మరొక ప్రశ్న వేయమనండి. అన్ని వివరాలు యివ్వడం జరుగుతుంది.

## ఎ.పి. ట్రాన్స్‌కోలో వ్యర్థ సామాగ్రి

ప్రశ్న నెం.74(3962)

**Sarvasri Malreddy Ranga Reddy** (Malkapet)**, Chada Venkat Reddy(Indurthi), G Demudu(Chintapalli), Shaik Nazar (Vijayawada West),R Ravindra Kumar (Devarakonda), P Venkat Reddy(Munugodu), P Venkateswarulu(Burgampahad), Komireddi Ramulu(Metpalli), TGopala Krishna(Peddapuram)S.Udayabhanu(Jaggaiahpet), B Krishnarjuna Chowdari(Alamuru), T Narasimham(Jaggampet) -** Will the Hon'ble Minister for Information, Public Relations and Energy and Coal be pleased to State :

a) Whether it is a fact that the various equipments that have been purchased by the APTRANSCO during the year 1988 with crores of rupees worth are lying idle in transmission store yards at Visakhapatnam, Hyderabad, Tirupathi and Nellore ;
b) Whether it is also a fact that large scale equipment has got damaged;
c) Whether the Vigilance and Enforcement Wing has conducted an enquiry and submitted a report to the Government ;
d) If so, the action taken by the Government in this regard.

**MINISTER FOR INFORMATION, PUBLIC RELATIONS AND POWERSRI ( MOHD. ALI SHABBIR ) :**

a) No Sir.
b) No Sir.
c) The Vililance and Enforcement Wing has verified the stocks at Visakhapatnam, Hyderabad, Tirupathi and Ongole and recommended some measures for disposing of material which is not useful.
d) Most of the materials recommended for disposal by Vigilance Wing are not absolete. These materials are essentially required to meet any exigency on the existing equipment. During emergencies these materials will be utilized to ensure power supply is restored quickly.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా, ఎపి ట్రాన్స్‌కోలో అవసరం వున్నా, లేకపోయినా కోట్లాది రూపాయలు వెచ్చించి రాష్ట్ర వ్యాప్తంగా వస్తువులు కొంటున్న విషయం వాస్తవమేనా? 1988 నుండి కొనుగోళ్లు ఈ రకంగా చేస్తున్నారు. దీన్ని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ తప్పుపట్టింది. విజిలెన్స్ శాఖ చీవాట్లు పెట్టినా వీరిలో కదలిక రాలేదు. 15 సంవత్సరాలుగా అస్తవ్యస్థంగా కొనుగోళ్లు చేస్తున్నా ఇప్పటివరకు ఏమాత్రం పట్టించుకోలేదు. ఇప్పటికే ఎపి ట్రాన్స్‌కో ఎలా వుందో తమకు తెలుసు. విజిలెన్స్ శాఖ వారు చెప్పినప్పటికీ ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఒకవేళ తీసుకుంటే ఏమి చర్యలు తీసుకున్నారు? ఈ రాష్ట్రంలో కొనుగోళ్లు చేసిన వస్తువుల విలువ ఎంత? ఆ వస్తువులు ఎక్కడెక్కడ వున్నాయి? ఏ తేదీలలో కొనుగోళ్లు చేశారు? ఇప్పుడు ఉపయోగిస్తున్నారా, లేదా అనే సమాచారం మీ దగ్గర వుందా? కొన్న డేట్ ఏమిటి? వాడిన డేట్ ఏమిటి? రికార్డ్స్‌లో ఏమి వుందనేది మంత్రిగారు చెప్పవలసిన అవసరం వుంది. ఇది రు. 30 కోట్లకు సంబంధించిన వ్యవహారం . విజిలెన్స్ శాఖ కూడా

తప్పు పట్టింది. ఎంతో అస్తవ్యస్థంగా, అవసరం వున్నా, లేకపోయినా విద్యుత్ శాఖలో ఈ రకంగా కొనుగోలు చేసి పడేశారు. అటువంటి వారిపై సరియగు చర్యలు లేవు. ఏమి చర్యలు తీసుకోబోతున్నారు?

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, 1988 లో ఎపి ట్రాన్స్‌కో కొనుగోలు చేసిన వివిధ పరికరాలు, విశాఖపట్నం , హైదరాబాదు, తిరుపతి, నెల్లూరులలోని ట్రాన్స్‌మిషన్ స్టోర్ యార్డ్స్‌లో నిరుపయోగంగా పడి వున్న విషయం వాస్తవమేనా అని అడుగుతే ' లేదు ' అన్నారు. ఇది మరీ పచ్చి అబద్ధం . వాటిలో ఎక్కువ పరికరాలు దెబ్బతిన్న విషయం కూడా వాస్తవమేనా అని అడుగుతే ' లేదు' అన్నారు. నిఘా అమలు విభాగం దర్యాప్తు చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించిందా, అయితే ఆ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి అని అడుగుతే , నిఘా విభాగం తనిఖీలు చేసి ఉపయోగం లేని మెటీరియల్‌ను తొలగించడం కోసం కొన్ని సిఫార్సులు చేసిందని చెప్పారు. మెటీరియల్ లేకపోతే సిఫార్సులు ఎలా చేస్తారు? ఇందులో కన్‌ఫ్యూజన్ వుంది. అధికారులు వ్రాసిన జవాబును మంత్రిగారు చదివి వుంటారు. విశాఖపట్నం, హైదరాబాదు, తిరువపతి, నెల్లూరులలోని స్టోర్ యార్డ్స్‌లో ఎక్కడ ఎంత మెటీరియల్ వుంది? ఆ మెటీరియల్ కాస్ట్ ఎంత? అందులో పనికిరాకుండా చెడిపోయిన మెటీరియల్ ఎంత? మంత్రిగారు పూర్తి వివరాలు చెబితే బాగుంటుంది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, 1988లో రు. 43 కోట్ల 86 లక్షల విలువైన వివిధ పరికరాలను కొనుగోలు చేసిన విషయం వాస్తవం . అందులో రు. 40 కోట్ల 92 లక్షల విలువైన పరికరాలను వినియోగించాము. రు. 2 కోట్ల 94 లక్షల విలువైన పరికరాలు మిగిలిన విషయం వాస్తవం . అందులో డిటెయిల్స్ వున్నాయి. ఈ సంవత్సరం రు. 300 కోట్ల విలువైన వస్తువులు కొన్న విషయం వాస్తవం . కొన్న దానిలో 5 శాతం మార్జిన్ పెడతారు. ఎమర్జెన్సీకి, పవర్ బ్రేక్ అవుతే యిమీడియేట్‌గా రిపెయిర్స్ చేయడం కోసం ఆ రకంగా మార్జిన్ పెట్టడం జరుగుతుంది. హైదరాబాదు, వైజాగ్, తిరుపతి, నెల్లూరు మొదలైన చోట్ల ట్రాన్స్‌మిషన్ స్టోర్ యార్డ్స్ వున్నాయి. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ వారు 17.01.2004 తేదీ నాడు ఒంగోలులో , 20.06.2005 తేదీ నాడు హైదరాబాదులోని ఎర్రగడ్డలో, 20.06.05 తేదీనాడు విశాఖపట్నంలోని గాజువాకలోని స్టోర్స్ తనిఖీ చేసిన విషయం వాస్తవం . తనిఖీ చేసి రు. 29 కోట్ల విలువైన వస్తువులు వున్నాయని వారు మా డిపార్ట్‌మెంట్‌కు చెప్పడం జరిగింది. వారు సూచించింది ఏమంటే , టెక్నికల్‌గా కమిటీని నియమించి ఏరకంగా డిస్పోజ్ చేయాలనేది సూచనలు తీసుకోవాలని. వారు సూచించిన విధంగా టెక్నికల్ కమిటీ ని ట్రాన్స్‌కో వారు 12.04.05 తేదీన ఏర్పాటు చేయగా, ఆ కమిటీ వారు 27.06.05 తేదీన నివేదికను సమర్పించారు. తమ దగ్గర రు. 10 కోట్ల విలువైన వస్తువులు వున్నట్లుగా డిపార్ట్‌మెంట్ అంగీకరిస్తోంది. ఇదేమీ వేస్టేజ్ కాదు. ఐదు శాతం మార్జిన్ , అంటే రు. 300 కోట్ల విలువైన సామాను కొన్న తరువాత ఐదు శాతం రిజర్వ్ పెడతారు. ఈ విషయంలో కమిటీ యిచ్చిన సూచనలు పాటిస్తున్నారు.

ఉ.9.20

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు మొదట ' లేదు' అన్నారు. తరువాత ' ఉన్నది ' అన్నారు. వారు యిప్పటికీ సరియగు సమాచారం యివ్వడం లేదు. ఈనాడు వున్న పరిస్థితుల్లో రు. 600 కోట్లు పైబడి, సుమారు 90 శాతం ఎయిర్ కూల్డ్ ట్రాన్స్‌ఫార్మర్స్ వినియోగించబడకుండా నిల్వ వుంచబడిన విషయం వాస్తవమా? అదే విధంగా సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్స్ కూడా ఖరీదు చేసి వినియోగించకుండా వున్నారు. ఇవి ఒకసారి పాడయితే రిపేర్ కావు అనే వుద్దేశంతో ఫిట్ చేయడం లేదు. ఇందులో 90 శాతం ఎయిర్ కూల్డ్, పది శాతం ఆయిల్ బౌండ్ ట్రాన్స్‌ఫార్మర్స్ వున్నాయి. ఏయే కంపెనీల నుండి వీటిని కొనుగోలు చేశారు? ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయం తీసుకున్నారా? ఆర్డర్ చేసిన అధికారులు ఎవరు? నిఘా విభాగం ఎంక్వయిరీ చేసి చర్యలు తీసుకోమని చెబితే , ఐదు శాతం మార్జిన్ అంటున్నారు. 1988 నుండి యిప్పటివరకు ఇంతకాలం వీటిని ఉపయోగించకుండా , ఉపయోగంలోకి తీసుకురాకుండా , ఉపయోగించడానికి అవకాశం వుందని అధికారులు చెప్పిన దాన్ని మంత్రిగారు చెబుతూ

సభను పక్కదారి పట్టిస్తున్నారు.  రు. 600 కోట్ల మెటీరియల్‌కు సంబంధించి సమగ్ర విచారణ జరిపించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ షేక్ నాజర్ వలీ: అధ్యక్షా, ఆ సామాగ్రిని కొనుగోలు చేసి ఇప్పటికి 18 సంవత్సరాలు అవుతోంది. ట్రాన్స్‌మిషన్ స్టోర్స్ యార్డ్స్ వారు కొనుగోలు చేసేటప్పుడు ఎక్కడెక్కడ వినియోగించాలనేది ఆలోచన చేసి కొనుగోలు చేయవలసి వున్నది. 18 సంవత్సరాల క్రితం కొన్న సామాగ్రి ఎందుకూ పనికి రాని విధంగా వున్నది. వందల కోట్ల రూపాయల మెషినరీ దుర్వినియోగం అవుతూ వుంటే, వాటిని ఏమి చేయాలనేది పరిశీలించడానికి అధికారులకు, ట్రాన్స్‌కో వారికి, ఇతర అధికారులకు సమయం దొరకలేదు. 5 శాతం కాదు, 20 శాతం పైచిలుకు, వందల కోట్ల విలువైన సామాగ్రి వృధాగా పడి వుంది. దానికి సంబంధించి యిమీడియేట్‌గా యాక్షన్ తీసుకోండి. అవసరం లేని సామాగ్రిని ఎందుకు కొనుగోలు చేశారనేదానిపై ఎంక్వయిరీ వేయవలసిందిగా తమద్వారా కోరుతున్నాను.

శ్రీ జి. దేముడు: అధ్యక్షా, ఈ నాలుగు జిల్లాలలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది రూపాయల విలువైన వస్తువులను కొనుగోలు చేశారు. కొన్న వస్తువులు ఎలా వృధాగా పడి వున్నాయనేది ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు చెప్పారు. ఆ తరువాత మరలా కొనుగోలు చేశారు. ఆ రకంగా కొనుగోలు చేసిన అధికారులు ఎవరు? వారిపై తీసుకున్న చర్యలు ఏమిటి?

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా, 1988 నుండి స్టోర్స్ కోసం మంత్రిగారు చెప్పినట్లుగా ఐదు శాతం అని కాకుండా, ఏయే ట్రాన్స్‌ఫారమ్స్ ఎన్ని కొన్నారు? కండక్టర్స్ ఎన్ని కొన్నారు? ఇంకా ఏయే పరికరాలు ఎన్నెన్ని కొన్నారు? కొంటే ఏ నిబంధనల ప్రకారం కొన్నారు? ఏయే కంపెనీలకు ఆర్డర్స్ యిచ్చారు? ఈరోజు వరకు ఏ స్టోర్స్ ఏయే పరికరాలు ఎంతెంత పరిమాణంలో నిల్వ వున్నాయి? ఈ వివరాలన్నీ క్లియర్‌గా చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఇది చిన్న విషయం కాదు. అందువల్ల పూర్తి సమాచారం యివ్వవలసిందిగా కోరుతున్నా ను. లేదా సభా కమిటీని వేసి దర్యాప్తు చేసినట్లయితే జరిగిన అవకతవకలన్నీ బయటకు వస్తాయి.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్: అధ్యక్షా, 1988లో రు. 43 కోట్ల విలువైన పరికరాలు కొనుగోలు చేయడం జరిగింది. విజిలెన్స్ శాఖ వారు ముఖ్యమైన నాలుగు స్టోర్స్‌లో, హైదరాబాదు, తిరుపతి, విశాఖపట్నం, ఒంగోలులలోని స్టాక్‌ను తనిఖీ చేసిన తరువాత రు. 29 కోట్ల స్టాక్ వుందని చెప్పడం జరిగింది. కానీ ట్రాన్స్‌కో వారు రు. 10 కోట్ల సామాగ్రి వుందని చెప్పడం జరిగింది. ఎమర్జెన్సీ అవసరాల కోసం ఈ స్టాక్ వుండాలి. 400 కెవి, 220 కెవి, 132 కెవి పవర్ లైన్స్ వంటి వాటికి వీటి అవసరం వుంటుంది. సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్స్ కాకుండా డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన అన్ని వస్తువుల అవసరం వుంటుంది. విజిలెన్స్ శాఖవారు రు. 29 కోట్లు అని చెప్పి, కొన్ని సూచనలు కూడా యిచ్చారు. ఆ సూచనల ప్రకారం కమిటీ వేయడం జరిగింది మెటీరియల్ డిస్పోజల్‌కి సంబంధించి . రు. 2 కోట్ల 25 లక్షల విలువైన మెటీరియల్ ఓపెన్ ఆక్షన్ చేయడం కూడా జరిగింది.

శ్రీ చాడా వెంకటరెడ్డి: మంత్రిగారు జవాబిస్తూ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు రు. 29 కోట్ల విలువైన స్టాక్ వున్నట్లుగా చెప్పగా, ట్రాన్స్‌కో వారు రు. 10 కోట్ల విలువైన స్టాక్ వున్నట్లుగా చెప్పారని అన్నారు. రు. 600 కోట్ల విలువైన సింగిల్ ఫేజ్ మరియు ఎయిర్ కూల్డ్ ట్రాన్స్‌ఫార్మర్స్ వున్నాయని చెప్పాను. దానికి సరియగు సమాధానం రాలేదు. ఏ మెటీరియల్ ఎంతకు కొన్నారు ? ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేశారా? అధికారులపై చర్యలు తీసుకున్నారా? వీటికి జవాబు రాలేదు. దయచేసి జవాబు యివ్వండి.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్: నా దగ్గర లిస్ట్ వుంది. చదవడానికి చాలా సమయం పడుతుంది. గాజువాక, తిరుపతి, ఎర్రగడ్డ, నెల్లూరు స్టోర్స్‌కు సంబంధించి , 220 కెవికి సంబంధించి ఒక పేజ్ లిస్ట్ వుంది. తమ ద్వారా వారికి అందజేస్తాను. డిటెయిల్స్ వున్నాయి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్: ప్రశ్న నం. 4080 (75) ను సభ్యుని అభ్యర్థన మేరకు వాయిదా వేస్తున్నాను.

ఉ.9.30

**' రానిటిడిన్' ఔషధ విభాగాలు**

ప్రశ్న నెం. 76(4249)

సర్వశ్రీ టి. గోపాలకృష్ణ, ఎస్. ఉదయభాను, బి. కృష్ణార్జున చౌదరి, టి. నరసింహం – గౌ.అడవులు, పర్యావరణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ)రాష్ట్రంలో రానిటిడిన్ డ్రగ్‌ను తయారుచేస్తున్న ఫార్మాస్యూటికల్ పరిశ్రమల వివరాలేమిటి?
(ఆ)కాలుష్య నియంత్రణ మండలి నిర్దిష్టపరిచిన నిబంధనలను ఆ పరిశ్రమలు పాటిస్తున్నాయా? లేనట్లయితే, అట్టి ఫార్మాస్యూటికల్ పరిశ్రమలపై తీసుకున్న చర్య ఏమిటి?
(ఇ) రానిటిడిన్ గురించి జాతీయ పర్యావరణ ఇంజనీరింగు పరిశోధన సంస్థ (ఎన్ఇఇఆర్ఐ), పర్యావరణ పరిరక్షణ, శిక్షణ మరియు పరిశోధన సంస్థ (ఇపిటిఆర్ఐ) వారు సమర్పించిన నివేదికలోని అంశాలేమిటి?

**అడవులు, పర్యావరణ శాఖ మంత్రి(శ్రీ ఎస్. విజయరామరాజు ):**

(అ) ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రంలో రానిటిడిన్‌ను తయారుచేస్తున్న పరిశ్రమలు నాలుగు ఉన్నాయి. అవి –

1. మెస్సర్స్ ఎస్ఎంఎస్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్, ఖాజిపల్లి గ్రామం, జిన్నారం మండలం, మెదక్ జిల్లా
2. మెస్సర్స్ సరక ల్యాబరేటరీల లిమిటెడ్, గడ్డపోతారం గ్రామం, జిన్నారం మండలం, మెదక్ జిల్లా
3. మెస్సర్స్ న్యూలాండ్ లేబరేటరీస్ లిమిటెడ్, ఐడిఏ , పాషామైలారం,పటాన్‌చెరు మండలం, మెదక్ జిల్లా
4. మెస్సర్స్ డా.రెడ్డీస్ ల్యాబరేటరీస్ లిమిటెడ్, యూనిట్ 5, పెద్ద దేవులపల్లి గ్రామం, త్రిపురారం మండలం, నల్గొండ జిల్లా

(ఆ) మెర్కప్టన్ గ్యాస్‌ను గాలిలోకి వదులుతున్నారని ఫిర్యాదులున్నాయి. ఇది ఎపిపిసిబి నిబంధనలకు విరుద్ధం. ఈ రెండు పరిశ్రమలు అంటే, మెస్సర్స్ ఎస్ఎంఎస్ ఫార్మాస్యూటికల్ లిమిటెడ్, మెస్సర్స్ సరక లేబరేటర్స్ లిమిటెడ్‌లపై నిరోధక చర్యను తీసుకోవడమయింది. ఈ సమస్య పునరావృతమైనప్పుడుల్లా తగిన చర్య తీసుకోవడం అవుతుంది.
(ఇ) నివేదికలలోని అంశాలను దిగువ ఇవ్వడమయింది.

1998లో వాసన సమస్యను మదింపు చేయడానికి నగరంలోని వివిధ ప్రదేశాలలోని గాలి నాణ్యతను మదింపు చేసే పనిని మెస్సర్స్ ఇపిటిఆర్ఐకు ఎపిపిసిబి అప్పగించింది. మెస్సర్స్ ఇపిటిఆర్ఐ తన నివేదికలో ఎట్టి నిర్దిష్ట సిఫార్సులు చేయలేదు. ఆ నివేదిక చాలా సాధారణంగా ఉన్నట్లు భావించడమయింది.

రానిటిడిన్ తయారుచేసే యూనిట్ల నుండి వెలువడే మిథైల్ మెర్కప్టన్ కాలుష్య వ్యర్థ పదార్థాలు, ఆ యూనిట్ల ట్రీట్‌మెంట్ సౌకర్యాల గురించి సమగ్ర అధ్యయనాన్ని చేపట్టే పనిని 2002లో మెస్సర్స్ ఎన్ఇఇఆర్ఐకు ఎపిపిసిబి అప్పగించింది. ఆ సంస్థ ప్రధానంగా క్రింది సిఫార్సులు చేసింది :–

1.హైదరాబాదులోను, ఆ పరిసర ప్రాంతాలలో రానిటిడిన్ హెచ్‌సిఐ తయారీ కోసం కొత్తగా ఎట్టి పరిశ్రమలను అనుమతించకూడదు. నిర్దిష్ట షరతుల కింద నగరం, జనావాసాలకు 50 కిలోమీటర్ల దూరంలో గల ప్రాంతాలలో రానిటిడిన్ హెచ్‌సిఐ కోసం అనుమతిని ఇవ్వవచ్చును.

2. అంతేకాక, ప్రస్తుతమున్న పరిశ్రమలలో రానిటిడిన్ హెచ్‌సిఐ ఉత్పత్తి పెంపుదలకు అనుమతించకూడదు.

3. అధ్యయన సమయంలో నివేదించిన స్థాయిలకి రోజువారీ ఉత్పత్తిని పరిమితం చేయాల్సి ఉంటుంది.

4. సూచించిన రెగ్యులేటరీ నిబంధనలకు లోబడి రానిటిడిన్ ఆధార ఉత్పత్తిలో క్యాప్టివ్ వినియోగం కోసం సిఎస్ ద్వారా ఎన్. ఎం. ఎస్.ఎం. ఉత్పత్తి.

5. సంబంధిత పరిశ్రమలు రెగ్యులర్ పర్యవేక్షణను నిర్వహించాల్సి ఉంటుంది. పదిహేను రోజులకు ఎమిషన్ డేటాను ఎపిపిసిబి సమర్పించాల్సి ఉంటుంది.

6. కొరేషన్‌వల్ల ఏర్పడే నష్టాన్ని మదింపు చేయడానికి ఇంటర్‌లాకింగ్ వ్యవస్థ ప్లాంగులు, వాల్వులను తరచుగా తనిఖీ చేయనగును.

శ్రీ తోట గోపాలకృష్ణ : అధ్యక్షా, మంత్రిగారు చాలా అన్యాయంగా సమాధానం చెప్పారు. కారణం ఏమిటంటే, మిథైల్ మెర్కప్టన్ గ్యాస్ గాలికన్నా చాలా బరువైనది. కాబట్టి దానిని గాలిలోకి వదిలిన తరువాత దాదాపు నాలుగు గంటల వరకు దుర్గంధ వాసన వస్తుంది. దాని వల్ల పునరుత్పత్తి, చిన్న పిల్లలకు శ్వాస, ఉదరకోశ వ్యాధులు, ఆఖరుకు క్యాన్సర్ కూడా రావడం జరుగుతుంది. రెండవది, హైదరాబాద్‌లో రానిటిడిన్ డ్రగ్ ఉత్పత్తి లేకుండా చేస్తామని చెప్పారు. మేము రాష్ట్ర మొత్తం గురించి అడిగాము, ఒక్క హైదరాబాద్ గురించి అడగలేదు. విశాఖపట్టణానికి ఎందుకు దానిని తరలించారు? విశాఖపట్టణంలో ఎందుకు కొత్తగా లైసెన్సు ఇచ్చారు? మెర్కప్టన్ గ్యాస్‌లో మనకు కావలసింది కేవలం గ్యాస్. దానిని సినరేటర్ ద్వారా పంపించి, డైల్యూట్ చేసిన తరువాత దాని యొక్క పవర్ బాగా తగ్గుతుంది. అయితే ఈ ప్రాసెస్‌కు ఎక్కువ పెట్రోలు, డీజిల్ ఉపయోగించాలి. దానికి ఎక్కువ డబ్బు ఖర్చు అవుతుంది. ఆ ఖర్చును తప్పించుకోవడానికి పరిశ్రమలు బయటకు మామూలుగా వదిలివేస్తున్నారు. సుప్రీంకోర్టు నియమించిన భూరేలాల్ కమిటీ ఇటువంటి ఇండస్ట్రీస్ మీద అక్షింతలు కూడా వేసింది. కావాలంటే ఆ పేపర్లు నా దగ్గర ఉన్నాయి, వాటిని పంపిస్తాను. కాబట్టి ఇటువంటి వాటి మీద మీరేమి యాక్షన్ తీసుకుంటున్నారు అంటే, దానికి మంత్రిగారు సమాధానం చెప్పలేదు. నేను ఇండస్ట్రీస్‌కు అపోజ్ కాదు కాని, పొల్యూషన్ వదలని పరిశ్రమల మీద కేసులు పెట్టి మూయించడం జరుగుతున్నది, పొల్యూషన్ వదిలే వాటి మీద యాక్షన్ తీసుకోవడం లేదు. మాకు కావలసిందల్లా, ఎక్కువుగా కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమల మీద మీరు ఏమి యాక్షన్ తీసుకొంటారో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

మూడవది, మన శాసనసభలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ, ఎస్టిమేట్స్ కమిటీ మాదిరిగానే, మీ హయాంలో ఎన్విరాన్‌మెంటల్ పొల్యూషన్ మీద ఒక స్టాండింగ్ కమిటీని వేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. అది చేస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : మీ చివరి సప్లిమెంటరీకి సమాధానంగా, మనం పోయిన శాసనసభ సమావేశాల్లో రూల్స్‌ను అమెండ్ చేసుకుని పర్యావరణం,అటవీ జంతువుల పరిరక్షణ మీద ఒక ప్రత్యేక కమిటీని కాన్‌స్టిట్యూట్ చేసుకున్నాము. ఈ సెషన్స్ తరువాత ఆ కమిటీ పనిచేయడం ప్రారంభిస్తుంది. మిగతా వాటికి మంత్రిగారు సమాధానం చెపుతారు.

శ్రీ బి. కృష్ణార్జున చౌదరి : అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. భవిష్యత్తులో ఇటువంటి పరిశ్రమలను అనుమతించకూడదని కమిటీ రికమెండ్ చేసిందని మంత్రిగారు చెప్పారు. అయితే ఇప్పటికే ఉన్న పరిశ్రమల నుండి వచ్చే ఎఫ్లూయింట్‌ను డీట్యాక్సిఫై చేయడానికి మార్గం ఏదైనా ఉందా? ఒక ఉదాహరణ చెపుతాను ఇక్కడ. గడ్డితో పేపరు తయారుచేసే పరిశ్రమకు ఎఫ్లూయింట్ ట్రీట్‌మెంట్ లేదనే కారణంతో దానిని క్లోజ్ చేయడం జరిగింది. ఆ ప్రాసెస్ స్టాప్ చేయమన్నారు. కాబట్టి రానిటిడిన్ డ్రగ్‌ను తయారుచేసే పరిశ్రమల నుండి విడుదలయ్యే గ్యాస్‌ను కూడా డీట్యాక్సిఫై చేయడానికి మార్గం ఏదైనా ఉందా? దానికి వివరణ ఇవ్వాలి. ఒకవేళ మార్గం లేకపోతే, అటువంటి పరిశ్రమలను క్లోజ్ చేయవలసిన అవసరం ఉంది. కాబట్టి ఇప్పుడు మీరు చెప్పిన పరిశ్రమలను క్లోజ్ చేయించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు : అధ్యక్షా, గౌ.సభ్యులు రానిటిడిన్ హెచ్‌సిఐకు సంబంధించిన ప్రశ్నలు వేశారు. నేను మీ అనుమతి తీసుకుని అన్ని వివరాలతో కూడిన లెన్తీ రిప్లయ్ కూడా ఇచ్చాను. మెర్కప్టన్ గ్యాస్ బయటకు వదిలినపుడు చాలా దుర్గంధమైన వాసన వస్తుంది. దానిని గాలిలోకి వదిలేముందు మండించాలి. దానికి power consumption ఎక్కువ. కాబట్టి అలా చేయకుండానే బయటకు విడిచిపెడుతున్నారు. అలా ఎస్ఎంఎస్ ఫార్మాస్యూటికల్స్, ఖాజిపల్లి మరియు సరక ల్యాబరేటరీల లిమిటెడ్, గడ్డిపోతారం వదిలిపెడుతున్నాయి. ఈ రెండు యూనిట్లకు లోగడ నోటీసులు ఇవ్వడం జరిగింది. అయితే వారు కండిషన్స్ ఫుల్‌ఫిల్ చేసిన తరువాత తిరిగి వాటిని రీ-ఓపెన్ చేశాము. ఎస్ఎంఎస్ ఫార్మాస్యూటికల్‌ను రూ.2.5 కోట్లు బ్యాంక్ గ్యారంటీ ఇవ్వమని కోరాం. అలాగే సరక ల్యాబరేటరీలను ఒక కోటి రూ.లు బ్యాంక్ గ్యారంటీ కట్టి, వాటిని స్టాప్ చేయమన్నాము. అంతేకాకుండా మా స్టాఫ్ 15 రోజులకు ఒకసారి ర్యాండమ్ చెక్ చేసి, పరిశీలించి, కాలుష్యం వదలుతున్నారా లేదా చూస్తారు. చూసి, తగు యాక్షన్ తీసుకుంటూ ఉంటారు. ఆల్‌రెడీ, ఎస్ఎంఎస్ ఫార్మాస్యూటికల్ వారు తమ నాల్గవ యూనిట్‌ను కర్ణాటకకు షిఫ్టు చేశారు.

శ్రీ ఎస్. ఉదయభాను : అధ్యక్షా, రానిటిడిన్ డ్రగ్‌ను అల్సర్ వ్యాధి నిర్మూలన కొరకు బల్క్ డ్రగ్‌గా వాడుతుంటారు. మిగతా రాష్ట్రాల్లో దీని ఉత్పత్తిని బ్యాన్ చేశారు. కాబట్టి మన రాష్ట్రంలో ఎందుకు దీనిని బ్యాన్ చేయకూడదు? మన రాష్ట్రంలో ఉన్న నాలుగు కంపెనీల్లో రెండు కంపెనీలకు కాలుష్య నియంత్రణ బోర్డు నోటీసులు ఇవ్వడం జరిగింది. వాటిని దూర ప్రాంతాలకు తరలించాలని చెప్పడమయింది. మిగతా రాష్ట్రాల్లో ఆల్టర్‌నేటివ్ మందు కనుగొన్నారు. మన రాష్ట్రంలో మెర్కప్టన్ గ్యాస్ వల్ల ప్రజలు అనారోగ్యానికి గురికావడం వల్ల, అక్కడి ప్రజలు ఆందోళన చేయడం కూడా చూస్తున్నాము. నల్గొండ జిల్లా మిర్యాలగూడ ప్రాంతంలో రెడ్డీస్ లేబరేటరీస్ వల్ల వచ్చే విషవాయువుల వల్ల ప్రజలందరూ ఆందోళనకు గురవుతున్నారు. కాబట్టి ఈ మందు ఉత్పత్తిని పూర్తిగా మన రాష్ట్రంలో కూడా నిషేధిస్తే బాగుంటుంది.

శ్రీ సిహెచ్. శ్రీ రంగనాథరాజు (అత్తిలి) : అధ్యక్షా, పొల్యూషన్ కంట్రోలు బోర్డు వారు ఇటువంటి పరిశ్రమలకు లైసెన్సులు ఇస్తున్నారు. ఇటువంటి పరిశ్రమల నుండి వ్యర్థపదార్థాలను, కాలుష్యాన్ని డైరక్టుగా మున్సిపాల్టీ ప్రాంతాల్లోకి, డ్రెయిన్లోకి వదిలివేస్తున్నారు. వీటిని కంట్రోలు చేయాలని చెప్పి కోరుతున్నాను.

శ్రీమతి వి.సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, ఎస్ఎంఎస్ ఫార్మాస్యూటికల్స్ మరియు సరక ల్యాబరేటరీస్ నా నియోజకవర్గంలోనే ఉన్నాయి. అంతేకాకుండా పటానుచెరు నుండి వస్తున్నప్పుడు అక్కడ కూడా ఒక ఫ్యాక్టరీ ఉంది. ఇవి విషవాయువులను గాలిలోకి వదులుతున్నా పి.సి.బి వారు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మనం శని, ఆదివారాల్లో ఆ ఏరియాలకు పోయి చూసినట్లయితే ఈ పరిశ్రమల నుండి వచ్చే విష వాయువులు గాలిలో ఒక ఫాగ్ మాదిరిగా

వ్యాపించి ఉంటాయి. దీనివల్ల తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయి. మంత్రిగారు మాట్లాడుతూ, ఈ పరిశ్రమల మీద యాక్షన్ తీసుకున్నామని చెపుతున్నారు.

ఉ.9.40

అధ్యక్షా, మొత్తం ఎఫ్లుయెంట్స్‌ని వాగులోకి వదిలేయడం వల్ల పంటలకు విపరీతంగా నష్టం జరుగుతుంది. నష్టపరిహారం ఇవ్వవలసిందిగా మేము ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా నష్టపరిహారం ఇవ్వడం లేదు. దీనిపైన చర్యలు తీసుకోవాలని విషపూరితమైన వేస్టేజ్ వెదజల్లే ఫ్యాక్టరీలను క్లోజ్ చేయించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాము.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా, రెడ్డీ ల్యాబరేటరీస్ మిర్యాల గూడ పక్కనే ఆనుకొని ఉంది. రాత్రి పూట ఎవరూ పడుకునే పరిస్థితి ఉండడం లేదు. దానిని కంట్రోల్ చేస్తున్నామంటున్నారు కాని చెయ్యడం లేదు. అనేకసార్లు ప్రజలు కూడా ప్రభుత్వం దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆ గ్యాస్ అంతా కూడా ఏ రకంగా వదులుతున్నారో తెలియదు కాని రాత్రి పూట మాత్రం ఎవ్వరూ వీధిలలో తిరిగే పరిస్థితి లేదు, ఇళ్లలో పడుకునే పరిస్థితి కూడా లేదు. మిర్యాల గూడ నుండి హైదరాబాదు, నల్గొండ వైపు ప్రయాణం చేస్తునటే ఆ స్మెల్ విపరీతంగా రావడం జరుగుతుంది. దీని వల్ల చాలా మందికి గోకుడు లాంటి వ్యాధి వస్తుంది. రెండవ వైపు సిమెంట్ ఇండస్ట్రీస్ విపరీతంగా ఉన్నాయి. పేరా బాయిల్డ్ రైస్ మిల్స్ మరొక వైపు సిమెంట్ ఇండస్ట్రీస్ ఇంకొక వైపు రెడ్డీస్ ల్యాబరేటరీస్ వీటి అన్నింటి వల్ల మిర్యాలగూడ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలు చాలా ఇబ్బందికి, అనారోగ్యానికి గురవుతున్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వాళ్లు మొక్కుబడిగా వచ్చి సమావేశాలు జరిపి చేస్తున్నాం, చూస్తున్నాం అంటున్నారు తప్ప వాస్తవంగా పొల్యూషన్ కంట్రోల్ చెయ్యడానికి చర్యలు తీసుకోవడం లేదు. కాబట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: సార్, సరాకా అండ్ ఎస్.యం.ఎస్‌కి సంబంధించిన విషయం. ఇవి మేడమ్ గారి కాన్స్‌టిట్యుయెన్సీలో ఉన్నా సరౌండింగ్ ఏరియా అంతా మా నియోజకవర్గంలో ఉంటుంది. ఒకొక్క సారి వాళ్లు వదిలిపెట్టే గ్యాస్ వల్ల అక్కడి ప్రజలు రాత్రిపూట నిద్రపోలేకపోతున్నారు. కొంత కంట్రోల్ అయినట్లు చెబుతున్నప్పటికీ పరిస్థితులలో పెద్దగా మార్పు రాలేదని మంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను. మనం ఏదేనా చేస్తే కొద్ది మెరుగుదల కనిపిస్తుంది. ఈ పర్టిక్యులర్ ప్రొడెక్ట్స్ అక్కడ తయారుకాకుండా మిగతా ప్రాంతాలకు షిఫ్ట్ చేస్తే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదని మినిస్టర్ గారి దృష్టికి తీసుకొస్తున్నాను. పొల్యూషన్ ఓరియంటెడ్ ఇండస్ట్రీస్‌కి కొన్ని అథర్ జోన్స్ క్రియేట్ చేస్తామని అన్నారు. అలాంటి ప్లేస్‌కి షిఫ్ట్ చేయించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ తోట గోపాలకృష్ణ: అధ్యక్షా, మంత్రి గారు చెబుతూ 15 రోజులకు ఒకసారి మానిటరింగ్ చేయిస్తున్నామని చెప్పారు. కాని వాళ్లు ఏమిచేస్తున్నారంటే పైపులలో గ్యాస్ ని నిలవ ఉంచి నెలరోజులకు ఒకసారి ఆ గ్యాస్ రిలీజ్ చేస్తున్నారు. మానిటరింగ్ 15 రోజులకు వాళ్లు వెళ్లినప్పుడు జరగకపోవచ్చు కాని ముప్పై రోజులకైనా చేయించి మొత్తానికి అది తీయించేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ప్రజల ఆరోగ్యం కూడా బాగుపడుతుంది.

శ్రీ వి. వసంత్‌కుమార్ (ఉంగుటూరు): అధ్యక్షా, ............

MR. SPEAKER: Vasanth garu, there are too many Members to speak. Once the Committee is constituted, you will have more options of expressing your opinion. ఇది చాలా స్పెసిఫిక్ కశ్చన్ .

శ్రీ వి. వసంత్‌కుమార్: అధ్యక్షా, ఎస్ఎల్‌సి కమిటీ ప్రీవియస్ మీటింగ్‌లో ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన జి.ఒల గురించి డిస్కషన్ జరుగుతున్నప్పుడు ఇండస్ట్రియల్ పొల్యూషన్ గురించి స్పెసిఫిక్‌గా కంప్లయింట్స్ రావడం జరిగింది. ఆ కమిటీ ఛైర్మన్ అప్పయ్య దొర గారి ఆధ్వర్యంలో ఈస్ట్ అండ్ వెస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్స్ విజిట్ చేయడం జరిగింది. విజిట్ చేసినప్పుడు స్పెసిఫిక్‌గా కొంతమంది సభ్యులు పాయింట్ అవుట్ చేసారు. మేము కడియంలో ఉన్న కోస్టల్ పేపర్‌మిల్స్‌కి వెళ్లడం జరిగింది. అట్లాగే ఏ.పి పేపర్ మిల్స్, రాజమండ్రి, సర్వారాయ షుగర్ మిల్స్, చెల్లూరు విజిట్ చేసాము. ఇవి విజిట్ చేసినప్పుడు స్ట్రాని ఉపయోగించి పేపర్ ఏదైతే తయారవుతుందో దాని నుండి బ్లాక్ లిక్కర్ అని నల్ల తారు లాంటి పదార్థం విపరీతంగా రావడం గమనించాము. ప్రభుత్వపరంగా 50 ఎకరాల భూమిని బ్లాక్ లిక్కర్‌ని స్టోర్ చేసే నిమిత్తం తీసుకున్నారు. స్ట్రా నుండి పేపర్ తయారుచెయ్యడానికి ట్రీట్‌మెంట్ లేదని చెబుతున్నారు, దీని మీద ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి? ఒకవేళ మార్చి నాటికి గవర్నమెంట్ అఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం దీని ప్రొడక్షన్‌ని ఆపుచేస్తే, ప్రభుత్వ పరంగా ఇచ్చిన భూములను వెనక్కి తీసుకుంటారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

MR. SPEAKER: Minister garu, the expression of the House is very clear. You can give reply only to the specific questions.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు: గౌరవసభ్యులు వసంత్ గారు స్ట్రా బోర్డు గురించి అడిగారు. దానికి దీనికి సంబంధం లేదు.

మిస్టర్ స్పీకర్: మీ సమాధానం దానికే పరిమితంగా చెప్పండి. ఫర్ధర్ ఏదైనా ఇన్‌ఫర్మేషన్ ఉంటే, you can enlighten the House.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు: అధ్యక్షా, గౌరవ సభ్యులు దేవేందర్‌గౌడ్ గారు సరాకా ల్యాబరేటరీస్‌కి సంబంధించి అడిగారు. రెండు సార్లు మేము దీనికి క్లోజర్ నోటీసు ఇచ్చాము. రెండు సార్లు క్లోజ్ కూడా చేసాము. తరువాత మొన్న కోటి రూపాయలు బ్యాంక్ గ్యారెంటీతో ఉన్నటువంటి ఆస్తిని వారి నుండి కలెక్ట్ చేయడం జరిగింది. మాకున్నటువంటి ఇన్‌ఫర్మేషన్ ప్రకారంగా they want to stick to this. జిన్నారం మండంలో ఉన్న ప్లాంట్‌ని శ్రీకాకుళం జిల్లా పైడి భీమవరంకి షిఫ్ట్ చేయడం జరిగింది. షిఫ్ట్ చేయడానికి we are taking necessary steps and shortly it will be shifted.

(అంతరాయం)

తరువాత గౌరవ విప్ ఉదయభాను గారు ఒక ప్రశ్న అడిగారు. ర్యాండ్‌టర్న్ హైడ్రోక్లోరైడ్ ఔషధ నివారణకు ఉపయోగపడుతుంది. ఇది డ్రగ్ కంట్రోల్ బోర్డు క్రిందికి వస్తుంది. సునీతా రెడ్డి గారు అడిగిన దానికి According to 74th Constitutional Amendment, except sanitation and pollution in Municipalities, మిగతాదంతా కూడా కోనేరు రంగారావు మంత్రి గారి తాలుకా పరిధిలోకి వస్తుంది. ఆ విషయంలో వారిని ఎక్కువ శ్రద్ధ వహించమని మనవిచేస్తున్నాను. మిగతా సభ్యుల ఆందోళనతో కూడా నేను ఏకీభవిస్తున్నాను. ముఖ్యమైన రెండు పరిశ్రమలు ఎన్ని ఒత్తిడిలు వచ్చినప్పటికీ కూడా మన రాష్ట్రం నుండి వేరే రాష్ట్రానికి పంపించాము. అలాగే రెడ్డి ల్యాబరేటరీస్‌కి సంబంధించి గౌరవసభ్యులు రంగారెడ్డి గారు అడిగారు. I will ask our officials to immediately go and have repeated inspections.

## బేక్‌లాగ్ ఎస్.సి/ ఎస్.టి. పదవుల భర్తీ

ప్రశ్న నెం. 77(4060)

శ్రీ కె. నాగేష్ (ఆలేరు)– గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎస్.సి, ఎస్.టి బ్యాక్ లాగ్ పోస్టుల సంఖ్య ఎంత,

ఆ. తెలంగాణా ప్రాంతంలో ఖాళీగా ఉన్న అట్టి పోస్టుల సంఖ్య ఎంత,

ఇ. ఎప్పటిలోగా వాటిని భర్తీ చేయడమవుతుంది?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్):**

అ. **31-3-1999** తేదీ నాటికి ప్రభుత్వం ప్రకటించిన 22,689 బ్యాక్ లాగ్ ఖాళీలకు గాను, **30-11-2005** తేదీనాటికి 770 బ్యాక్ లాగ్ ఖాళీలు (అనగా ఎస్.సిలు 240, ఎ.టిలు 530) ఇప్పటికీ ఖాళీగా ఉన్నాయి.

ఆ. నివేదించబడిన విధంగా, ఇప్పటికీ భర్తీ చేయవలసివున్న 779 బ్యాక్ లాగ్ ఖాళీలలో 227 ఖాళీలు తెలంగాణ ప్రాంతంలో ఉన్నాయి.

ఇ. **23-6-2005** తేదీగల ప్రాధాన పరిపాలన (సర్వీసు.ఎ) శాఖ జి.ఒ.ఎం.ఎస్.నెం. 258 లో ప్రభుత్వం, భర్తీ చేయవలసిన బ్యాక్‌లాగ్ ఖాళీల గడువు తేదీని 31.3.2006కు పొడిగించింది.

డా.కె.నగేష్: అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ సబ్జెక్ట్. మైనారిటీ వెల్ఫేర్ మీద, బి.సి వెల్ఫేర్, రిజర్వేషన్స్ మీద చర్చ జరిగింది. ఎస్.సిల గురించి ఇంతవరకు సబ్జెక్ట్ రాలేదు కాబట్టి మాకు సమయాన్ని ఇవ్వాలి. కాన్స్‌టిట్యూషనల్ వయోలేషన్ చాలా స్పష్టంగా ఉంది. ఇక్కడ చూపెట్టిన లెక్కల సార్ ....

మిస్టర్ స్పీకర్: నగేష్ గారు! సింగల్ పర్సన్ సప్లిమెంటరీ ఇది. మీకు సమయం ఎక్కువ కావాలంటే, నేను ఈ ప్రశ్నను పోస్ట్‌పోన్ చేస్తాను.

డా.కె.నగేష్: ఇది మళ్లీ రాదు సార్. నేను మాట్లాడుతాను. నా ఒక్కడికీ సమాధానం చెబితే చాలు సార్. ఈ గవర్నమెంట్ వచ్చిన తరువాత గత ప్రభుత్వం చేసే తప్పులన్నీ భుజాల మీద వేసుకొని నేషనల్ కమీషన్ ఫర్ షెడ్యూల్డ్ క్యాస్ట్స్‌కి పంపించారు. ఈ పుస్తకంలో 219 హెడ్స్ అఫ్ డిపార్ట్‌మెంట్స్ ఉన్నాయి.

ఉ 9.50

189 హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ ఇచ్చిన ఇన్‌ఫర్మేషన్‌ను ప్రింట్ ఔట్ చేశారు. ఆ లెక్కలలో ఈ వేకెన్సీస్ పెట్టలేదు. ఈ వేకెన్సీస్ పేరుతో 40 డిపార్టుమెంట్‌లు లేకుండా ఇవి మాత్రమే బ్యాక్‌లాగ్ వేకెన్సీలు అని చెప్పడం వల్ల గత ప్రభుత్వం దొంగ లెక్కలు ప్రింట్ చేసి ప్రజలను ఏ విధంగా మోసం చేశారో అదే రకమైన ఇన్‌ఫర్మేషన్‌ను జాతీయ స్థాయిలో ప్రభుత్వం మళ్లీ పంపించడం వల్ల సభకు కానీ, ప్రజాస్వామ్యానికి కానీ అప్రతిష్ఠ తీసుకు వస్తుంది. లెక్కలు తప్పు ఉన్నాయి. అదే విధంగా గత ప్రభుత్వం చేపట్టిన 2269 బ్యాక్‌లాగ్ వేకెన్సీస్ ఫిలప్ చేశామని చూపెట్టిన దానికి ఇది రెగ్యులర్ పోస్టులా, కంట్రాక్ట్ బేసిస్సా? లేకపోతే ఏ రకంగా చేశారు? ఈ పోస్టులన్నీ కూడా అటెండర్స్, ఫోర్త్ క్లాస్ ఎంప్లయీస్‌ను కంట్రాక్ట్ బేసిస్‌లో తీసుకుని లెక్కలు చూపెట్టారా? లేక ఈ లెక్కలు మీ దగ్గర సపరేట్‌గా ఉన్నాయా స్పష్టంగా చెప్పవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఇక్కడ బ్యాక్‌లాగ్ వేకెన్సీస్ తెలంగాణా డిస్ట్రిక్ట్స్‌లో 227 అన్నారు. ఇవి ఫోర్త్ క్లాస్ ఎంప్లాయీస్‌వా? ఎల్.డి.సిలవా? యుడిసిలవా? సెక్రటేరియట్‌లో ఉన్న ఎ.ఎస్.ఓ, జాయింట్ సెక్రటరీ, డెప్యూటీ సెక్రటరీ, అసిస్టెంట్ సెక్రటరీ లెవలా? లేకపోతే గురుకులం లోనివా? లేకపోతే

ఇంజనీరింగ్, పంచాయతీరాజ్, ఇ.ఎన్.సి డిపార్టుమెంటువా లేక ఆర్ అండ్ బి వా? ఏ డిపార్ట్‌మెంట్‌వి? ఎందుకంటే మీరు పంపించిన పుస్తకాలలో క్లారిటీ లేదు. కాబట్టి నేను చాలా స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. అంతకు ముంద జి.ఓ 257 తరువాత ఈ గవర్నమెంట్ తీసుకు వచ్చిన జి.ఓ 258, జులై 4, 2004 న తెచ్చారు. గవర్నమెంట్ వచ్చిన కొద్ది రోజులలో అంటే నెలా 15 రోజులలో ఈ పోస్టులు ఏ రకంగా ఫిలప్ చేశారు? ఒక యాంబిగ్యుయిటీ ఉంది. ఈ యాంబిగ్యుయిటీ మీద బ్యాక్‌లాగ్ వేకెన్సీస్ ఫిలప్ చేశాము కరక్టు అని చెప్పినట్లయితే మేము ఖచ్చితంగా డిస్పాచ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. నమ్మలేని పరిస్థితిలో ఉంది. హౌస్ కమిటీ వేయండి. లేదా అఖిలపక్ష కమిటీ వేయండి. లేకపోతే సంఘాల యొక్క ప్రతినిధులను పిలవండి. అలా చేస్తే గత ప్రభుత్వం చేసిన పాపాలు కడుక్కున్న వారు అవుతారు. లేకపోతే వారి పాపాలను మీరు కూడా పంచుకున్నవారు అవుతారు. దయచేసి దీని పైన స్పష్టంగా స్పందించాలని, మళ్లీ కూడా నాకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

MR. SPEAKER; If you are not satisfied with the reply.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- డా. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో ఉన్న ఈ ప్రభుత్వం ఎస్.సి., ఎస్.టి బ్యాక్‌లాగ్ వేకెన్సీస్ ఫిలప్ చేయడానికి చాలా చిత్తశుద్ధితో ఉంది. చాలా కమిట్‌మెంట్‌తో ఉంది. అందులో ఏమాత్రం గౌరవ సభ్యులు డౌట్ పెట్టుకోవలసిన అవసరం లేదు. బి.సి లకు సంబంధించి, మైనారిటీలకు, హ్యాండిక్యాప్డ్‌కు సంబంధించి బ్యాక్‌లాగ్ వేకెన్సీ వివరాలు ఆ యా శాఖల పరిధిలో ఉంటాయి కాబట్టి ఆ సమాచారం నా దగ్గర లేదు. బ్యాక్‌లాగ్‌ఖాళీలు అంటే ఒకసారి నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత వాటిని భర్తీ చేసిన తరువాత మిగిలిపోయిన ఖాళీలు ఉంటే వాటిని క్యారీఫార్వర్డ్ చేసి మళ్లీ చూపెట్టడమే బ్యాక్‌లాగ్ ఖాళీలు. అటువంటి ఖాళీలు 1999 వరకు చూపెట్టిన దానిలో మేము మొన్న నవంబరు 30 వరకు నియమించినవి పోగా ఇంకా 779 ఉన్నాయి అని నా జవాబులోచెప్పాను. ఇవి ఇకాకుండా 1999 ఇవతల ఏవైతే మామూలుగా రొటీన్‌గా ఉండే ఖాళీలు ఉన్నాయో నా దగ్గర ఉన్న సమాచారం మేరకు 2119 ఖాళీలు ఉన్నాయి. ఈ 789 కాకుండా. ఈ ఖాళీలల్లో 256 నింపడం జరిగింది. ఇంకా 1863 ఖాళీలు ఉన్నాయి. ఇవి కాకుండా ఇంకా కొన్ని డిపార్టుమెంటుల నుంచీ ఇన్‌ఫర్మేషన్ అడిగాము. ఆ ఇన్‌ఫర్మేషన్ రావలసి ఉంది. ఉదాహరణకు ఉస్మానియా యూనివర్శిటీ ఇంకా కొన్ని యూనివర్శిటీలు. ఎక్జాంపుల్ మాత్రమే చెప్పాను. ఇంకా కొన్ని ఖాళీలు ఉంటాయి. అందుకని స్టేట్ లెవల్లో అసిస్టెంట్ కమిషనర్ ఇంకా ముగ్గురు ఆఫీసర్స్‌తో మానిటరింగ్ ఇన్‌స్పెక్టింగ్ విజిలెన్స్ కమిటీని వేశాము. వీరు ఫ్రీక్వెంట్‌గా వివిధ డిపార్టుమెంటుల వద్దకు వెళ్లి ఎన్ని ఖాళీలు ఉన్నాయి, వారు భర్తీ చేస్తున్నారా, లేదా, నోటిఫికేషన్‌లో ఎస్.సి లకు తగినంత చూపిస్తున్నారా, లేదా ఇవన్నీ ఇన్‌స్పెక్షన్ చేస్తుంటారు. ఈ ఖాళీలు 789 తరువాత 1863 ఖాళీలు మిగిలినవి ఈ 5 సంవత్సరాలలో ఇవి మాకు వచ్చిన సమాచారం మేరకు ఇవన్ని కూడా మార్చి 31, 2006 వరకు భర్తీ చేయాలని ప్రభుత్వం పోయిన జూన్‌లో జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్ నుంచి ఆదేశాలు ఇప్పించడం జరిగింది. వాటిని వీలుంటే స్పెషల్ డ్రైవ్ ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వం అనుకుంటున్నది. తప్పకుండా ఈ వేకెన్సీస్ అన్నీ ఫిలప్ చేయాలని మా ఉద్దేశ్యం. గౌరవ సభ్యులు మీకు ఉండే సమాచారం ఇవ్వండి. నాకు కూడా ఐడియా ఉంది. అవసరం అయితే పర్సనల్‌గా సోషల్ వెల్ఫేర్ మినిస్టర్‌గా నేను కూడా వెళ్లి ర్యాండమ్ చెక్ చేయాలని ఉంది. యూనివర్సిటీలలో చాలా బ్యాక్‌లాగ్ ఉంది. కాబట్టి గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి. తప్పకుండా ఎస్.సి., ఎస్.టి బ్యాక్‌లాగ్ వేకెన్సీలు ఫిలప్ చేస్తాము. రెగ్యులర్ పోస్టులు కాకుండా ఇంకా ప్రమోషన్స్‌లో ఉన్నటువంటి ఎస్.సి., ఎస్.టి లకు రావలసిన ఖాళీలు భర్తీ చేయడానికి ఎప్పటికప్పుడు ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. మీరు అన్నట్లు జూనియర్ అసిస్టెంట్స్, గ్రూప్-2, గ్రూప్-3 కానీ ఆఫీసర్స్ కానీ ఖాళీలు అన్ని కలిపి ఉన్నాయి. ఇంకా కొన్ని ఖాళీలు భర్తీ చేయాలంటే ఎ.పి.పి.ఎస్.సి ద్వారా డిపార్టుమెంట్ ద్వారా నింపాలి. మార్చి 31, 2006 నాటికి ఉన్న అన్ని ఖాళీలను భర్తీ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది.

డా.కె నగేష్ :- ఇప్పటి దాకా 1999 లో డిక్లేర్ చేసిన ఉద్యోగాలను రెగ్యులర్‌గా చేశారా? కాంట్రాక్ట్ బేసిస్‌లో చేశారా? ఎందుకు అంటున్నానంటే 1994 నుంచి ఈ ఉద్యోగాల రిక్రూట్‌మెంట్‌లో బ్యాన్ ఉంది. 1999 తరువాత ఇక్కడ ఎస్‌సి లలో పంచాయతీ వచ్చిందని అడ్డుపెట్టి ఇవి ఆపేశారు. కాబట్టి ఏ బేసిస్‌లో వీటిని ఫిలప్ చేశారు? ఈ బ్యాక్‌లాగ్ వేకెన్సీలను అ రకంగా

మీరు అడిక్వసీ పేరుతో ఎందుకు ఆపుతున్నారు? ఇప్పుడు ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా జి.ఒ.ఎమ్.ఎస్ నెంబర్ 16,17,18 ప్రకారం మూడు సంవత్సరాల సర్వీస్ అయితే తప్ప ప్రమోషన్ రాని పరిస్థితి ఉంది. అంతకు ముందు గత ప్రభుత్వంలో మూడు సార్లు నోటిఫికేషన్ వేసి రాలేదని జనరల్ క్యాటగిరీ క్రింద మార్చారు. ఆ రకంగా ఎస్.సి లకు అన్యాయం జరిగింది. కాబట్టి ఇప్పుడు అదే లెక్కలను తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వంతో సబ్మిట్ చేసి ఆ లెక్కల ఆధారంగా మళ్లీ జి.ఓలు తీసిన తరువాత మళ్లీ అడిక్వసీ పేరుతో వాటిని అపుకుంటూ పోతే లెక్కలు నిర్ణయం అయిన తరువాత ఎక్కడ నిజాయితీగా సబ్మిట్ చేయగలుగుతాము. వారు చేసిన తప్పులను మీరు ఎందుకు భుజాన వేసుకుంటున్నారు? దానిని సర్వే చేయడానికి, ఇన్వెస్టిగేషన్ చేయడానికి స్పెషల్ కమిటీ గానీ, క్యాబినెట్ సబ్ కమిటీ గానీ వేస్తారా? వేసి తేల్చండి. అప్పుడే మనం నిజాయితీగా పని చేసినట్లు అవుతుంది.

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్:- ఈబ్యాక్ లాగ్ వేకెన్సీలు వెరిఫై చేయడానికి ఇప్పటికే మనకు ఎస్.సి., వెల్ఫేర్ కమిటీ మన లెజిస్లేటర్స్‌తో ఉంది. వారు టైమ్ టు టైమ్ ప్రతి జిల్లాకు వెళ్లి అక్కడ ఉన్న శాఖలను పిలిపించి అధికారులను పిలిచి వారు చూస్తూనే ఉన్నారు. ఇది ప్రత్యేకంగా సభా సంఘం వేయవలసిన అవసరం లేదు. 9 మంది గౌరవ శాసన సభ్యులతో ఎస్.సి కమిటీ ఉంది. ఎస్. టి కమిటీ కూడా ఉంది. రెండు కమిటీలు ఉన్నాయి. ఇంక ప్రత్యేకంగా కమిటీలు అవసరం లేదు. గౌరవ సభ్యులు కంట్రాక్ట్ బేసిస్ మీద తీసుకున్నవా? ఎలా తీసుకున్నారు అని అడిగారు. ఇప్పుడు నేను చెప్పిన ఖాళీలు రెగ్యులర్ ఖాళీలు. రెగ్యులర్ క్యాండిడేట్స్‌తో నింపినవి. నోటిఫై చేసి నింపినవి. వచ్చే మార్చి 2006 వరకు సమయం ఇచ్చాము. ప్రతి డిపార్టుమెంట్‌కు సంబంధించిన హెచ్.ఓ.డి లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వీటికీ, మీరు చెప్పిన కంట్రాక్ట్ ఉద్యోగాలకు సంబంధం లేదు. కంట్రాక్ట్ బేసిస్‌లో తీసుకున్నా కూడా ఎస్.సి., ఎస్.టి అబ్జర్వ్ చేయాలని, రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించమని చెబుతున్నాము. గౌరవసభ్యులు ఎటువంటి అనుమానము పెట్టుకోవలసిన అవసరం లేదు. తప్పకుండా ఉన్న ఖాళీలు అన్నీ భర్తీ చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో సిద్ధంగా ఉంది.

మిస్టర్ స్పీకర్:- నగేష్ గారు మీరు కమిటీ అన్నారు. మన సభ్యులతో కూడిన ఎస్.సి., ఎస్.టి కమిటీలు ఉన్నాయి. ఇంకా ఏమిటి?

డా.కె. నగేష్:- అది కాదు అధ్యక్షా, I want to clarify. మేము ఎందుకు అడుగుతున్నామంటే ఇక్కడ సర్వీస్ చేసే జి.ఏ.డి లో ఎ, బి, సి, డి ల క్రింద ఎస్. ఒ లు కానీ, ఏ.ఎస్.ఓ లు కానీ అసిస్టెంట్ సెక్రటరీస్ కానీ లేరు.
ఉ.10.00

ఎవరైతే న్యాయం చెయ్యగలరో అక్కడ, రిపోర్టు రాయగలిగిన చోట ఆ డిపార్టుమెంటులో ఆ ఆఫీసులో ఎస్‌సి అనే వాళ్లు ఒక్కళ్లు లేరు. ఎస్‌టిలు ఒక్కళ్లు లేరు. రిక్రూట్‌మెంటు చేసేటప్పుడు కాంట్రాక్టు బేసిస్ మీద తీసుకుని ఇంకో రకంగా చూపించే తప్పుడు నివేదిక ఇది. గత ప్రభుత్వంలో 9 సంవత్సరాలలో వారు చేసిన తప్పుని ఎందుకు మీరు భుజాన వేసుకుంటున్నారు? ఈ సమస్యని ఎస్‌సి, ఎస్‌టి కమిటీలు చూసేది కాదు. ఇది ప్రభుత్వ యంత్రాంగం ద్వారా ప్రజలకు సక్రమంగా రాజ్యాంగబద్ధంగా ఇచ్చిన సౌకర్యం. దీనికి తప్పుడు సమాచారం ఎందుకు పంపించారు? 40 డిపార్టుమెంట్సు ఇన్‌ఫర్మేషను ఇవ్వలేదు. అది లేకుండా ఎట్లా కన్‌ఫర్మ్ చేస్తారు? ఇలాంటి కన్ఫర్మేషను లిస్టుతో సభని ఎందుకు తప్పుదోవ పట్టిస్తున్నారు? వాస్తవాన్ని ముఖ్యమంత్రి గారు చెబుతారా? ప్రభుత్వం చెబుతుందా? ఈ పుస్తకం ప్రకారం చెబుతున్నాను.

MR. SPEAKER : You have raised certain objections and apprehensions. ప్రభుత్వం నుంచి కోరేది ఏమిటి చెప్పండి.

డా. కె. నగేష్ : దీనిలో ఎడిక్వసీ పేరు మీద కొత్త జీవోలు ఇచ్చారు. అప్పుడు చేసిన ఆ లెక్కలలో తప్పు ఉంటే దానిని కరెక్టు అని నమ్ముతున్నారు. మీ ప్రభుత్వం ఎస్సి, ఎస్టిల మూలంగానే అధికారంలోకి వచ్చింది. కమిటీ వేయండి. హౌస్ కమిటీ వేయండి. బ్యాక్‌లాగ్స్ మీద సెపరేట్‌గా ఇన్వెస్టిగేషను చేయండి. లేదంటే ముఖ్యమంత్రి గారు స్పందించాలి. ఏ ముఖ్యమంత్రి గారూ చేయని విధంగా పాపులేషన్ బేసిస్ మీద మాకు ఒక జీవో ఇచ్చారు. పాపులేషన్ బేసిస్ మీద డబ్బులు ఖర్చు చేయడం కోసం జీరో అవర్లో నాకు అవకాశం ఇస్తే, నేను అడిగితే, ముఖ్యమంత్రి గారు పాపులేషన్‌ను బేస్ చేసుకుని జీవో ఇచ్చారు, రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సి, ఎస్టిలకు బడ్జెటు కేటాయించడానికి. దానికి సంతోష పడుతున్నాం. గత ప్రభుత్వం చేసిన దొంగ లెక్కలు, తప్పుడు లెక్కలు మీరెందుకు భుజాన వేసుకుంటారు?

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ : గౌరవ సభ్యులు గత ప్రభుత్వంలో దొంగలెక్కలు అంటున్నారు. ఏ ప్రభుత్వమైనా ఇప్పుడున్న ప్రభుత్వం ఎస్సి, ఎస్టి బ్యాక్‌లాగ్ ఖాళీలు ఎన్ని ఉంటే అన్నీ కూడా లెక్కలు తేల్చి, భర్తీ చేయడానికి సిద్ధంగా ఉంది. అందుకోసమే 2006 మార్చి 31 నాటికి రాష్ట్రంలో ఎస్సి, ఎస్టిలకు బ్యాక్‌లాగ్ ఖాళీలను, ప్రత్యేకించిన ఖాళీలను భర్తీ చేయమని చెప్పడం జరిగింది. యాడిక్వసీ పేరు మీద ఈ ఖాళీలను తారుమారు చేయాలనే ఆలోచన అసలు లేదు. దానికి, దీనికి సంబంధం లేదు. బ్యాక్‌లాగ్ ఖాళీలు తప్పనిసరిగా భర్తీ చేయడం జరుగుతుంది. ఎక్కడైనా ఎస్సి, ఎస్టి బ్యాక్‌లాగ్ ఖాళీలను అబ్జర్వ్ చేసే చోట ఎస్సి, ఎస్టిలు ఉండాలనేం లేదు. వీలైనంత వరకూ అక్కడ ఎస్సి, ఎస్టి లను పెట్టడానికి ప్రయత్నం చేస్తాము. తప్పకుండా వచ్చే 2006 మార్చి 31వ తేదీ వరకూ తప్పనిసరిగా మన రాష్ట్రంలో ప్రభుత్వ శాఖలకు సంబంధించి, ఎస్సి, ఎస్టి బాక్‌లాగ్స్, వారికి ప్రత్యేకించినవి తప్పనిసరిగా ఈ ప్రభుత్వం భర్తీ చేసే ప్రయత్నం చేస్తుంది.

డా. కె. నగేష్ : అధ్యక్షా ..

MR. SPEAKER : Nagesh Garu, the issue has been answered. అంత ఆవేశం ఎందుకు? మీరు ఒక కమిటీ కావాలని అడిగేరు. The Minister says, సభకు సంబంధం ఉన్నవి 2 కమిటీలు ఉన్నాయి. ఎస్సి వెల్ఫేర్, ఎస్టి వెల్ఫేర్. These Committees will definitely look into the issue. I will also request the Chairmen of these Committees to look into the matter.

డా. కె. నగేష్ : ముఖ్యమంత్రి గారిని చెప్పమనండి. ఇప్పటివరకూ ఎస్సి, ఎస్టిలు ఈ రాష్ట్రంలో ఎంతమంది కలెక్టర్లుగా ఉన్నారు? 23 జిల్లాలలో 5 మంది జిల్లా కలెక్టర్లు ఉన్నారా? 5 మంది ఎస్పిలు ఉండాలి. ఇంప్లిమెంటేషను బాడీలో ఎంట్రీ వద్ద లేరు. సర్వీసులు చూసే చోట లేరు. సెక్రటేరియట్‌లో అడ్రసు లేని పరిస్థితి. న్యాయ నిర్ణయం చేసే చోట లేరు. కాబట్టి దయచేసి, ముఖ్యమంత్రి గారిని రిక్వెస్టు చేసేది, ఎస్సిలలో మంచి అభిప్రాయం ఉంది. జనాభా ప్రాతిపదికన డబ్బులిచ్చారు. కాని రిప్రజెంటేషను లేకపోవడం వల్ల కరెక్టు ఇన్ఫర్మేషను లేకపోవడం వల్ల నష్టాలు వస్తున్నాయి. ఎంత కాలం రిజర్వేషను మీద ఆధారపడి ఉంటారని మిగతా కులాల వారు తిట్టుకునే పరిస్థితి. ఉద్యోగుల పరిస్థితి రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే అట్లా ఉంది. మేము కోరేది, ఎందుకు రాజ్యాంగబద్ధంగా ఉన్నది ఇంప్లిమెంటు చేయలేకపోతున్నారు? నోటిపై చేసినవి జనరలైజు చేస్తున్నారు. కాంట్రాక్టు బేసిస్ మీద ఎందుకు తీసుకుంటున్నారు? హెచ్‌ఓడిలు 40 డిపార్టుమెంట్సు నుంచి ఇన్ఫర్మేషను ప్రభుత్వానికి ఇవ్వలే దు. దీనిని ఏమనుకోవాలి? కులదురహంకారం వల్ల వ్యతిరేకిస్తున్నారని అనుకోవాలా? లేకపోతే రాజ్యాంగానికి వ్యతిరేకంగా పోతున్నారని అనుకోవాలా? దీనికి ముఖ్యమంత్రి గారు ఖచ్చితంగా సమాధానం చెప్పాలి. దీని మీద ఎన్ని రోజుల నుంచో అడుగుతున్నాం. తెలంగాణా గురించి అడగడం లేదు. మొత్తం రాష్ట్రంలో ఉండే ఎస్సి, ఎస్టి వెల్ఫేర్, వారి సంక్షేమం కోసం, ఉద్యోగస్థుల కోసం అడుగుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ : ఎస్సి, ఎస్టి బ్యాక్‌లాగ్ ఖాళీలను గుర్తించడానికి అబ్జర్వ్ చేయడానికి ఎస్సి, ఎస్టి కమిటీలు ఉన్నాయి. మీరు కూడా చెప్పారు అధ్యక్షా. ఆ కమిటీలకు 1970 నుంచి అనుమతి వస్తే, అప్పటి నుంచి కూడా రికార్డులు తెచ్చుకుని ఎక్కడ సింగిల్ బ్యాక్‌లాగ్ ఉన్నా అక్కడ ఎస్సి, ఎస్టిలు కాక జనరల్ క్యాండిడేట్స్ను భర్తీ చేశారా అనేది, అలా చేస్తే ఇప్పుడైనా భర్తీ చేయడానికి ఈ రోజుకూ అవకాశం ఉంటుంది. 40 డిపార్టుమెంట్సు అని చెప్పారు. వాటికి సంబంధించిన వివరాలు తెప్పించుకుని, ఆ ఖాళీలను కూడ భర్తీ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. గౌరవ సభ్యులు రాత పూర్వకంగా ఏ డిపార్టుమెంటు పైన అయినా అనుమానం ఉంటే, అవసరం అయితే నేనే స్వయంగా చూస్తానని నేను చెప్పాను. మీరు అనుమానం పెట్టుకోవలసిన అవసరం లేదు.

(డా. కె. నగేష్ నుంచి అంతరాయం)

MR. SPEAKER : Will you listen to me ? మీరు వినండి. మీరు లేవనెత్తిన ఇష్యూస్‌ను అన్నింటినీ చర్చించడానికి మార్గం ఉంది. ప్రభుత్వమే కాక శాసన సభకు సంబంధించిన కమిటీలు ఉన్నాయి. కాబట్టి ఈ కమిటీలలో, this matter will be referred to. Apart from the executive action, legislative action will also be initiated. మార్గాలు ఉన్నాయి. Those options will be utilized. That is enough. The whole House is seized of the issue.

(డా. కె. నగేష్ నుంచి అంతరాయం)

మీరు వినాలి. మీరు లేవనెత్తిన ఇష్యూస్ అన్నింటికీ పరిష్కారాలు కావాలి. ఆ పరిష్కారం గురించే చెబుతున్నాను. అవునండీ. మీరు చెబుతున్నారు ఆ లెక్కలు తప్పని. ఆ ఇష్యూస్ చూడటానికి వెల్ఫేర్ కమిటీలున్నాయి. They will look into the issue. Apart from the execution action, we have the Legislative Committees also. They will also look into the matter. And I am sure, you are also one of the Members in the Committee. చెబుతున్నాను కదా, హౌస్ కు సంబంధించిన కమిటీలు ఉన్నాయి. మన కమిటీలు అవి.

( డా.కె. నగేష్ నుంచి అంతరాయం)

What is this ? You should have confidence in our own Committees. Now, that is enough. You have raised a very important issue and that has been replied adequately. Yes, Minister Garu, they want House Committee to be appointed. Is the Government agreeing for the appointment of House Committee?

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ : అధ్యక్షా, ఎస్సి లెజిస్లేచర్ కమిటీలో 15 మంది, ఎస్టిలో 9 మంది సభ్యులతో కమిటీలు ఉన్న సంగతి సభ్యులకు తెలియంది కాదు. అవి ఉండగా సభా సంఘం ఎందుకు? ఈ రెండు కమిటీలు సరిపోవా? వాళ్లు ఎవరినైనా పిలవవచ్చు. డిజిపిని పిలవవచ్చు.

ఉ 10 .10

కమిటీ ముందుకు ఏ ఆఫీసర్‌ను అయినా పిలిపించి సమాచారం పొందవచ్చు . అటువంటప్పుడు సభాసంఘం ఎందుకు ? సభాసంఘంలో కూడా ఉండేది శాసనసభ్యులే కదా ? కాబట్టి ఇది కరక్టు కాదు .

( అంతరాయం )

MR. SPEAKER: What is this? You kindly meet me and I will tell you how the Committee works. ప్రభుత్వ కమిటీ కాదు . మన శాసనసభ కమిటీ ఉంది. అందులో ఈ ఇష్యు టేకప్ చేయవచ్చు .

( శ్రీ కె . నాగేష్ పోడియం వద్దకు వచ్చి హౌస్ కమిటీకి డిమాండ్  చేయసాగారు )

మిస్టర్ స్పీకర్ : మీరు లేవనెత్తిన అంశాలకు సొల్యూషన్ కావాలి . పరిష్కారం కొరకు రెండు ఇష్యూలు వచ్చాయి . ఒకటి మినిస్టరు గారు ఎగ్జిక్యూటివ్ యాక్షన్ గురించి చెప్పారు . మెంబరు శాటిస్ఫై కాలేదు కాబట్టి హౌస్కమిటీ అన్నారు . దీనిపై మన శాసనసభకు సంబంధం ఉన్న రెండు కమిటీలు ఉన్నాయి . I request the Chairmen of these Committees to look into the matter.

( అంతరాయం )

You cannot go on like this. Nobody is disputing your claim. It is legislative action. చెప్పాను కదా ? సమస్య ఏమిటి ? మీరు లేవనెత్తిన సమస్యలను మీరే సభ్యులుగా ఉండి పరిష్కరించుకునే మార్గాలు ఉన్నాయి. వాటిని ఉపయోగించుకోవాలని చెబుతున్నాను . What more do you want? The Member was not satisfied. He wanted a Committee. The Comittee is already existing. I think you are member on the Comittee. I will verify the record. It is legislative committee. It is a permanent committee. కమిటీ ఉంది . అందులో టేకప్ చేయండి . The Committee will look into it. Whatever apprehensions he has got they will be cleared. It is not proper. I have found a way out. I have already suggested. Apart from executive action legislative action will be there. I will have a meeting with both the Chairmen of the Committees and I will sort it out. సమాచారం ఇవ్వడం జరిగింది .

( అంతరాయం )

ఎన్ని ఖాళీలు ఉన్నాయి, ఎన్ని భర్తీ కావాలనేది మంత్రిగారు చెప్పారు . మీ పార్టీకి సంబంధం ఉన్న సభ్యులు కూడా అందులో ఉన్నారు . అది శాసనసభ కమిటీ , ప్రామినెంట్ కమిటీ .

డా జి . విజయ రామారావు : అధ్యక్షా, సరైన సమాచారం ఇవ్వడంలో ప్రభుత్వానికి ఇబ్బంది ఏమిటి ?

మిస్టర్ స్పీకర్ : శాసనసభ కమిటీ ఉంది . సమాచారం తెప్పిస్తానని మంత్రిగారు చెప్పారు .

డా జి . విజయ రామారావు : గవర్నమెంట్ తల్చుకుంటే ఏ సమాచారం అయినా క్షణాలలో తెప్పిస్తుంది .

మిస్టర్ స్పీకర్ : లాజికల్ కన్క్లూజన్ కావాలి. I have found a way out. లెజిస్లేటివ్ యాక్షన్ టేకప్ చేద్దాము . I will call the Chairmen also. శాసనసభలో పరిష్కారం కావాలి . కేవలం అల్లరి కాదు కదా ? I found a way out. మీరు కొన్ని ఇష్యూలు లేవనెత్తారు . దానికి డిస్ప్యూట్ చేయడంలేదు . Nobody is disputing it. This is not proper. దీనికి ఎస్సి వెల్ఫేర్ కమిటీ అనే స్పెసిఫిక్ కమిటీ ఉంది . మీరు వేరే విధంగా వచ్చేదానికి మార్గాలు చూపించాను . సమస్య తీవ్రతను బట్టి ఇంత అవకాశం ఇచ్చాను . You should understand. కమిటీ ద్వారా సమాచారం పొందవచ్చు . This is not the end of the world. మీ ఆవేదన అర్థం చేసుకున్నాను . పరిష్కారం చూపించాను . ఆ తరువాత ఈ విధంగా వచ్చి నిలబడడం ఏమిటి ? ఈ విధంగా చేస్తే పరిష్కారం అవుతుందా ? I have given that opportunity. You should appreciate the stand. There is no second opinion on that. Everybody agrees with you. Everybody agrees to fill up the vacancies. ఇబ్బంది ఏమిటి ? కమిటీ ఉందని అంటే సభా కమిటీ వేయమని అంటే ఏమిటి ? There is already legislative comittee. అవునండి . ఆ కమిటీలో ఈ అంశాలు లేవనెత్తడానికి మీకు వీలుంది . ఈ విధంగా అయితే సభ ఎలా జరుగుతుంది . This is not proper. ప్రతి ఒక్కదానికి ఇట్లా రావడం ఏమిటి ? This is totally indiscipline. Already there is a committee. This is not proper. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నారు . వెళ్లి కూర్చోండి .

( శ్రీ కె నాగేష్ తిరిగి తమస్థానంలోకి వెళ్లి కూర్చున్నారు )

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, గౌరవసభ్యులు నాగేష్‌గారు కొత్తగా శాసనసభ్యుడిగా వచ్చారు . I very well appreciate his concern. నేను ఆయన కన్సరన్‌ను అభినందిస్తున్నాను . ప్రభుత్వం జవాబు చాలా క్లియర్‌గా ఇచ్చింది . 31 . 3 . 99 నాటికి 22,779 బ్యాక్‌లాగ్ వేకెన్సీలు ఉంటే అందులో 22 వేల వేకెన్సీలు భర్తీ చేయడం జరిగింది, ఇంకా 779 భర్తీ చేయాలని సమాధానంలో క్లియర్‌గా ఉంది . If the member is not satisfied శాసనసభ్యులతో ఇప్పటికే ఎస్ . సి . వెల్ఫేర్ కమిటీ ఉంది . అందులో అన్నిపార్టీలకు చెందినవారు వుంటారు . ఆ కమిటీతో ఇస్యూను ఎగ్జామిన్ చేయిస్తామని గౌరవ సభాపతిగారు అన్నారు . He is not getting satisfied with that. నా రిక్వెస్ట్ ఏమిటంటే, ఆ కమిటీకి స్పెసిఫిక్‌గా ఒక టైం బౌండ్ కార్యక్రమం పెట్టి మూడు లేక 4 మాసాలలో దానికి సంబంధించిన రిపోర్టు ఫైనలైజ్ చేసి అసెంబ్లీ ముందు పెట్టడానికి స్పెసిఫిక్ ప్రోగ్రాం ఇవ్వండి .

MR. SPEAKER: I will call for the Chairmen of the S.C and the S.T Welfare Committees and I will sort it out. Minister for Revenue.

## జాతీయ రహదారుల పక్కన మునిగిపోయిన గ్రామాలు

ప్రశ్న నెం . 78(4196)

సర్వశ్రీ కె . విష్ణువర్ధన్ రెడ్డి(అల్లూరు), ఎం. మహీధర్ రెడ్డి (కందుకూరు), గురునాధ్ రెడ్డి (కొడంగల్) – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ. ఇటీవలి భారీ వర్షాల మూలంగా, జాతీయ రహదారులపై గల కోస్తా జిల్లాలోని అనేక ప్రదేశాలు మునిగిపోయిన విషయం వాస్తవమేనా ? నీరు సులభంగా ప్రవహించడానికి సరైన తూములు, కల్వర్టులు ఏర్పాటుచేయకుండా జాతీయ రహదారుల ఎత్తు పెంచడం వలన వాటికి ఆనుకొని ప్రశ్న గ్రామాలు మునిగిపోయిన విషయం కూడా వాస్తవమేనా?

ఆ . అయితే, దీనిని సరిదిద్దడానికి తీసుకోవాలని ప్రతిపాదించిన చర్య ఏమిటి ?

**రెవిన్యూ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాద రావు):**

అ. లేదండీ .

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

శ్రీ కె . విష్ణువర్ధన్ రెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారి సమాధానం చాలా విడ్డూరంగా ఉంది . ఇటీవల కురిసిన భారీ వర్షాల సందర్భంగా మా ప్రాంతంలో పడమటి ప్రాంతం అంతా నీటిలోమునిగిపోయింది . గ్రామాలు మునిగిపోయి, ఇండ్లలోకి 3, 4 అడుగుల ఎత్తున నీళ్లు రావడం జరిగింది . ఆ సందర్భంగా స్వయంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ ప్రాంతాన్ని

సందర్శించారు .  నీళ్లు రోడ్ పడమటి ప్రాంతం నుండి ఎక్కువగా నిండడం జరిగింది .  ముఖ్యంగా జాతీయ రహదారి ఎత్తు పెంచడం, మరియు జాతీయ రహదారి క్రింద ఉండే వెంట్స్, కల్వర్టులు వెంటనే ప్రొవైడ్ చేయకపోవడం వలన వర్షం నీరు సముద్రానికి డ్రెయిన్ ద్వారా వెళ్లే అవకాశం లేక రోడ్స్ మీద ప్రవహించాయి .  చాలా ప్రాంతం జాతీయ రహదారి ఆపివేశారు .  నీరు పోయే దానికి మార్గం లేక ఇబ్బంది జరిగింది .  మంత్రిగారు అలాంటి పరిస్థితి రాలేదని చెప్పడం జరిగింది .  ఇది ఖచ్చితంగా వైరిఫై చేయాలి .  ఈ పరిస్థితి మొన్న మనం క్లియర్‌గా చూడడం జరిగింది .  అలాగే పెద్ద పెద్ద వెంట్స్, కల్వర్టులు , కేవలం రోడ్ త్వరగా పూర్తి చేయాలనే ఆలోచనతో వెంట్స్‌ను, కల్వర్టులను పట్టించుకోలేదు .  రోడ్ ఎత్తు పంచి వెంట్స్ చేయడం వలన నీరు వెంటనే పోయేదానికి అవకాశం లేకుండా పోయింది .  దీనిని మంత్రిగారు మరల వైరిఫై చేయించాలి .  మంత్రిగారు లేదు అని చెబుతున్నారు .  దీనిని రెక్టిఫై చేయించడానికి చట్టిచర్యలు తీసుకోకపోతే రాబోయేరోజులలో చిన్నపాటి వర్షం వచ్చినా మా ప్రాంతం నీట మునిగే పరిస్థితి ఉంది .  కాబట్టి దీనిని వైరిఫై చేసి ఖచ్చితంగా రెక్టిఫై చేయాలని కోరుతున్నాను .

ఉ.10.20

వాటిని ఖచ్చితంగా వెరిఫై చేయించాలని, వెంటనే రెక్టిఫై చేయించాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః  అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన రోడ్, హైవే నెం.5.  ఇది నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారి నియంత్రణలో వుంది.  అయితే నేను ' నో ' అని చెప్పిన మాట మా అధికారులు చెప్పిన మాట.  మరి గౌరవ సభ్యులు చూసి అక్కడ వున్న ఇబ్బందులను గురించి చెప్పారు కాబట్టి ఏ రీచెస్‌లో ఇటువంటి అనుభవాలు వున్నాయో ఆ సమాచారాన్ని మాకు పంపించమని కోరుతున్నాను.  నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారి చేత ఎగ్జామిన్ చేయించి తగు చర్యలు తీసుకోమని వారిని కోరడం జరుగుతుంది.

శ్రీ కె.విష్ణువర్ధన రెడ్డి ః  అధ్యక్షా, అది ఎగ్జిక్యూషన్ టైమ్‌లోనే సరిగ్గా ప్లాన్ చేయలేదు.  దీనివల్ల రాబోయే రోజులలో చాలా ఇబ్బందులు వచ్చే ప్రమాదం కూడా వుంది.  నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారి చేత ఎగ్జామిన్ చేయించి వెంటనే రెక్టిఫై చేయిం చాలి.  ఇప్పటికీ టోల్ కలెక్ట్ చేస్తున్నారు.  మెయిన్టెనెన్స్ కూడా వారిదే వుంది.  ఇప్పుడు అక్కడ ఏమైనా ప్రాబ్లమ్స్ కాని, డ్యామేజెస్ కాని వుంటే, వాటిని రెక్టిఫై చేయవలసిన బాధ్యత ఆ కన్‌సర్న్డ్ అథారిటీస్‌కు వుంది కాబట్టి ఇప్పటికైనా మరింత ఆలస్యం కాకుండా వాటిని రెక్టిఫై చేయించేందుకు తగిన చర్యలు వెంటనే చేపట్టాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః  అధ్యక్షా, ఆ పర్టిక్యులర్ రీచెస్, పర్టిక్యులర్ స్ట్రక్చర్స్ గురించిన సమాచారాన్ని మాకు అందించమని కోరుతున్నాను.  తప్పకుండా సంబంధిత డిపార్ట్‌మెంట్స్‌కు విషయాన్ని తెలియపరచి, వారిచేత ఎగ్జామిన్ చేయించడం జరగుతుంది.

Mr.Speaker :  You pass on the information to the Minister for Revenue

## బెల్టుషాపుల మూసివేత

ప్రశ్న నెం .79(4139)

సర్వశ్రీ నోముల నరసింహయ్య (నకిరేకల్), ఎం.ఎ.గఫూర్ (కర్నూలు), టి.వీరభద్రం (ఖమ్మం), సున్నం రాజయ్య(భద్రాచలం), పాటూరు రామయ్య (నిడుమోలు), జె.రంగారెడ్డి (మిర్యాలగూడ), కె.లక్ష్మణ మూర్తి (నాగూరు), ఎం . నరసింహ (ఇబ్రహీంపట్నం), కె.వెంకట నరసయ్య – గౌరవనీయులైన వాణిజ్య పన్నులు, మద్య నిషేధం, అబ్కారీ శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) ప్రభుత్వం లోగడ అనేక బెల్టు షాపులకు అనుమతిని ఇచ్చినందువల్ల ఒరిజినల్, దానితోపాటు కల్తీ మద్యం విరివిగా లభ్యమవుతున్నందున పేద ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారనే వాస్తవం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ?

ఆ) అయితే, అట్టి బెల్టు షాపులను అరికట్టడానికి ప్రభుత్వం ఏవైనా చర్యలను చేపట్టిందా ?

ఇ) అయితే, ఈ చర్యలను చేపట్టడానికి ఎంత కాలం పడుతుంది ?

**గౌరవనీయులైన వాణిజ్య పన్నులు, మద్య నిషేధం, అబ్కారీ శాఖా మంత్రి ( శ్రీ కె.రామకృష్ణ ):**

అ) లేదండీ

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, మంత్రిగారి సమాధానం చాలా ఆశ్చర్యం గొలిపే విధంగా వుంది. ఈ లెక్కలైతే నావి కావు. ఎ, బి, సి, క్యాటగిరీల క్రింద విభజించబడిన 1000 సారా షాపులు, బెల్టు షాపులు ఒక్క మహబూబ్ నగర్ జిల్లాలోనే వున్నాయన్న ఇన్‌ఫర్మేషన్ వుంది. మీకు మీ కమీషనర్‌గారు సరిగ్గా చెప్పడం లేదేమో, తరువాత పక్కకు పిలిచి అడగండి. తమరు ఇటువైపున వున్నపుడు, ఇప్పుడు వున్న ఒక ముఖ్యమైన మంత్రిగారు ఇక్కడ వుండి, ఆదాయం పెరగడానికి గల మార్గం గురించి చెవిలో చెప్పిన మాట ' బెల్టు షాపులు ' అని. దాని మీద ఎంతో ఆందోళన చేసారు. మరి ఇపుడు ఆ బెల్టు షాపులు వారికి కనిపించడం లేదు పాపం . మరి ఆ జిల్లాలో బాగా వర్షాలు వచ్చి కొట్టుకుపోయాయేమో తెలియదు.

కంపెనీల వారు చేసుకున్న ఒప్పందం ఏమిటంటే, నకిలీ మద్యం అమ్మకండి, నాటుసారా అమ్మకండి. అట్లా అమ్మే వాళ్ల మీద చర్యలు తీసుకోండి కాని, మా బ్రాండ్ మద్యం నెలకు ఇంత కోటా వుండాలని చెప్పడం . వారు అమ్మకపోయినట్లయితే వెంటపడడం . ఎప్పటికప్పుడు వారికి టెలిఫోన్ మెసేజ్ ఇవ్వడం . ఈ విధంగా శ్రమ పడి త్రాగిస్తున్నారు. 1983లో రు.416 కోట్ల మద్యం రెవిన్యూ వుంటే, ఈ రోజు అది రు.3000 కోట్లు దాటిపోయింది. వచ్చే సంవత్సరం నాటికి మరొక రు.500 కోట్లు మా రోశయ్య గారి ఖజానాకు వస్తుంది.

మీరు ఏమైనా చేయండి కాని బెల్టు షాపులను కంట్రోల్ చేయండి. ఒక్కసారి మీరు బెల్టు షాపులకు సంబంధించి పరిశీలించండి. తమరి ద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేసేదేమిటంటే, తాటి చెట్టుకు వుండే తాటి మోకు మెడకు ఉరిత్రాడు అయింది. దీని విషయం ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. మీరు ఇంకా త్రాగించండి. కాని ఈ విధంగా చేస్తే, ఈ రాష్ట్రం ఎటు వైపు పోతుంది ? ఈ రకంగా త్రాగి త్రాగి – మనకు తాగుబోతులు తయారవుతారా లేక మేధావులు ఉద్భవిస్తారా ? వారు ఈ జాతికి ఉపయోగపడరు కదా. మనకు మొత్తం 5083 షాపులు వున్నాయి. అందులో ఎ, బి, సి, క్యాటగిరీలు వున్నాయి. దీనికి సంబంధించి ఆలోచిస్తారా లేదా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇల్లిసిట్ లిక్కర్, బెల్ట్ షాపులు, రెండూ కలిపి అడిగారు. అంతే కాకుండా ఎడల్టరేషన్ గురించి అడిగారు. బెల్టు షాపులకు ప్రభుత్వం పర్మిషన్ ఏమీ ఇవ్వడం లేదు. అటువంటి బెల్టు షాపులు అనాథరైజ్డ్‌గా మన రాష్ట్రంలో చాలా వున్నాయి. వాటి మీద చాలా గట్టి చర్యలను తీసుకుంటున్నాము. ఏప్రిల్ నుంచి నవంబర్ వరకూ సుమారు 1219 బెల్టు షాపులను సీజ్ చేయడం జరిగింది. ఇంకా దీని మీద స్ట్రింజెంట్ యాక్షన్ తీసుకోవలసిన అవసరం వుంది. దీని గురించి కూడా నిర్దిష్టమైన ఎక్సైజ్ పాలసీని తీసుకురావలసిన అవసరం కూడా వుంది.

గత చాలా సంవత్సరాలుగా ప్రాపర్ రెగ్యులేషన్స్, మానిటరింగ్ లేకపోవడం వల్ల బెల్టు షాపులు విపరీతంగా పెరిగాయి. ఇవి ఒక్క సంవత్సరంలోనే వచ్చినవి కాదు. వంశపారంపర్యంగా వస్తున్నట్లుగా, గత ప్రభుత్వం నుంచి ఇవి కంటిన్యూ అవుతున్నాయి. వాటిపై కఠినమైన చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ఇల్లిసిట్ లిక్కర్, ఎడల్టరేషన్ వల్ల చాలా ప్రమాదాలు వున్నాయి. ఇల్లిసిట్ లిక్కర్‌ను ఎక్కడైతే తయారు చేస్తున్నారో వారి మీద చాలా కేసులు పెట్టడం వంటి అనేకమైన చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

గౌరవ సభ్యులకు మనవి చేసేది, గతంలో కంటే ఇప్పుడు చాలా తక్కువ మద్యం షాపులకు అనుమతిని ఇవ్వడం జరిగింది. గత 2, 3 సంవత్సరాల కంటే ఇప్పుడు 10 శాతం తగ్గించి ఇచ్చాము. ఈ ప్రభుత్వం అన్ని రకాలుగా రూల్స్‌ను ఎన్‌ఫోర్స్ చేసి, ప్రాపర్ రెగ్యులేషన్స్‌ను పెట్టి అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటుంది.

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, మంత్రి గారంటే నాకు చాలా గౌరవం . షాపులు తగ్గిపోయాయని అంటున్నారు, మరి ఆదాయం ఎట్లా పెరిగిందో ఒక్కసారి సభకు తెలియజేయాలి. షాపుల సంఖ్య తగ్గలేదు. త్రాగేవారు త్రాగకుండానే పన్ను కడుతున్నారా ? ఈ బెల్టు షాపుల వల్ల గ్రామాలలో చాలా అశాంతి వుంది. అల్లకల్లోలాలు జరుగుతున్నాయి. రకరకాలైన ఇబ్బందులకు ప్రజలు గురవుతున్నారు. వీటిని కంట్రోల్ చేసే విషయం గురించి ఆలోచించండి. మంత్రిగారి సీటు ఇక్కడ నుంచి అటు వైపుకు మార్చగానే మాట మారిస్తే ఎట్లా సార్ ?

మంచినీటికైనా కరువు వుందేమో కాని, గ్రామాలలో మద్యానికి మాత్రం కరువు లేదు. ఇవన్నీ ఆ ప్రభుత్వం చేసిందా, ఈ ప్రభుత్వం చేసిందా అని కాదు. మీరు ఒక మాట చెప్పారు, బెల్టు షాపులను కాని, మద్యం షాపులను కాని రెగ్యులేట్ చేస్తామని అన్నారు. రెగ్యులేట్ కావడం అటుంచి, ఇర్రెగ్యులర్ అయి, ఇల్లీగల్ అయి, మద్యం ఏరులై పారుతోంది. దీనిని నియంత్రించడానికి గ్రామాల వారీగా, మండలాల వారీగా కమిటీలు వేయమనండి. మండలాలలో ఎక్సైజ్, రెవిన్యూ, పంచాయతీరాజ్ శాఖ అధికారులను పిలిపించి రెవ్యూ చేయమనండి. ఈ విషయాన్ని గ్రామాల వారీగా పరిశీలన చేయమనండి.

శ్రీ కొణతాల రామకృష్ణ ః అధ్యక్షా, తప్పనిసరిగా గౌరవ సభ్యులతో సమావేశమై, వారు చెప్పిన సూచనలను, సలహాలను పరిగణనలోకి తీసుకుని, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. బెల్టు షాపులు పెరగడం వల్ల చాలా అన్యాయాలు, అక్రమాలూ జరుగుతున్నాయి కాబట్టి ఈ షాపులను రెగ్యులేట్ చేయవలసిన అవసరం వుంది. తప్పనిసరిగా వీటిని రెగ్యులేట్ చేసే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేస్తుంది. త్వరలోనే ఈ షాపులకు సంబంధించి ఒక సమగ్రమైన ఎక్సైజ్ చట్టాన్ని రూపొందించడానికి కావలసిన చర్యలు కూడా తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER : Question No.3994 (80) has been postponed at the request of the member.

ఉ. 10.30

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు
## వరంగల్లులో పోలీసు కమీషనరేటు ఏర్పాటు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.80-ఏ (4353-జె)

సభ్యులు శ్రీ బి.సారయ్య (వరంగల్) - గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ ) వరంగల్లులో పోలీసు కమీషనరేటును ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా ;

ఆ ) అయితే, ఈ కమీషనరేటు ఏర్పాటు చేయడానికి ఎంత కాలం పడుతుంది ?

**హోం శాఖ మంత్రి (శ్రీ కె.జానారెడ్డి ):**

అ) లేదండి.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బి. సారయ్య :- అధ్యక్షా, గత ప్రభుత్వం వరంగల్ నగరానికి పోలీసు కమీషనరేట్ ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేసింది. కానీ అది వాగ్దానంగానే మిగిలి పోయింది. హైదరాబాద్ నగరం తరువాత వరంగల్ నగరంలో 8 లక్షలకు పైచిలుకు జనాభా ఉంది. అక్కడ మునిసిపలు కార్పోరేషన్ ఏర్పడి 15 సంవత్సరాలు అవుతోంది. అక్కడ 8 పోలీసు స్టేషన్లు ఉన్నాయి. పెరుగుతున్న జనాభా ప్రాతిపదికను బట్టి పోలీసు కమీషనరేట్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి :- అధ్యక్షా, సి.ఆర్.పి.సి. ప్రకారం పది లక్షల జనాభాపైన ఉంటేనే కమీషనరేట్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. అంతకు ముందు ఈ విషయమై ప్రతిపాదనలు వచ్చాయి. పది లక్షల జనాభా అక్కడ లేదన్న దృష్ట్యా ఆ ప్రపోజల్ని రిజక్ట్ చేయడం జరిగింది. అయినప్పటికీ, పెరుగుతున్న జనాభాని దృష్టిలో పెట్టుకొని కమీషనరేట్ కాకుండా అర్బన్ జల్లాగా చేయడానికి ఆలోచన ఉంది. ఇది ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

శ్రీ బి.సారయ్య :- వరంగల్ జిల్లాలో పెరుగుతున్న నేరాలు, శాంతి భద్రతల దృష్ట్యా కమీషనరేట్ ఏర్పాటు చేయాలని మంత్రి గార్ని, ముఖ్యమంత్రి గార్ని కోరుతున్నాము.

శ్రీ కె. జానారెడ్డి :- అధ్యక్షా, పోలీసు కమిషనరేట్ ఏర్పాటు చేయడానికి ఐ.పి.సి. ప్రకారం వీలు పడదు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని అర్బన్ జిల్లాగా ఏర్పాటు చేయాలని అక్కడ స్ట్రెంథ్ని అప్గ్రేడ్ చేయాలని ప్రభుత్వం పరిశీలనలో ఉంది. అందుకు గాను వరంగల్ దిల్లాకి రూ. 18 కోట్లు అవసరమౌతాయి. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఇవి చేయాలన్న ఆలోచన ఉంది. సాధ్యమైనంత వరకు ఫేజ్డ్ మ్యానర్గా గుంటూరు, రాజమండ్రి, కర్నూలు, తిరుపతి లను కూడా చేయాలన్న అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అంచల వారిగా చేయడానికి ప్రయత్న చేస్తాను.

స్వల్ప వ్యవధి ప్రశ్న 80-బి. డా.ఎన్. జనార్ధనరెడ్డి, ఎం.ఎల్.ఏ.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, మెడికల్ ల్యాంగ్వేజ్ కి సంబంధించిన పదాలు ఉన్నాయి కాబట్టి తెలుగులో చదవాలంటే కొంత ఇబ్బందిగా ఉంది. మీరు పర్మిషన్ ఇస్తే జనార్ధనరెడ్డి గారు కూడా డాక్టర్, అన్ని తెలుసు కాబట్టి ఇంగ్లీష్‌లో చదువుతాను. జనార్ధనరెడ్డి గారు మీకు అంగీకారమే కదా.

డా. ఎన్. జనార్ధనరెడ్డి :-నాకు అభ్యంతరం లేదు.

MR.SPEAKER : It is a good beginning. మీరు వారు అంగీకారానికి వచ్చారు.

శ్రీ కె. రోశయ్య :- వారి క్వశ్చన్ కాబట్టి, వారి పర్మిషన్ తీసుకొని చదువుదామని అనుకొంటున్నాను.

## బోధనా ఆసుపత్రులన్నిటిలోను ఎం.ఆర్.ఐ.సి.టి.స్కాన్లు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.4355-ఎన్

Sri Dr. N. Janardhan Reddy -Will the Minister for Finance, Small Savings and Lotteries, Health, Medical and Family Welfare be pleased to state:

a) The amount allocated to each of the Teaching Hospitals from the HUDCO loan;
b) The amount allocated for Civil Works, Equipment and facilities;
c) Whether there is any plan to install M.R.I., and C.T. Scans in all the Teaching Hospitals?

**MINISTER FOR FINANCE, HEALTH, MEDICAL AND FAMILY WELFARE (SRI K. ROSAIAH):**

a) & b) Government obtained a loan of Rs.165.00 crores from HUDCO in the month of April, 2005 for improvement of infrastructure in the Teaching Hospitals. The details of the funds allocated to Teaching Hospitals / Colleges are as follows :

| S.No. | Name of the Teaching Hospital | Civil Works | Equipment & Facilities | Total Amount Allocated |
|---|---|---|---|---|
| 1. | K.G. Hospital, Visakhapatnam | 15.02 | 5.00 | 20.02 |
| 2. | Govt. General Hospital, Kakinada | 8.74 | 2.00 | 10.74 |

| | | | | |
|---|---|---|---|---|
| 3. | MGM Hospital, Warangal | 14.78 | 4.00 | 18.78 |
| 4. | Dental College/Hospital, Vijayawada | 9.00 | 1.00 | 10.00 |
| 5. | Govt. General Hospital, Vijayawada | 16.00 | 3.00 | 19.00 |
| 6. | Osmania General Hospital, Hyderabad | 3.55 | 16.00 | 19.55 |
| 7. | Govt. General Hospital, Guntur | 8.32 | 3.00 | 11.32 |
| 8. | Govt. General Hospital, Ananthapur | 9.44 | 2.00 | 11.44 |
| 9. | SVRR Govt. General Hospital, Tirupathi | 8.40 | 2.00 | 10.40 |
| 10. | Govt. General Hospital, Kurnool | 13.75 | 2.00 | 15.75 |
| 11. | Gandhi Hospital, Secunderabad | ** | 18.00 | 18.00 |
| | | 107.00 | 58.00 | 165.00 |

** Since it is newly constructed hospital, there is no provision for civil works, however an amount of 18.00 crores is provided towards Equipment and Facilities.

---

c) Yes, sir. C.T. Scan equipment is available in all the Teaching Hospitals in the State except Gandhi Hospital and SVRR Govt. General Hospital, Tirupathi. An order for C.T. Scan for SVRR Hospital, Tirupathi has already been placed. An order for a C.T. Scan for Gandhi Hospital is being placed shortly.

MRI Scan equipment is not available in any Govt. Teaching Hospital in the State. MRI Scan equipment will be provided in a phased manner.

డా. ఎన్. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, ఈ రోజు దాదాపు రూ.165 కోట్లతో సివిల్ వర్క్సుగానీ, ఇక్విప్‌మెంట్ గానీ, వివిధ భోధనా ఆశుపత్రులకి కేటాయించడం జరిగింది. వీరు ఏ ఏ సివిల్ వర్క్సు చేస్తున్నారు. మీరు అలకేషన్ ఇచ్చారు. మీరు గుర్తించారా? అది స్పష్టంగా సభ ముందు పెడతారా? ఏ aspect లో మీరు పరికరాలు సమకూరుస్తున్నారో చెప్పాలి. ఇప్పుడు చెప్పడానికి ఇబ్బంది ఉంటే, సమాచారాన్ని సభకు సమర్పిస్తే మేము వాటిని చూసుకోడానికి వీలు ఉంటుందని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో టీచింగ్ ఆసుపత్రుల్లో కార్డియాలజీ డిపార్ట్‌మెంట్ ఉన్నా పూర్తి స్థాయిలో ఇక్విప్‌మెంట్స్ లేవు. చిన్న పిల్లలు కార్డియాక్ సర్జరీ నిమిత్తం ఎక్కువగా ఖర్చు అవుతోంది. పేదలు ఆ సొమ్మును భరించడానికి కష్టమౌతోంది. వీరు గౌరవ శాసనసభ్యుల వద్దకు వచ్చి అడగడం జరుగుతోంది. హార్ట్ సర్జరీ అవసరం ఉంది కాబట్టి ముఖ్యమంత్రి గారి నిధి నుండి ఇవ్వమని అడుగుతున్నాము. వారి నిధి నుండి రూ.30, 40 వేలు ఇస్తున్నా అని సరిపోవడం లేదు. ఈ బోధనా ఆసుపత్రుల్లో ఈ ఇక్విప్‌మెంట్‌ని సమకూరిస్తే, కార్డియాక్ సర్జరీ చేయడానికి వీలు ఉంటుందని మనవి చేస్తున్నాను.

ఉ. 10.40

అదే విధంగా గతంలో నాకు ఉన్న అనుభవంతో చెబుతున్నాను, ఈ రోజు టీచింగ్ హాస్పటల్స్‌లో ఎక్స్‌రే మిషన్లు ఉన్నాయి. 10 మిషన్లు ఉంటే అందులో 9 రిపేర్‌లో ఉంటాయి.

అధ్యక్షా, మీరు హడ్కో లోను తీసుకున్నా, ఏది తీసుకున్నా ఓల్డు మెషినరీ, ఎక్విప్‌మెంట్ ఏదయితే ఉందో దానికి యాన్యువల్ మెయిన్టెనెన్సుకు కాంట్రాక్టు ఏమైనా ఏర్పాటు చేసుకుంటున్నారా? అందుకు గాను ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ రోజు ఉస్మానియా జనరలు హాస్పిటల్ 125 సంవత్సరాల చరిత్ర గలిగిన హాస్పటల్. ఒక కాలంలో గుల్బర్గా, బీదర్, కర్ణాటక, మహారాష్ట్రల నుండి పేషెంట్సును ఎట్రాక్ట్ చేసిన హాస్పటల్ ఇది. ఒకప్పుడు, మేము చదువుకున్న రోజులలో కూడా గవర్నర్సు, ముఖ్యమంత్రులకు జబ్బు చేసినా వారంతా ఈ ఉస్మానియా హాస్పటల్‌లో అడ్మిట్ అయి వైద్యం చేయించుకున్న పరిస్థితి ఉండేది. ఆ రోజు మేము చదువుకున్న రోజులలో కూడా ఏ మంత్రి అయినా సిక్ అయి ఇక్కడకు వచ్చి, ఉస్మానియా హాస్పటల్‌లో అడ్మిటై వైద్యం చేయించుకున్న రోజులను మీ దృష్టికి తెస్తున్నాను. గాంధీ, ఉస్మానియా హాస్పటల్సు రెండూ సిటీ హెడ్ ఇక్వార్టర్సులో ఉన్న ప్రైమ్ హాస్పటల్సు. ఉస్మానియా హాస్పటల్ 125 సంవత్సరాల హెరిటేజ్ బిల్డింగ్. మా మిత్రుడు గోవిందరావు అమెరికాలో ఉంటాడు. నేను అమెరికా వెళ్లినప్పుడు అతనిని కలవడం జరిగింది. అప్పుడు ఆయన మన ఓల్డు స్టూడెంట్స్ అక్కడ చదువుకున్నవారం ఆ హాస్పటల్‌కు ఏమైనా చేద్దామని అనుకున్నాము. వారు రూ. 18 లక్షలు ఖర్చు పెట్టి ఎమ్ఎమ్ –4 ను రెనోవేట్ చేయడం జరిగింది. ఈ రోజు మీరు ఇచ్చిన డబ్బు ఒక ఉస్మానియా హాస్పటల్ నిమిత్తం రూ. 3.55 కోట్లు . అది పాత బిల్డింగ్. 125 సంవత్సరాల చరిత్ర ఉన్న భవనమని మంత్రి గారి దృష్టికి మొన్నకూడా నేను తేవడం జరిగింది. ఆ భవనాన్ని రెనువేట్ చేయవలసిన అవసరం ఉంది. ఆ బిల్డింగ్ డిలాపిడేషన్ కండిషన్‌లో బాత్‌రూమ్స్ , తదితర రూములు ఉన్నాయి. ఆ విధంగా ఉండటం మూలంగా, రూములు పాడైన కారణంగా ఆ హాస్పటల్‌లో చేరిన రోగులు దుర్భరమైన ఇబ్బందులు పడుతున్నారు. ఎందుకంటే , ఉస్మానియా హాస్పటల్ భవనం 125 సంవత్సరాల పాతది. దానికి సంవత్సరానికి దాదాపు మెయిన్టెనెన్సు చేసేందుకుగాను రూ. 2 కోట్లు అవసరం ఉంటుంది. ప్రతి ఒక్క వార్డునూ రెనువేట్ చేయాలంటే మీరు కేటాయించిన రూ. 3.55 కోట్లు సరిపోదు.

అలాగే మన రాష్ట్రంలో 3 ప్లేసెస్‌లో క్యాథ్ ల్యాబ్స్ ఉన్నాయి. ఒకటి ఉస్మానియా హాస్పటల్, మరొకటి గాంధీ హాస్పటల్, మరొకటి వైజాగ్ హాస్పటల్. అవన్నీ ఈ రోజు పని చేయడం లేదు. వాటన్నిటినీ బాగుచేయవలసిన అవసం ఉంది. మరి దానికి ప్రభుత్వం ఎంత డబ్బు ఖర్చు చేయబోతున్నది? లేకపోతే దానికి ఏదైనా ఇంకా అదనంగా డబ్బు సమకూరుస్తున్నారా? కొత్త ల్యాబ్స్ ఏర్పాటు చేస్తారా?

రాష్ట్రంలో, ఉస్మానియా హాస్పటల్‌లో సి.టి. స్కాన్ వచ్చిన తర్వాత ప్రెయివేటు హాస్పటల్స్‌లో వారికి ఎక్కువ కేసులు పోవడం లేదు. దానితో వారు వచ్చిన పేషెంట్సు నుండి తీసుకునే ఛార్జీలు తగ్గించడం జరుగుతోంది. సి.టి స్కాన్ మెషిను ఉస్మానియా, ఎమ్ఎమ్‌జి క్యాన్సర్ హాస్పటల్స్‌లో రావడంతో ప్రయివేటు హాస్పటల్సు వారు తాము వసూలు చేసే చార్జెస్‌ను తగ్గించడం జరిగింది. ఎమ్.ఆర్.ఐ ఇన్‌స్టిట్యూషన్సులో రాష్ట్ర వ్యాప్తంగా , ఉస్మానియా, గాంధీ హాస్పటల్సులో కూడా వీటిని ఏర్పాటు చేయాలని మనం అనుకున్నాము. ఉస్మానియా, గాంధీ, గుంటూరు, వైజాగ్, కర్నూలు, వరంగల్‌లలో ఉన్న హాస్పటల్స్‌లో ఈ ఆరింటిలో ఎమ్మారై పెట్టాలని మీటింగులో సమీక్షించి వాటిని పెట్టాలని మంత్రి గారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానిని ఎప్పటిలోగా సమకూరుస్తారో చెప్పవలసిందిగా మంత్రి గారిని అడుగుతున్నాను.

ఆప్తల్మాలజీలో లేటెస్ట్ టెక్నాలజీ ఉంది. ఎక్విప్‌మెంట్ చాలా కాస్ట్ కలిగింది ఉంది. మన వద్ద ఎక్విప్‌మెంట్ లేకపోవడంతో పేద పేషెంట్సు ప్రెయివేటు హాస్పటల్సుకు పోతున్నారు. వారు ఆ విధంగా ప్రెయివేటు హాస్పటల్సులో వైద్యం చేయించుకుని చాలా నష్టపోతున్నారు. సరోజినీ దేవి ఐ హాస్పటల్, రాష్ట్రంలో ఇతర ఐ హాస్పటల్సులో అలాగే కర్నూలులో కార్డియాలజీ యూనిట్ పెట్టారు. దానిలో ఫుల్ ఎక్విప్‌మెంట్ లేదు. అదే విధంగా ఆప్తల్మాలజీ హాస్పటల్సులో కూడా లేటెస్ట్

ఎక్విప్‌మెంట్, మెషినరీ లేదు. ఆ విధంగా వసతులు కల్పిస్తారా? లేటెస్ట్ లేజర్ ట్రీట్‌మెంటుకు సరిపడా ఎక్విప్‌మెంట్ ఎప్పటిలోగా సమకూరుస్తారని మంత్రి గారిని అడుగుతున్నాను.

అలాగే ఉస్మానియా హాస్పటల్‌లో 30, 40 సంవత్సరాల క్రితం నుండి వాడబడుతున్న ట్రాలీలు, అంటే మేము చదువుకున్నప్పటివే ఇంకా వాడుతున్నారు. వాటికి వీల్స్ ఉండేవి కొన్ని , వీల్సు లేనివి కొన్ని ఉన్నాయి. ఇంకా ఇప్పటికీ వాటినే వాడుతున్నారు. కాబట్టి అక్కడ మంచి ఎక్విప్‌మెంట్ సమకూర్చవలసిందిగా , సౌకర్యాలు కల్పించవలసిందిగా , చర్యలు తీసుకోవలసిందిగా మంత్రి గారికి మనవి చేస్తున్నాను. దానికి సంబంధించిన సమాధానాన్ని వారి నుండి కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : గౌరవనీయులు జనార్దన రెడ్డి గారు చాలా వివరాలు అడిగారు. యాక్చువల్‌గా ఆ హాస్పటల్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని చేసినది. ఆ డీటెయిల్సు ఈ రోజు నా దగ్గర లేవు. మీకు వాటిని ఇవ్వడానికి, దానిని గురించి చెప్పడానికి నాకెలాంటి హెజిటేషన్ లేదు. సివిల్ వర్క్సుకి ప్రపోజ్ చేస్తున్నాము. వారడిగిన విధంగా ఎక్విప్‌మెంట్‌లో ఏమి మార్పు చేయాలనుకుంటున్నారో ఆ వివరాలు లిఖిత పూర్వకంగా మీకు అందజేస్తాను. అందులో మీకు ఎటువంటి సందేహం అక్కరలేదు.

ఒకటి, గవర్నమెంట్ జనరల్ హాస్పటల్సులో ఇబ్బందులు ఉన్నాయి. వాటిని మెరుగు పరచాలనే ఉద్దేశ్యంతోనే మేము బడ్జెటు ప్రొవిజను పెట్టడం జరిగింది. గోవిందరావు లాంటి కొందరు ఫిలాంత్రఫిస్ట్సు గుంటూరు కాలేజీలో చదువుకుని ఇప్పుడు విదేశాలలో స్థిరపడిన వారు ఇక్కడ గుంటూరుకు వచ్చి వైద్య కళాశాలలో ఒక మంచి భవనాన్ని నిర్మాణం చేయించడం జరిగింది. వైజాగులో కూడా ఆ విధంగా చేయించేందుకు తయారుగా ఉన్న వారు కొందరు ఉన్నారు. పెద్దలు జనార్దన రెడ్డి గారి స్నేహితులు , చాలా మంది వారితో చదువుకున్న వారు విదేశాలకు వెళ్లిన వారున్నారు. అలాంటి వారని కొందరిని వారు అమెరికా వెళ్లినప్పుడు కలిసి మనం అందరం కలసి దేశానికి ఏదైనా చేద్దామని మాట్లాడుకుందామని వారు చెప్పారు. సహాయం చేస్తామన్న వారి ఇనీసియేషను తీసుకుని, అలాంటి తోడ్పాటు వస్తే దానిని కూడా తీసుకుని, మెరుగు పరచడానికి అవకాశం ఉంటుంది. దీనిలో గవర్నమెంటు ఇప్పటి వరకు ఒకటి ఆలోచిస్తున్నది. మనకు ఎమ్మారై స్కాన్సు లేవు. మొన్న నేను ప్రతిపక్ష నాయకుల ప్రతినిధులను పిలిచి మాట్లాడటం జరిగింది. అందులో జనార్దన రెడ్డి గారున్నారు. మొట్టమొదటి ఫేజు ఉస్మానియాలో , గాంధీలో, వైజాగ్, కర్నూలు, వరంగల్, గుంటూరు మొత్తం అన్ని టీచింగు హాస్పిటల్సుకు కావలసిన ఎమ్మారై కాస్ట్ ఎక్కువది కాబట్టి, 6 చోట్ల దీనిని తెప్పించడానికి ప్రయత్నం చేస్తున్నాము. దీనిలో కూడా ఒక విషయం అనుకున్నాము. గాంధీ, ఉస్మానియా క్యాపిటల్ సిటీలో ఉన్నాయి. పెద్ద విశిష్టత కలిగిన హాస్పిటల్సు ఆ రెండూ. వాటిలో ప్రభుత్వం ఎమ్మారై స్కాన్సును పెట్టి మిగిలిన నాలుగు చోట్ల కొత్త ప్రయోగం చేద్దాము అని. అది వెస్టు బెంగాల్‌లో అమలులో ఉన్నటువంటి విధంగా ఇక్కడ కూడా చేద్దామని అనుకున్నాము. వెస్టుబెంగాల్‌లో ఉన్న ప్రయోగం ఏమిటంటే, హైకాస్టు మెటీరియల్ ఎక్విప్‌మెంటు కొరకు ప్రైవేటు పార్టీని, అంటే మాన్యుఫేక్చరర్‌ని గాని, మధ్యలో ఒక మిడిల్ మ్యాన్‌ని గాని, అతడు ఇక్కడ ఇన్‌స్టాల్ చేసే అర్హత కలిగిన పేద వారికి ఎవరికైతే వైద్యం చేస్తున్నామో వారికి పెర్ హెడ్ ఇంత అని ఇస్తున్నాము.

మేమిపుడు ఆలోచిస్తున్నది, ఈనాడు ఉచితమైన వైద్య సదుపాయాలు పొందుతున్నవారికి కూడా వారి పైన ఏ ఒక్క పైసా భారం పడకుండా ఈ మెషిన్‌ను ఇన్‌స్టాల్ చేసి, వారితో ఒప్పందం చేసుకుందామా లేదా ఏదైనా ఇవ్వవలసి వస్తే, వెస్టు బెంగాల్‌లో చేస్తున్న విధంగా పెర్ హెడ్ పిపిఎల్ ఫ్యామిలీస్ కింద ఉన్న వారికి ఉచితంగా చేయాలి. కాని ప్రభుత్వం మీకు వైద్యం ఇస్తుంది, మిగిలినది మీరు ఎఫర్టబుల్‌గా బజారులో ఛార్జీల కంటే తక్కువగా కన్సిడరబుల్‌గా కొంత లో ఛార్జీలు పెట్టి చేసుకుంటామని చెపితే బాగుంటుందని సూచించాలని అనుకుంటున్నాము. ఇవన్నీ కూడా నిన్న కాక మొన్న చాలా డిస్కషను చేశాము. ఇవి ఎప్పటిలోగా అవుతాయి అన్నది నేను వెంటనే సమాధానం చెప్పడం కష్టం. దయచేసి, మీ అందరి సహకారం

అడుగడుగునా తీసుకోడానికి నేను తయారుగా ఉన్నాను. మీరు కూడా చాలా కాలం వైద్య ఆరోగ్య శాఖలో చేశారు. మీ శక్తి కొలదీ ప్రయత్నం చేశారు. నేను చేయలేదు అనడం లేదు. ఇందులో డిఫరెన్సెస్ ఉన్నాయి. అంతేకాకుండా మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గాని, డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గాని, వారి నియమనిబంధనలకు అనుగుణంగా వాళ్ల గైడ్‌లైన్సు ప్రకారం చాలా హాస్పిటల్సులో ఎక్విప్‌మెంటు లేని మాట వాస్తవం. వారు గట్టి చర్యలు తీసుకుంటే, ఈ డబ్బు ఆ హాస్పిటల్సుకు డీయుటిలైజ్ అయ్యే ప్రమాదం ఉంది. ఆ ప్రమాదాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని జనవరిలో మెడికల్ అండ్ హెల్తు డిపార్టుమెంటు ప్రయత్నం ప్రారంభించి ..... హడ్కో లోన్ మొన్న ఏప్రిల్‌లో శాంక్షను అయింది. దానిని ఈ పద్ధతిలో మార్పు చేసి, శాటిస్‌ఫై అయితే ఎంతో కొంత అక్కడ నుంచి ఇక్కడ నుంచి ఒక కోటి రూపాయలు అవసరమైతే పెంచడానికి కూడా మేము మార్గం ఆలోచన చేస్తున్నాము. రూ.165 కోట్లు రుణం శాంక్షను అయింది. ఇది కాకుండా మరల వారితో కూర్చుని మాట్లాడాలి. ఇంకా 25 కోట్లో 30 కోట్లో అవసరం అవుతుందని, లేదా 40 కోట్లు అవసరం అవుతుందని అంటున్నారు. అవసరమైతే మరొక ఫైనాన్షియల్ ఏజెన్సీ ద్వారా మాట్లాడి ఋణ సదుపాయం పొందడానికి ప్రయత్నం చేస్తున్నాము.

ప్రభుత్వ ఆలోచన ఇప్పుడు పేద వారికి ఉచితంగా వైద్యం ఇవ్వడంలో ఎలాంటి మార్పు లేకుండా వారికి మెరుగైన సౌకర్యాలు కొనసాగేలా చేస్తాము. అలాగే కొంచెం సంపన్నత కలిగిన శక్తి ఉన్నటువంటి బయట వేల వేల రూపాయలు ఖర్చు చేయడానికి సిద్ధమైనటువంటి వారు ఆ ఫీజుల కంటే మన హాస్పిటల్సులో అవైలబుల్ అయినదాని కంటే, తక్కువకు కన్సిడరబుల్‌గా తక్కువ ఖర్చుతో వైద్యం చేయించుకోడానికి వచ్చే వారున్నారు.

ఉ.10.50

నిన్న మొన్న కూడా ఒక సందర్భంలో చెప్పాను. వైద్య ఆరోగ్య రంగంలో కొన్ని మార్పులు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నాను. మార్పులు తెచ్చేసందర్భంలో ప్రతిపక్షపార్టీ వారిని డాక్టర్సుగా ఉన్నటువంటి వారితో తరచూ మాట్లాడుతున్నాను. ఎన్ని సార్లు అవసరం అయితే అన్నీ సార్లు కూడా వారితో మాట్లాడడానికి వారి సలహాలు తీసుకొని, ఆ సలహాలు మా ఆలోచనలకు జోడించి మెరుగైన పరిస్థితి కల్పించేదానికి ప్రయత్నం చేస్తాను.

డా.ఎన్.జనార్ధనరెడ్డి: అధ్యక్షా, ఉస్మానియా జనరల్ హాస్పటల్‌కి ప్రతి సంవత్సరం 2 కోట్ల రూపాయలు మెయిన్‌టెనెన్సు వున్నది. అడిషనల్‌గా ఇప్పుడు 3.5 కోట్ల రూపాయలు ఇచ్చినారు. మొన్న ఉస్మానియా ఆసుపత్రిలో ఎంఎం 4 ఇనాగురేట్ చేశారు. పేషెంట్సు ఉండేదుకు దుర్భరమైన పరిస్థితులు ఉన్నాయి. దానిని రెనివేటు చేసేందుకు మీరు ఏమైనా చర్యలు చేపడతారా? ఆప్తాలమాలజీలో లేటెస్టు ఎక్విప్‌మెంటు లేకపోవడంవలన చాలా మంది పూర్ పేషెంట్సుకు సరైన వైద్యం దొరకడం లేదు. వాటిని మీరు సమకూరుస్తారా అని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, రెండూ మంచి సూచనలు, రెండింటి గురించి పాజిటివ్‌గా ఆలోచించి చర్య తీసుకుంటాము.

శ్రీ ఎం .అబ్దుల్‌గపూర్: అధ్యక్షా, మంత్రిగారు వివరంగా చెప్పారు. ఎంతో దుర్భరమైన పరిస్థితి వున్నది . జనరల్ ఆసుపత్రిలో ప్రస్తుతం మూడు వెంటిలేటర్సు మాత్రమే ఉండడంవలన అత్యవసర పరిస్థితిలలో ప్రాణలను కాపాడడానికి ఇబ్బంది ఏర్పడుతుంది కాబట్టి అదనంగా వెంటిలేటర్సు మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. పెద్ద ఖరీదు కాదు, ఇటువంటి ఎక్విప్‌మెంటు విషయంలో జనరల్ ఆసుపత్రిలో సరిచేయవలసిన అవసరం వున్నది. ప్రాంతాల వారిగా చూసినప్పుడు మాది రాయలసీమ ప్రాంతం, వెనుకబడిన ప్రాంతం . ఆ హాస్పటల్‌కు సఫిషియంట్‌గా ఫండ్సు ఇవ్వకపోతే హాస్పటల్ డెవలప్ కాదు. ఎందుకంటే ఫిలాంతర్‌ఫిష్టులేడు అక్కడ పెట్టి డెవలప్ చేసే వాళ్లు కూడా లేరు. కాబట్టి కర్నూలుకు ఆ రకమైన ప్రయారిటి ఇవ్వాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు చూశారు. మా దగ్గర నర్సింగ్ హాస్టల్స్ ఉన్నాయి. కాలేజీలోనే, జనరల్ నర్సింగ్,

బిఎస్‌సి నర్సింగ్, చదువశకుసే వారు అందరు వరండాలో చదువుకుంటున్నారు. హాస్టల్‌పైన రేకులు ఉన్నాయి, ఆ రేకులు అన్ని పగిలిపోయాయి. వర్షం పడితే కాలేజి ఉండదు. ఆ రకమైన దుస్థితి వున్నది. హడ్కోలోను వస్తుంది కాబట్టి నర్సింగ్ కాలేజీకి మొదట డబ్బు ఇస్తామని శాంక్షన్ చేశారు. ఇప్పుడు క్యాన్సిల్ చేశారు. ఓపి బ్లాక్ మొదట శాంక్షన్ చేశారు. తరువాత మళ్లీ దానిని తగ్గించివేశారు. దీనివల్ల ఓపి బ్లాక్ ప్లాన్ లేకపోతే ఎంసిఐ వాళ్లు వచ్చి కామెంటు చేశారు. ఎంసిఐ వాల్లు ఒప్పుకోవడం లేదు. కాబట్టి ఓపి బ్లాక్‌కు సంబంధించి మీరు మొదట శాంక్షన్ చేసిన దానిని రెస్టోర్ చేస్తారా, లేదా? గౌరవ ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు ప్రజలందరు వినతి పత్రం ఇచ్చారు. ఎంఆర్ఐ, క్యాత్‌ల్యాబ్ ఈ రెండు మాత్రం మా ఆసుపత్రికి కావాలి, చాలా వెనుకబడిన ప్రాంతం . ఎంఆర్ఐకి సంబంధించి కర్నూల్ కూడా ఒక మెలిక పెడుతున్నారు. పశ్చిమ బెంగాల్ తరహా విధానం కర్నూలు, గుంటూరులో పెడతామన్నారు. గాంధీ, ఉస్మానియాలో మాత్రం ప్రభుత్వం నేరుగా పెట్టి మిగతా చోట్ల ఇట్లా ఆలోచిస్తున్నట్లు నేను విన్నాను. వైజాగ్‌కు పోతే పొటన్షియాలిటి ఉంటుంది. ఈ వెనుకబడిన ప్రాంతాలలో ప్రభుత్వమే నేరుగా ఇన్‌స్టాల్‌చేయాలి. రాయలసీమకు సంబంధించి ఈ హాస్పటలే దిక్కు. మహబూబ్‌నగర్, ప్రకాశం జిల్లాల వాళ్లు వస్తున్నారు. ముఖ్యమంత్రిగారు నగరబాట కార్యక్రమానికి వచ్చినప్పుడు మేము అందరం కలసి రిక్వెస్టు చేశాము. అందుకు ముఖ్యమంత్రిగారు అంగీకరించారు. కాబట్టి ఎంఆర్ఐ, క్యాత్‌లాబ్ ఈ రెండు ఫెసిలిటీస్ కర్నూలుకు ఇస్తారా? లేదా? ఫిలాంత్రఫిప్పు, లేకుంటే ఎవరో ప్రయివేటు వాళ్లు ఇన్‌స్టాల్ చేసేది మాకు వద్దు. మీరు ఇంకా ఎక్కడైనా పెట్టుకోండి. పారిశుద్ధ్యం విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలి మాది 50 సంవత్సరాల బిల్డింగ్ అది ఇప్పుడు పాతపడిపోయినాయి. డ్రైనేజ్ సిస్టమ్ బాగాలేదు. పేషెంట్సు వుంటే తగినంత స్టాఫ్ లేరు. ఎంతమంది స్టాఫ్ ఉండాలో అంతమందిని మీరు పెట్టలేకపోతున్నారు, ఎట్లా చేస్తారు? ఔట్‌సైడ్ ఏజెన్సీ నుంచి తీసుకుంటారా? ఎట్లా బాగుచేస్తారు? దీని గురించి చెప్పమని కోరుతున్నాను.

డా.జి.కుతూహలమ్మ (వేపంజరి): అధ్యక్షా, మంత్రివర్యులు బోధనేతర హాస్పటల్సు గురించి అడిగారని చెబుతారేమో, అయినా కూడా వైద్యానికి సంబంధించినది కాబట్టి నేను అడక్క తప్పడం లేదు. టీచింగ్ హాస్పటల్సుకు సంబంధించి ఎంఆర్ఐ, సిటిస్కాన్ ఇంకా సూపర్‌స్పెషాలిటి పరికరాలు వైద్యులను ఇచ్చిన నియమిస్తారా? చర్య తీసుకుంటాము హడ్కో నిధులు వచ్చినట్లు చెబుతున్నారు . బోధనేతర హాస్పటల్ గురించి నేను అడుగుతున్నాను. 2001 నుంచి 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడంలో కోటి రూపాయలు పెట్టి బిల్డింగ్ కట్టి నిరుపయోగంగా ఉన్నాయి వాటికి పరికరాలు సిబ్బందిని వేసి సూపర్‌స్పెషాలిటి టైపులు కాకపోయినా, మామూలుగా స్పెషల్ టైప్‌లో పిహెచ్‌సిలను గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వాటిని యాక్షన్‌లోకి తీసుకొని వస్తారా? లేదా? ఈ హడ్కో నిధులు వాటికి కూడా ఉపయోగిస్తున్నారా అని అడుగుతున్నాను.

శ్రీ కె.కళావెంకటరావు (ఉణుకూరు): అధ్యక్షా, విశాఖపట్టణంలో కెజిహెచ్‌కి సంబంధించి ఈ మధ్య గౌరవ ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు దానిని నిమ్స్ స్థాయి హాస్పటలుగా చేస్తామని చెప్పారు. రిఫరల్ హాస్పటల్‌గా చెస్తామని చెప్పారు. ఇది ఎప్పటిలోగా చేస్తారు? సభకు తెలియాలని కోరుతున్నాను. అట్లాగే కోస్తా ఆంధ్రా నుంచి హైద్రాబాదు రావాలంటే వెయ్యి కిలోమీటర్లు ప్రయాణం చేయాలి. పేద వారుఇక్కడకురావడం చాలా కష్టంగా వుంటుంది . కాబట్టి గుండెకు సంబంధించిన ఆపరేషన్సుకు సంబంధించిన ఎక్విప్‌మెంటుని త్వరలో విశాఖపట్టణంలో ఏర్పాటు చేస్తారా? తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అట్లాగే ఎంఆర్ఐకి సంబంధించి చెప్పినటువంటి విషయాలు కాకుండా ఎవరో వస్తారు పెడతారు అనేది కాకుండా ప్రయివేటు హాస్పటల్‌లో దొరికేటటువంటి అవకాశం వున్నది. ఇక్కడ పెడితే మాకు ఏమి అభ్యంతరం లేదు కాని వెయ్యి కిలో మీటర్ల దూరం నుంచి ఎంఆర్ఐ కోసం హైద్రాబాదు రావలసిన పరిస్థితి అక్కడ అటువంటి పేద ప్రజలకు వుంది కాబట్టి విశాఖపట్టణంలో ఉంచాలి కర్నూలు ఇలాంటి బాక్‌వర్డు ఏరియాస్‌లో ఎంఆర్ఐ వెంటనే పెట్టవలసిన అవసరం వున్నది. 6 పెడతామని మంత్రిగారు చెప్పారు. వెస్టు బెంగాల్ తరహాలో అంటున్నారు. పేద ప్రజలకు సంబంధించిన ఆరోగ్యానికి

సంబంధించిన 6 ఎంఆర్ఐ మిషన్సు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని మంత్రిగారు చెప్పారు. విశాఖపట్టణంలో తప్పకుండా పెట్టవలసిన పరిస్థితి వున్నది.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, గౌరవ సభ్యులు గపూర్‌గారు మూడు వెంటిలేటర్సు వుంటే మూడు పనిచేయడం లేదని చెప్పారు. అది వాస్తవం . ఒక్క వెంటిలేటరే కాదు, ఒకవైపు అందరు ప్రభుత్వమే పెట్టాలి ఇంకా ఎవరు పెట్టకూడదు అని వాదన చేస్తున్నారు. అది మంచి వాదనే కాని ప్రాక్టికల్‌గా కూడా ఆలోచించమని కోరుతున్నాను. మూడు వెంటిలేటర్సు వుంటే ఒక్కటి కూడా పనిచేయకపోతే బాగు చేయించే పరిస్థితి లేకుండా కొన్ని సంవత్సరాలుగా వుంటే సీరియస్‌గా ఆలోచించండి ముఖ్యమైన 4 వెంటిలేటర్సు కర్నూలులో త్వరలో సమకూర్చబోతున్నాము. మిగిలిని సౌకర్యాలు గురించి కూడా అదనంగా కల్పించే దానికి ప్రయత్నం చేద్దాము. కుతూహలమ్మగారు ఒక మాట చెప్పింది, మీరు బోధన హాస్పటల్సు గురించి ఆలోచిస్తున్నారు. నాన్ టీచింగ్ గురించి ప్రయిమరీ హెల్తు గురించి ఆలోచించడం లేదు. ఒక దృక్పథంతో చూసి మిగతా వారిని మర్చిపోవడం కాదు. నాబార్డు దగ్గర నుంచి ప్రయిమరీ హెల్త్ సెంటర్సు మండల స్థాయిలో వాటిని ఆధునీకరించి 100 కోట్ల రూపాయలు ప్రత్యేకమైన పథకం పెట్టుకున్నాము. ఏరియా జిల్లా ఆసుపత్రులు వాటిని కవర్ చేసే దానికి డిఎఫ్ఐడి దగ్గర నుంచి 850 కోట్ల రూపాయలు రుణం కాదు, మొత్తం గ్రాంటు అని మొన్న ముఖ్యమంత్రిగారు ఫైనల్ స్టేజిలోచిందంబరం గారితో మాట్లాడి, వారి అంగీకారము కూడా తీసుకురాగల్గాము. ఒక ఫేజ్ కాదు నాబార్డు దగ్గర నుంచి తచ్చేది తెస్తున్నాము, డిఎఫ్ఐడి దగ్గర నుంచి తెచ్చేది తెస్తున్నాము. హడ్కో దగ్గర నుంచి తెచ్చేది తెస్తున్నాము. వారు చెప్పిన అన్ని సలహాలు కూడా ప్రభుత్వం పెట్టాలని అంటున్నారు. నిన్న గాక మొన్న విన్నారు, పత్రికల్లో కూడా వచ్చింది . గాంధీ హాస్పటల్ నిర్మాణమై 2,3 సంవత్సరాలకంటే ఎక్కువ కాలేదు. 117 కోట్ల రూపాయల ఖర్చు తో అధునాతనమైన రీతిలో నిర్మాణం చేశాము. 10 లిఫ్టులు ఏర్పాటు చేస్తే లిఫ్టు మెయిన్‌టెనెన్సు గ్యారెంటీ పిరియడ్ అయిపోకుండానే 9 లిఫ్టులు పనిచేయకుండా పోయినాయి, గ్యారెంటీ పిరియడ్ ఉండగానే పట్టించుకున్నవారు లేరు.

(అంతరాయం)

నేను పరిస్థితిని వివరిస్తున్నాను తప్ప ఆ నిర్మాణం జరిగింది మీ కాలంలోనే, లిఫ్టు పనికి రాకుండా పోయింది మీ కాలంలోనే అని నేను చెప్పడం లేదు కదా? ఉన్న మాట అనలేదు కదా? ఎందుకు ఆదుర్దాపడతారు. ఖరీదు చేసింది ఎవరి కాలంలో రేటు రేపు తెచ్చిఇస్తాను జనార్దనరెడ్డిగారు కావాలంటే, మన ఇద్దరికీ వాద సంవాదాలు అక్కరలేదు. డైరక్టుగా మీ కాలంలో ఖరీదు చేసినా మీరు రెస్పాన్సుబుల్ అని కాని అలాగే నేను అని కాని వాదనకు వెళ్లడం లేదు. ఉన్న పరిస్థితిని వివరిస్తున్నాను. ముదినే పల్లిలో, 20 సంవత్సరాల నాడు ఎక్స్‌రేమిషన్ పెడితే 20 సంవత్సరాలుగా పనిచేయడం లేదు. ఇలాంటివి కోకొల్లలుగా సమాచారం వున్నది. హైకాస్టు ఎక్విప్‌మెంటులో క్యాత్‌ల్యాబ్ గాంధీ హాస్పటల్‌లో పనిచేయడం లేదు. ముఖ్యంగా క్యాత్‌ల్యాబ్ నేను 1993లో ఈ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు శాంక్షన్ చేయించాను అది పనిచేయడం లేదు.

ఉ.11.00

విశాఖపట్నంలో ఎమ్.ఆర్.ఐ. స్కాన్ ఉన్నది, అది పనిచేయటంలేదు. దానికి అతీగతీ లేకుండా ఉన్నది.

డా. ఎన్. జనార్దనరెడ్డి: విశాఖపట్నంలో ఎమ్.ఆర్.ఐ. లేదు, సి.టి. స్కాన్ ఉన్నది.

SRI K. ROSAIAH: I stand corrected. సి.టి. స్కాన్ పనిచేయటంలేదు. అదే ఒక ప్రైవేటు వ్యక్తికి ఇచ్చినట్లయితే అతనికి ఒక రెస్పాన్సిబులిటి ఉంటుంది. ఏదైనా పరికరం out of order అయితే 24 గంటలలో టైమ్ వేస్ట్ కాకుండా అతను అటెండ్ అవ్వటానికి అవకాశం ఉంటుంది. మనకు ఉన్న సిస్టమ్ ప్రకారం చూస్తే హాస్పటల్ సూపరింటెండెంట్ హయ్యర్ అథారిటీస్‌కు, వారు రీజినల్ డైరెక్టర్‌కు, వారు డి.ఎమ్.ఇ.కి, వారు హెల్త్ సెక్రటరీకి, అక్కడనుండి మంత్రిగారికి, మధ్యలో ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్

ఫైలు వెళ్లాలి. ఇవన్నీ అయ్యేప్పటికి అస్వస్థతతో ఉన్న వ్యక్తి చనిపోయే ఆస్కారం ఉన్నది. Let us be practical. దేశంలో, ప్రపంచంలో ఏమి జరుగుతుందో ఆలోచిద్దాము. ప్రత్యేకంగా గఫూర్‌గారికి మనవిచేస్తున్నాను. వెస్ట్‌బెంగాల్‌లలో ఫాలో అవుతున్న సిస్టమ్‌ను కూడా వద్దని అంటారని అనుకోలేదు. కర్నూలులో ఎవరు ఇన్‌స్టాల్ చేస్తారనేది కాదు, ఎఫెక్టివ్‌గా పనిచేయాలి. బి.పి.ఎల్.లో ఉన్న ఫ్యామిలీస్‌కు ఇచ్చే సౌకర్యంలో ఏమాత్రం మార్పులేకుండా, ఇబ్బందులులేకుండా పనిచేసే సిస్టమ్ ఆలోచిద్దాము.

శ్రీ ఇ. దయాకరరావు (వర్ధన్నపేట): వన్ మినిట్ సర్, వరంగల్‌లో ఉన్న వంద పడకల ఆసుపత్రిగురించి కూడా చెప్పమనండి సర్.

శ్రీ కె. రోశయ్య: మిత్రులు దయాకరరావుగారికి ఒక మనవి. నేను కూడా వస్తాను. మనం వెళ్లి చూద్దాము. ఏమి చేయాలో ఆలోచన చేద్దాము. సరిదిద్దాలని అంటున్నారు. ఇంకా ఏరకంగా చేయాలో, మెరుగుపరచటానికి ఏమిచేయాలో ఆలోచనచేద్దాము. పార్టీలకు అతీతంగా అందరం కలసి బాగుచేద్దామని తెలియచేస్తున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని): అధ్యక్షా, పాయింట్ ఆఫ్ సబ్‌మిషన్. మాకు ఈరోజు ఎజెండా సర్క్యులేట్ చేశారు. ఆ ఎజెండాలో ఈవినింగ్ సెషన్ ఉన్నట్లుగా లేదు. లాస్ట్ టైమ్ బి.ఎ.సి.లో నిన్న, ఈరోజు, రేపు కూడా ఈవినింగ్ సెషన్ పెట్టుకోవాలని ఉంది. ఏదైనా ఛేంజ్ అయితే ప్రతిపక్షాలకు ముందు చెప్పాలి. అట్లాకాకుండా బి.ఎ.సి.లో డిసైడ్ అయినది ఒకటి, ఎజెండాలో మరొకటి వస్తోంది. ఈవినింగ్ సెషన్ పెట్టుకోవచ్చు. బిల్స్ అన్నీ ఈవినింగ్ సెషన్‌లో తీసుకోవటానికి అపోజిషన్ కోఆపరేట్ చేస్తోంది. అటువంటి సందర్భాలలో ఎజెండా మార్చేప్పుడు అపోజిషన్‌ను కన్‌సల్ట్ చేయకుండా చేయటం అనేది మంచి సంప్రదాయం కాదు. మీరు చెప్పింది కాదని అనలేదు. బి.ఎ.సి.లో ఒప్పుకున్నాము. అయినప్పటికీ ఇటువంటి సాంప్రదాయం ప్రవేశపెట్టటం మంచిది కాదు.

మరొక విషయం ఏమంటే బి.జె.పి. రాష్ట్ర అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డిగారు చాలా స్వీపింగ్ రిమార్క్స్ పాస్ చేశారు. పార్లమెంట్‌లో ప్రశ్నలకు డబ్బు తీసుకుని వేస్తున్నారనే విషయం బయటకువచ్చింది. నిన్న టి.వి.లో చూశాను. రాష్ట్ర శాసనసభలో కూడా సభ్యులు డబ్బులు తీసుకుని ప్రశ్నలువేసే పరిస్థితి ఉందంటూ ఇంద్రసేనారెడ్డిగారు చాలా స్వీపింగ్ రిమార్క్స్ చేశారు. స్పెసిఫై చేస్తే ఫర్వాలేదు. సభ మొత్తంగురించి ఆవిధంగా మాట్లాడటం మంచి సాంప్రదాయం కాదు. ఇది చాలా సీరియస్ ఇష్యూ. దీనిని చాలా సీరియస్‌గా పరిగణనలోకి తీసుకోవాలి. నిజంగా ఏదైనా ఇన్ఫర్మేషన్ ఉంటే ఫలానా ఎక్స్, వై, జడ్ అని చెబితే ఫర్వాలేదు. పార్లమెంట్ పరువుపోయింది. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో కూడా ఇదే పరిస్థితి ఉన్నదన్నారు. దానివల్ల మన శాసనసభ పరువు కూడా పోతుంది. ఇటువంటి రిమార్క్స్ మంచిది కాదు. ఆయనకు ఇన్ఫర్మేషన్ ఉంటే, ఫలానావారు చేస్తున్నారని చెబితే విచారించి వారిమీద చర్య తీసుకోవాలి. జనరల్ రిమార్క్స్ చేయటం మంచిది కాదు. దీనిపై మీరు చర్య తీసుకోవాలి.

ఉ. 11.10

MR. SPEAKER: You have raised two issues. క్రొత్త బిల్స్ ఇంట్రడ్యూస్ చేసినందున గౌరవసభ్యులకు ఎక్కువ సమయం ఇవ్వాలనే ఆలోచనతో ఈరోజు ఈవినింగ్ సెషన్ పెట్టలేదు. Secondly, you have just now brought to my notice about the sweeping remarks made by the Member of a political party. I would look into it.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, రామకృష్ణుడుగారు ప్రస్తావించినట్లుగా గౌరవ మిత్రులుచేసిన కామెంట్స్ అందరినీ బాధించే కామెంట్స్. ఇది బాధ్యత కలిగిన రాష్ట్ర నాయకులుగా ఉండినటువంటివారు చేయవలసిన ఆంధ్రప్రదేశ్ శాసనసభగురించి ఆవిధంగా కామెంట్‌చేయకుండా ఉండి ఉండవలసినది. ఒకప్పుడు వారు కూడా శాసనసభ్యులుగా ఉన్నారు. అది మర్చిపోయి మాట్లాడారో ఏమో నాకు తెలియదు, లేదంటే ఎటువంటి సంఘటనలు వారి దృష్టికి వచ్చి మాట్లాడారో ఏమో నాకు తెలియదు.

వాటిని అందరం తీవ్రంగా పరిగణిస్తున్నాము. అది మంచి పద్ధతి కాదు. లోక్‌సభలో జరిగితే మనకేమి సంబంధం అనే వాతావరణం లేదు. లోకసభ సభ్యుడైనా, రాజ్యసభ సభ్యుడైనా, శాసనసభ సభ్యుడైనా, శాసనమండలి సభ్యుడైనా కావచ్చును. అందరం ప్రజాప్రతినిధులమే. ప్రజాప్రతినిధుల ప్రవర్తనపై నిన్న వెలుగులోకి వచ్చిన సంఘటన చాలా బాధాకరమైనది, జుగుప్సను కలిగిస్తున్నది. మనల్ని ఎన్నుకున్న ప్రజానీకం మనం ఎన్నుకున్నవాడు ఇటువంటివాడా అని బాధపడే పరిస్థితి వస్తోంది. ఇటువంటి రిమార్క్స్ తమరు కూడా పరిగణనలోకి తీసుకోవాలి. రెండవ విషయం ఏమంటే శాసనసభ సాయంత్ర సమావేశం ఈరోజు పెట్టకపోవటం వెనుక ఏ ఉద్దేశ్యం లేదు. రేపు తీసుకుంటాము. రేపు కూడా బిజినెస్ మిగిలి ఉంటే ఎల్లుండి ఈవినింగ్ కూర్చుని మీ అనుమతితో బిజినెస్ పూర్తిచేసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, పెద్దలు రామకృష్ణుడుగారు చెప్పిన అంశం ముఖ్యమైనది. టి.వి.లో ఆ ఇన్ఫర్మేషన్ చూడగానే చాలా బాధనిపించింది. వారు ఒక జాతీయపార్టీకి రాష్ట్ర స్థాయిలో నాయకత్వం వహిస్తున్నారు. సగంకంటే ఎక్కువమంది అదే పువ్వు రొంపిలో పొర్లాడినట్లు క్లిప్పింగ్స్‌లో చూపించారు. అది వాస్తవమా, కాదా అనేది వెలుగులోకి వస్తుంది. శాసనసభలో కూడా ఆ కార్యక్రమం జరుగుతుందంటే మనకు అవమానకరం. ప్రజాస్వామ్యాన్ని వంచించటం అంటే అది చట్టసభలకే అవమానకరం. వారు మరచిపోయారు. వారు ఎమ్.పి.గా ఓడిపోయారు. రెండుసార్లు ఎమ్.ఎల్.గా. ఎన్నికయ్యారు. సీనియర్ మెంబర్. అటువంటి సీనియర్ మెంబర్ పార్టీని ఎట్లా బలోపేతం చేసుకోవాలో చూసుకోవాలి తప్ప దానికి బదులు మంది అందరికీ ఏదో అంటగడదామనే దురభిప్రాయం రావటం అత్యంత బాధాకరం. ఇది సీరియస్‌గా తీసుకోండి. ఇప్పటికే రెండు, మూడు రోజులు ప్రజా సమస్యలపై నష్టం జరిగింది. తమరిద్వారా ఓపెన్‌గా అప్పీల్ చేస్తున్నాను. రెండు రోజులు సమావేశాలను పొడిగించటంవలన ప్రజా సమస్యలను చర్చించటానికి వీలుంటుంది.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, పెద్దలు రామకృష్ణుడుగారు సభలో ప్రస్తావించిన అంశం, బి.జె.పి. పార్టీ రాష్ట్ర నాయకుడుగా ఉండి గతంలో శాసనసభ్యునిగా ఉన్నటువంటి ఒక వ్యక్తి టి.వి.లో చేసిన ఆరోపణ మనసులను బాధించింది. శాసనసభ్యులందరనూ ఒకే గాటన కట్టటం సరైనది కాదు. పార్లమెంట్‌లో జరిగిన దాంట్లో ఎక్కువమంది బి.జె.పి.కి చెందినవారే ఉండటం పత్రికల్లో చూశాము. శాసనసభను ఉద్దేశించి ఇటువంటి ఆరోపణలు చేయటాన్ని మీరు తీవ్రంగా తీసుకోవాలి. ఎజెండా విషయానికి వస్తే శుక్రవారం ఈవినింగ్ సెషన్ పెడతామని అంటున్నారు. శుక్రవారం ఈవినింగ్ సెషన్ పెట్టటం చాలా అన్యాయం. మీరు ఆలోచించండి. శుక్రవారం పెట్టవద్దు. అవసరమైతే సోమ, మంగళవారాలలో పెట్టండి. లేదంటే మరో రెండు రోజులు ఎక్స్‌టెండ్‌చేయటానికి ఆలోచిస్తే మంచిదని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

డా. జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్): అధ్యక్షా, పార్లమెంట్ సభ్యులు కొంతమందిని మీడియా సాక్ష్యాధారాలతోసహా దోషులుగా బహిర్గతం చేయటం జరిగింది. బి.జె.పి. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ మన రాష్ట్రంలో కూడా ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయంటూ పత్రికలద్వారా, మీడియాద్వారా శాసనసభను బద్నాంచేస్తున్నారు. ఒకవేళ ఏవిధంగా అయితే పార్లమెంట్ సభ్యులను సాక్ష్యాధారాలతో సహా పట్టుకున్నారో ఆవిధమైన సాక్ష్యాధారాలు వీరివద్ద కూడా ఏమైనా ఉన్నాయా? ఆవిధంగా ఉన్నట్లయితే ఆ సాక్ష్యాధారాలను ఈ శాసనసభకు బహిర్గతం చేయాలి. వారు చూశారా, ఎప్పుడు చూశారనేది బహిర్గతం చేయాలి. స్పీకర్‌గారు దీనిపై చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Speaker sir, just now Ramakrishnudu saheb raised about the statement made by the B.J.P. State President that appeared in today's newspaper. He had been a legislator for twice and he spoke like this. It is very sad. Probably, it is because that he is missing Assembly and probably it is because that the people have not elected him, he is simply making allegations on the State Legislative Assembly and on the Members. It is a very serious issue and I

request that a serious note should be taken about this. If he has some information, he should come out openly. All the political parties have condemned about what had happened in parliament and no political party is entertaining any such parliamentarian. The political parties have already suspended the Members who indulged in such activities. If he has any substance or information about the State Legislative Assembly, he should come out openly and make it clear as to whom he is targeting. Since it is a very serious allegation, a serious note should be taken about this statement.

శ్రీ జి. కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, నేను ఈ రోజు పత్రికలు చూసిన తరువాత వారిని అడిగాను. వారు చాలా క్లియర్‌గా చెప్పారు. తాను ఈ సభను ఉద్దేశించి, ప్రస్తుతం నడుస్తున్న సభను ఉద్దేశించి ఏమి అనలేదు. దయచేసి ఆ టేప్స్ వినండని వారు చెప్పటం జరిగింది. గతంలో కొన్నిసార్లు కొంతమంది వ్యక్తులు ఆ రకంగా చేశారు తప్ప ప్రస్తుతం ఉన్న శాసనసభగురించిగాని, సభ్యుల గౌరవంగురించిగాని ఏమీ అనలేదు. పత్రికలు ఏమైనా రాంగ్‌గా క్వోట్‌చేస్తే దయచేసి టేప్స్ తెప్పించి చూడాలని మీదృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి (రామన్నపేట): అధ్యక్షా, ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన. ఇటువంటి స్వీపింగ్ రిమార్క్స్ బహుశా మన పార్లమెంటరీ చరిత్రలో చూసి ఉండరు. పార్లమెంట్‌లో చేశారన్నారు, బాగుంది. "పార్లమెంట్‌లోవలే డబ్బులు పుచ్చుకుని ప్రశ్నలు అడిగితే అసెంబ్లీలో బ్లాక్‌మెయిల్ చేసేందుకే ప్రశ్నలు అడిగే పద్ధతి ఉందని భారతీయ జనతాపార్టీకి చెందిన ఇంద్రసేనారెడ్డిగారు పేర్కొన్నారు." పాజిటివ్‌గా మాట్లాడుతూ ఉందని చెప్పారు, ఉండవచ్చని చెప్పలేదు. " నేను మూడుసార్లు ఎమ్.ఎల్.ఎ.గా ఉన్నాను. అప్పట్లో కొంతమంది సభ్యులు ప్రశ్నలు అడిగేవారు. తరువాత ఆ ప్రశ్నలవల్ల ఇరుకునపడేవారితో బేరం కుదుర్చుకునేవారు." ఆయనకు తెలిసినట్లుగా అన్నారు, ఇదేదో విన్నట్లుగా అనలేదు. "ఈ పని కాగానే తను వేసిన ప్రశ్న సభలో రాకుండా వాయిదా వేయమని అడిగేవారు, లేదా సభకు గైర్హాజరవడంద్వారా ఆ ప్రశ్న ప్రస్తావనకు రాకుండా చూసేవారు." ఇంత అధ్వాన్నంగా మాట్లాడారు. మేము ఈ సభలో ఉండటానికి అగౌరవంగా ఫీల్ అవుతున్నాము. మీరు మా రక్షణకు రావాలి. సరైన చర్య తీసుకోవాలి.

ఉ.11.20

## జీరో అవర్

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు) : అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు ఎంతో ఆశించారు. రైతులకు మేలు జరుగుతుందని, రైతుల శ్రేయస్సుకు ఈ ప్రభుత్వం పాటుపడుతుందని ఆశించారు. నా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం దాదాపు రాష్ట్రంలో 2936 మంది రైతులు, 360 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ ఒక్క నెలలోనే అంటే డిసెంబర్ నెల 13 వ తారీఖు వరకు రాష్ట్రంలో దాదాపు 33మంది రైతులు గాని, చేనేత కార్మికులు గాని ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితిని ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాను. ఈరోజు రైతులే కాదు, గొర్రెల కాపరులు కూడా వారికి జరిగిన తీవ్ర నష్టం విషయంలో ప్రభుత్వ నిర్లిప్త వైఖరి వల్ల ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులున్నాయనే దాన్ని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాలి. ఇక్కడున్న మనందరి హృదయాలను కలచివేసే సంఘటనలు కొన్ని పేపర్లలో వచ్చాయి. 'కన్న కొడుకును అమ్ముకున్నా తీరని రుణం' – మెదక్‌లో ఒక రైతు అప్పు చేస్తే, అప్పు తీరకపోతే పది నెలల పసికందును రూ. 5 వేల రూపాయలకు అమ్ముకున్నా అప్పు నుంచి బయటపడని పరిస్థితుల్లో చివరికి ఆ రైతు కూడా ఆత్మహత్య చేసుకున్నారు. అదే విధంగా కర్నూలు జిల్లాలో మంగళి గ్రామానికి చెందిన గురుకొండ గౌడు అనే పేద రైతు వేరుశనగ వేస్తే, నష్టం వస్తే తన ఇద్దరు కొడుకులను, తొమ్మిదవ తరగతి చదువుతున్న పెద్ద కొడుకును, ఆరో తరగతి చదువుతున్న రెండో కొడుకును స్కూలు మాన్పించి వారినే కాడెద్దులుగా కట్టి పొలం దున్నుతున్న పరిస్థితిని మనం చూశాం . ఈ పరిస్థితులను మనమందరమే కాదు, ప్రభుత్వం కూడా ఆలోచించవలసిన అవసరం ఎంతైనా వుంది. ప్రభుత్వం హెల్ప్ లైన్ పెట్టింది. ఎవరైతే ఇటువంటి బాధిత రైతులుంటారో వారిని ఆదుకుని చర్యలు

తీసుకునే విధంగా ప్రభుత్వం హెల్ప్ లైను ఏర్పాటు చేస్తే అది హెల్ప్‌లెస్‌గా మారిపోయిన పరిస్థితులున్నాయి. ఇంకొక ప్రధానమైన అంశం ఏమంటే రాష్ట్రంలో జరుగుతున్న రైతులు మరియు చేనేత కార్మికుల ఆత్మహత్యల మీద విచారణ చేయడానికి ప్రభుత్వం రామచెన్నారెడ్డిగారి నేతృత్వంలో ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. సార్, ఇప్పుడు అసెంబ్లీ జరుగుతోంది, ఇది హౌస్‌కు సంబంధించిన విషయం, ప్రివిలేజెస్‌కు సంబంధించిన విషయం .

మిస్టర్ స్పీకర్ : జీరో అవర్‌లో ఒకటి రెండు నిముషాలు మాత్రమే మాట్లాడాలి. Only one important issue has to be raised in Zero Hour. పది ఇష్యూలుంటే ఏ మినిస్టర్ నోటు చేసుకోవాలి. ఒక ఇష్యూ కు ఒక నిముషం ఉంటుంది జీరో అవర్‌లో . చాలా ఇష్యూలుంటే you come under different Rule.

శ్రీ డి. నరేంద్రకుమార్ : అధ్యక్షా, ఆ రిపోర్టుల అంశాల జోలికి నేను పోవడం లేదు . రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు, చేనేత కార్మికుల ఆత్మహత్యల మీద ప్రభుత్వం రామచెన్నారెడ్డిగారి నేతృత్వంలో ఒక కమిషన్‌ను వేసింది. ఇక్కడ హౌస్ నడుస్తోంది, ఆ రిపోర్టుల యొక్క సారాంశం పత్రికలలో ప్రముఖంగా వచ్చింది.........

(ఈ దశలో మైక్ కట్ అయింది. )

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం . జీరో అవర్‌లో సాంప్ర దాయం ఏమంటే ఏదో ఒక స్పెసిఫిక్ ఇష్యూ చెబితే దానికి సంబంధిత మంత్రి ఆన్సర్ ఇస్తారు. కాని వారు దాదాపు నాలుగైదు అంశాలు ప్రస్తావించారు. వాటిని పరిశీలించి సంబంధిత మంత్రులకు పంపిస్తాం .

(తమకు ఇంకా మాట్లాడడానికి సమయం ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ సభ్యులు కోరుతున్నారు)

మిస్టర్ స్పీకర్ : జీరో అవర్‌లో ఇంతకంటె ఎక్కువ సమయం రాదు. you have made your point. This is Zero Hour, let it go. జీరో అవర్‌లో రెండు నిముషాల కంటె ఎక్కువ ఇవ్వరు. One issue has to be raised in Zero Hour. రూలు ప్రకారం రావాలి. ప్రతి ఇష్యూను కంట్రోవర్సీ చేస్తే ఎలా? మీరందరూ సహకరిస్తేనే గదా Agenda can be completed. This is unfair. జీరో అవర్‌లో మొదట అవకాశం ఇస్తే ఈబాధ, ఇవ్వకపోతే ఇంకొక బాధ . What is this? We are bound by certain Rules and Regulations. You cannot dictate the Chair like this. మీరు ఒక ఇష్యూపై మాట్లాడారు, you cannot go on and on like this.

(ఈ దశలో తమకు మైకు ఇవ్వనందుకు నిరసన వ్యక్తం చేస్తూ తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుంచి నిష్క్రమించారు. )

జీరో అవర్‌లో మైకు ఇవ్వగానే కంట్రోవర్సీ చేస్తే ఎలా? జీరో అవర్ స్పెసిఫిక్‌గా ఉంటుంది. జీరో అవర్‌లో ఒకటి, రెండు నిముషాలు మాట్లాడతారు, దాన్ని సంబంధిత మంత్రి నోటు చేసుకుంటారు. This is a kind of misusing the opportunity given. ప్రతి దానికీ కంట్రోవర్సీ అంటే ఎలా? You have other options to raise the issues.

శ్రీ బి. నారాయణరావు పాటిల్ (ముథోల్) : అధ్యక్షా, ఇది గౌరవ హోం మంత్రిగారికి సంబంధించిన విషయం . ముఖ్య పట్టణమైన భైంసాలో ఒక ఫైర్ స్టేషన్ వుంది. భైంసా పట్టణం ఒక వ్యాపార కేంద్రం . ఈ ప్రాంతంలో పత్తి ఉత్పత్తి అధికంగా ఉంటుంది. పత్తికి సంబంధించి భైంసాలో పెద్ద పత్తి మార్కెటు ఒకటి వుంది. సంవత్సరానికి మార్కెటు కమిటీకి దాదాపు రూ. 2కోట్లు, సేల్స్ ట్యాక్స్ క్రింద ఎన్నో కోట్ల ఆదాయం రావడం జరుగుతోంది. 74 జిన్నింగ్ మిల్స్, 8 కాటన్ ప్రెస్సింగ్ మిల్స్, 25 ఆయిల్ మిల్స్ ఇక్కడ వున్నాయి. ప్రతి సంవత్సరం మార్కెటు యార్డులో, గ్రామీణ ప్రాంతాలలో యావరేజుగా వంద అగ్ని ప్రమా

దాలు జరిగి లక్షల ఆస్తికి నష్టం జరుగుతోంది. కాబట్టి భైంసాలో అగ్ని ప్రమాదాలను సత్వరమే నివారించడానికి ఫైర్ స్టేషన్‌లో అద నంగా వాటర్ ట్యాంకును మంజూరు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను, సంబంధిత మంత్రిగారికి పంపిస్తాం .

శ్రీ ఎం . ఎ. గఫూర్ : సార్, ఇది ఉన్నత విద్యాశాఖా మంత్రిగారికి సంబంధించిన విషయం . గౌరవ మంత్రిగారు సభలో లేరు, జీరో అవర్‌లో మంత్రులందరూ సభలో ఉంటే బాగుంటుంది. మంత్రులు లేరు, మేము ఎవరికి చెప్పాలి సార్?

MR. SPEAKER : He has taken my permission. He has gone on pilgrimage.

శ్రీ ఎం .ఎ. గఫూర్ : మంత్రిగారు లేకున్నా చెబుతాం, చెప్పకుండా ఊరికే కూర్చోం . సార్, ఇది రాష్ట్రంలో ఉన్నటువంటి ఎయిడెడ్ కాలేజీలలో వుండి అన్‌ఎయిడెడ్ పోస్టులలో కొనసాగుతున్న లెక్చరర్స్, పార్ట్‌టైము లెక్చరర్స్‌గా పని చేస్తున్న వారి సమస్య . మేము గతంలో కూడా ఈ విషయాన్ని ఇదే శాసనసభలో ప్రస్తావించాం, గతంలో మేము ప్రస్తావించిన ఈ విషయానికి ఇంతవ రకు సమాధానం రాలేదు. చాలా కాలంగా ఈ ప్రభుత్వానికి వారసత్వంగా ఒక సమస్య వస్తోంది. గతంలో గ్రాంట్ ఇన్ ఎయిడ్ అడ్మిషన్స్ ఇచ్చి కొంత పీరియడ్ తర్వాత అడ్మిట్ చేసుకునే వారు . 1985తో అది ఆగిపోయింది. 1985 తర్వాత ఉన్న కాలేజీ లను గ్రాంట్ ఇన్ ఎయిడ్ క్రింద మీరు అడ్మిట్ చేసుకోలేదు. ఇటువంటి కాలేజీలలో వందలాది మంది ఉన్నత విద్యావంతులు పని చేస్తున్నారు. పిహెచ్‌డి, పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చేసిన వాళ్లు కూడా పని చేస్తున్నారు. మీరు గ్రాంట్ ఇన్ ఎయిడ్ అడ్మిట్ చేయక పోవడం వల్ల వారందరూ నామినల్ వేతనాలతో పని చేస్తున్నారు. చాలా అన్యాయమైన పరిస్థితుల్లో ఉన్నారు. వారికి 15 నుంచి 20 సంవత్సరాల సర్వీసుంది. వాళ్ల పిల్లలు కూడా పెద్ద వాళ్లయ్యారు. వారికి నెలకు రూ. 3, 4 వేలు మాత్రమే వేతనం క్రింద ఇస్తు న్నారు. కావున మీరు దయచేసి గ్రాంట్ ఇన్ ఎయిడ్ అడ్మిట్ చేయండి, కనీసం ఐదు సంవత్సరాలు అంటే 1990 వరకైనా గ్రాంట్ ఇన్ ఎయిడ్ అడ్మిటం చేయమని కోరుతున్నాను. పార్ట్ టైము లెక్చరర్స్‌కు సంబంధించి జీ.ఓ. నెం . 12 ను జారీ చేశారు, కాని దాన్ని ఇంప్లిమెంటు చేయరు. పార్ట్ టైము లెక్చరర్స్ ధర్నా చేస్తున్నారు. కొంతమంది 30 సంవత్సరాల సర్వీసు చేసి చనిపో యారు కూడా . వాళ్లు ఇంకా పార్ట్ టైము లెక్చరర్సే . ఇటువంటి ఉన్నత విద్యావంతుల పట్ల కొంత మానవత్వంతో స్పందించండి, గ్రాంట్ ఇన్ ఎయిడ్ అడ్మిట్ చేసి వాళ్లను ఆదుకోమని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగా రికి పంపి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ : అధ్యక్షా, సివిల్ సప్లైస్‌లో పని చేసే హమాలీలకు సంబంధించిన సమస్య ఇది. మన రాష్ట్రంలో 431 మండల పాయింట్స్‌లో 8వేల మంది హమాలీలు పని చేస్తున్నారు. వీరికి ఎగుమతి, దిగుమతికి సంబంధించి క్వింటాలుకు రూ. 3.50 పైసలు మాత్రమే హమాలీ రూపంలో చెల్లిస్తున్నారు. దీన్ని రూ. 3.50 పైసల నుంచి రూ. 6లకు పెంచాలని అనేక రోజులుగా ధర్నాలు, మెమోరాండమ్‌ల రూపంలో అనేక మార్లు విజ్ఞప్తులు చేశారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ హమాలీలకు సంబంధించిన రేట్లు పెంచాలనే నిబంధన ప్రభుత్వ ఒప్పందంలోనే ఉంది. కాని ప్రభుత్వం దాన్ని ఇంప్లిమెంటు చేయడం లేదు.

ఉ.11.30

అదే సందర్భంలో ఇటీవల హమాలీలు ఇందిరా పార్క్ వద్ద 23 రోజుల పాటు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. అయితే ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకుని మూడున్నర రూ.ల నుండి నాలుగు రూ.లకు పెంచుతున్నామని చెప్పి ముఖ్యమంత్రిగారి కార్యాలయం నుండి ఒక ప్రకటన వెలువడింది. కాని జి.ఓ. విడుదల కాలేదు. అయితే నాలుగు రూ.లు కాకుండా, ఆరు రూ.లకు పెంచాలని కోరుతున్నాను. అదే విధంగా ఈ కార్మికులకు సంబంధించి ప్రావిడెంట్ ఫండు సౌకర్యం కల్పించాలి. గతంలో ప్రావిడెంట్ ఫండు ట్రిబ్యునల్ తీర్పు కూడా ఇచ్చింది. అదే విధంగా ఈ హమాలీలకు ఇ.ఎస్.ఐ. కార్డులు ఇవ్వాలని, సమగ్ర ఆరోగ్య రక్షణ చట్టం తీసుకుని రావాలని అర్హులైన వారందరికీ ఇళ్లు కట్టించి ఇవ్వాలని, రేషన్ కార్డులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, హమాలీలకు పని భద్రత చట్టం తీసుకుని రావాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి. వినోద్ : అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. We will take up the necessary action.

جناب محمد مقتدا ءخاں -چیا کوڑہ اور رنمست پورہ میں جو سلاٹر ہاؤز ہیں اس کو تلکو دیشم کے دور حکومت میں بند کر دیا گیا تھا- یہ مسئلہ دو سال سے پنڈنگ میں پڑا ہوا ہے- یہ سلاٹر ہاؤز بند ہو جانے کی وجہہ سے ہزاروں غریب لوگ بیروزگار ہوگئے ہیں اور بہت ہی پریشان حال ہیں-وہ لوگ کھانے کیلئے ترس رہے ہیں- اس مسئلہ میں نے D.R.C. کی میٹنگ میں بھی اٹھایا تھا کہ ان دو سلاٹر ہاؤز کو فوری عصری بنایا جائے -اس میٹنگ میں جناب محمد علی شبیر صاحب اور کمشنر بلدیہ بھی شریک تھے انھوں نے وعدہ کیا تھا کہ پولیوشن ڈپارٹمنٹ کا clearance certificate آتے ہیں ان دو سلاٹر ہاؤز کو بھی عصری بنادیا جائیگا -پولیوشن ڈپارٹمنٹ سے سرٹیفکٹ آکر بھی چھ مہینہ کا عرصہ ہوچکا لیکن کوئی کام شروع نہیں ہوا ہے- میں آپ کے ذریعہ مسٹر کے۔ رنگاراؤ صاحب وزیر بلدیہ کی توجہہ مبذول کروانا چاہتا ہوں کہ ہم لوگ بارہا نمائندگی کرنے کے باوجود بھی ان دو سلاٹر ہاؤز کو عصری بنانے کی تعلق سے کوئی دلچسپی نہیں لی جارہی ہے- یہ سلاٹر ہاؤز بند ہو جانے کی وجہہ سے کئی ہزارہا لوگ بیروزگار ہوگئے ہیں اوران کے خاندان بہت ہی پریشان ہیں اور بہت ہی مصیبت کی زندگی گزارنے پر مجبور ہوگئے ہیں-میں پھر ایک بار وزیر بلدیہ سے خواہش کرتا ہوں کہ فوری ان دو سلاٹر ہاؤز کو عصری بنانے کے لئے اقدامات کریں اور جلد سے جلد کام شروع کریں۔

---

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తొందరలోనే ఈ విషయం గురించి సమావేశం నిర్వహించి చర్య తీసుకుంటాము.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్) : స్పీకర్‌సార్, ఇది విద్యుత్ శాఖ మంత్రికి సంబంధించింది. కాంగ్రెస్ గెలిస్తే, కాలం కలిసి వస్తుందని, తెలుగుదేశం గెలిస్తే కరవు వస్తుంది అన్నది మరోసారి ఋజువు అయింది. అందులో భాగంగానే రైతు రాజ్యం కావాలనే కృతనిశ్చయంతో ఈ ప్రభుత్వం ముందుకు వెళ్లుతోంది. డా.రాజశేఖర్‌రెడ్డి పరిపాలనలో రైతుకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుంది. గత తొమ్మిది సంవత్సరాలుగా కరవుతో అల్లాడిపోయిన రైతులకు ఈ రోజు కాంగ్రెస్ పుణ్యమా అని, రాజశేఖర్‌రెడ్డిగారి కాలు పుణ్యమా అని రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు పడి, చెరువులు, కుంటలు, జలాశయాలు పూర్తిగా నిండిపోయాయి. కరెంట్ కూడా బాగా ఉత్పత్తి అవుతోంది. ముఖ్యంగా గత ఎన్నికల హామి అయిన ఉచిత విద్యుత్‌ను ఏడు గంటలపాటు ఇస్తామని చెప్పడంతోపాటు, విద్యుత్ బకాయిలను మాఫీ చేసిన విషయాన్ని మీకు గుర్తు చేస్తూ, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రైతులకు 12 గంటలపాటు కరెంట్ ఇస్తే వారికి సంతోషంగా ఉంటుందని, ఆ విధంగా ఇవ్వవలసిందిగా విద్యుత్ శాఖ మంత్రిగారిని, అదే విధంగా ముఖ్యమంత్రిగారు కూడా సభలో ఉన్నారు కాబట్టి, వారి దృష్టికి తీసుకుని వస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : అధ్యక్షా, మన భారతీయ సాంస్కృతిక, సాంప్రదాయాలకు నిలయమైన చేనేత రంగం ఈ రోజు ఆకలి చావులకు, ఆత్మహత్యలకు గురై, ఆ కుటీర పరిశ్రమే పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. రాష్ట్ర బడ్జెట్‌లో ఈ రంగానికి రూ.250 కోట్లు కేటాయిస్తామని చెప్పడం జరిగింది. అదే విధంగా చేనేత రంగం అభివృద్ధికి జనతా వస్త్రాల పునరుద్ధరణ కోసం ప్రయత్నం చేస్తామని, 20 శాతం రిబేట్ ఇస్తామని కూడా ఈ ప్రభుత్వం చెప్పడం జరిగింది. ఆర్థిక మంత్రి అధ్యక్షతన ఒక కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీ తన మొదటి నివేదికను ముఖ్యమంత్రిగారికి కూడా ఇవ్వడం జరిగింది. ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కార్మికుల కుటుంబాలకు రూ.1.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 15 నేత బజార్లను నెలకొల్పుతామన్నారు. ఎన్నో నెలలు కావస్తోంది. ఇంతవరకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం కాని, జనతా వస్త్రాల బజార్లను కాని ప్రారంభించలేదు. వాటిని వెంటనే ప్రారంభించాలని కోరుతున్నాను. అదే విధంగా వృద్ధాప్యపు పింఛను కూడా ప్రభుత్వం ఇస్తామని చెప్పింది. 250 రూ.లను పునరుద్ధరించాలని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి. వినోద్ : సార్, సభ్యులు చెప్పిన రెక్విస్టును కన్సిడర్ చేస్తాము.

శ్రీ ఎల్.రాజారావు (పాడేరు) : అధ్యక్షా, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పి.జి. మెడికల్ ఎస్సీ, ఎస్టీ, బి.సి. విద్యార్థులకు సంబంధించిన సమస్యను ప్రస్తావిస్తున్నాను. ఇదే అంశాన్ని గత సమావేశాల్లో ఈ సభ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకుని రావడం జరిగింది. కాని న్యాయం జరగలేదు. అధ్యక్షా, ఈ విద్యార్థుల అడ్మిషన్ల విషయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుచేయాలని చెప్పి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆ ఆదేశాల ఆధారంగా ప్రభుత్వం జి.ఓ. నంబర్లు 40, 167లను జారీ చేయడమయింది. అయితే ఇదే ప్రభుత్వం తిరిగి జి.ఓ. నంబరు 123ను ఓ.సి. విద్యార్థులకు అనుకూలంగా జారీ చేసింది. హైకోర్టు ఈ 123 జి.ఓ.ను సమర్థిస్తూ, 167 జి.ఓ.కు వ్యతిరేకంగా తీర్పు ఇవ్వడం జరిగింది. అయితే ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు రిజర్వేషన్ కల్పించే జి.ఓ. నంబరు 123ను సమర్థిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఇందులో చాలా య్యాంగిల్స్ ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ వారు ప్రస్తావించిన విషయాన్ని నోటు చేసుకున్నాను. తగినటువంటి చర్యలు తీసుకుంటాను.

శ్రీమతి ఎస్.స్వర్ణ సుధాకర్ (అమరచింత) : అధ్యక్షా, డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తరువాత, దేవుడు వరం ఇచ్చినట్లుగా సకాలంలో వర్షాలు కురిసి ఈరోజు మహబూబ్‌నగర్ జిల్లా సస్యశ్యామలం అయింది. కాని ఒకసారి గతంలోకి వెళ్లినట్లయితే మహబూబ్‌నగర్ జిల్లా కరవు పీడిత జిల్లా. గత నాలుగు సంవత్సరాలుగా వర్షాభావ పరిస్థితులుండటం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి, ప్రజలకు తాగడానికి నీటి సౌకర్యాలు కూడా సరిగా లేవు. ఆ పరిస్థితుల్లో జిల్లా వ్యాప్తంగా రక్షిత మంచి నీటి బోరులన్నీ ఎండిపోవడం వల్ల రైతులు బోర్లను లీజుకు తీసుకోవడం జరిగింది. అట్టి బోర్లను ఓవర్‌హెడ్ ట్యాంకులతో కలపడానికి, మంచి నీటి సరఫరాకై రవాణా ఖర్చు నిమిత్తం సుమారు రూ.16 కోట్లు అయింది. అయితే ఇప్పటి వరకు అందులో సగం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. కరవు కాలంలో తమ వ్యవసాయ బోర్లను ఇచ్చి, గ్రామాల్ని ఆదుకున్న రైతులకు, మరియు ఇతర సామగ్రికై ఖర్చు చేసిన వారికి రావలసిన మిగిలిన 8 కోట్ల రూ.లను విడుదల చేయవలసిందిగా మీ ద్వారా గౌరవనీయ ముఖ్యమంత్రిగారిని, సంబంధిత మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, గౌ.సభ్యురాలు చెప్పింది నోటు చేసుకున్నాను.

శ్రీ సిహెచ్. జగ్గిరెడ్డి (కొత్తపేట): అధ్యక్షా, ఇటీవల ఏర్పడిన ప్రకృతి వైపరీత్యాల వల్ల అనేక జిల్లాలు నష్టపోయాయి. దానికి గాను ప్రభుత్వ పరంగా సహాయం చేయడమే కాకుండా, 25 శాతం పైనే బడ్జెట్ కేటాయించింది. నా నియోజకవర్గంలో రూ.2 కోట్ల 74 లక్షల ఇన్‌పుట్ సబ్సిడీ రిలీజ్ చేయడమయింది. అదే విధంగా కోనసీమ ప్రాంతంలోని కొబ్బరి చెట్ల గురించి మనం మాట్లాడుకోవలసి వస్తే, గతంలో అక్కడి రైతాంగం చాలా ఇబ్బంది పడ్డారు. యురోపియన్ నల్లి వల్ల కొబ్బరి చెట్లకు నష్టం వాటిల్లింది. దానికి గాను రూ.10 కోట్లు ఖర్చు చేసి నివారించడానికి చర్యలు తీసుకున్నారు. అయితే ఈ రోజున కొబ్బరి రైతాంగం గిట్టుబాటు ధర లేక విపరీతంగా నష్టపోతున్నది.

ఉ.11.40

అధ్యక్షా, ఈరోజు టెంపుల్‌కి వెళ్తే ఎనిమిది రూపాయలు పెట్టి కొబ్బరి కాయ కొంటున్నారు. కేవలం రూపాయి అరవై పైసలు మాత్రమే ఈరోజు రైతుకి లభిస్తుంది. వంద కొబ్బరి కాయలకు కేవలం పదహారు వందల నుండి పద్దెనిమిది వందల రూపాయలు మాత్రమే రైతుకు ఇస్తున్నారు. వంద కొబ్బరి కాయలకి గతంలో రు. 3800/- నుండి రు. 4,000/- ధర పలికేది. గతంలో మార్కెట్‌యార్డ్స్ నుండి కొన్ని అవకాశాలు కల్పించడానికి ప్రయత్నాలు చేసారు. రైతుల పట్ల చక్కగా వ్యవహరిస్తున్నటువంటి ఈ ప్రభుత్వం కోనసీమ రైతాంగాన్ని ఆదుకోడానికి మార్కెట్‌యార్డుల ద్వారా, నాఫెడ్‌ల ద్వారా గిట్టుబాటు ధర కల్పించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

## ప్రభుత్వ బిల్లు

## 2005, ఎన్.టి.ఆర్. ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయం (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI K. ROSAIAH (MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That leave be granted to introduce N.T.R. University of Health Sciences (Amendment) Bill, 2005"

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce N.T.R. University of Health Sciences (Amendment) Bill, 2005"

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## అర్జీ సమర్పణ

శ్రీ జి. దేముడు (చింతపల్లి): ఇది డి.ఎస్.సి 1998 క్వాలిఫైడ్ టీచర్స్‌కి సంబంధించినది సార్.

( పిటీషన్‌ను గౌ. సభాపతికి అందజేశారు)

## సంతాప ప్రతిపాదనలు

### 1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి గారి మృతి పట్ల

MR. SPEAKER: "That this House places on record its deep sense of sorrow at the demise of Sri S. Ramachandra Reddy, former Member of Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of bereaved family."

Sri S. Ramachandra Reddy represented Penukonda constituency of Anantapur district during the years 1983-1984 and 1985-1989. He served as Minister for Ports, Industries, Animal Husbandry, Sericulture, Weights and Measures, Small scale industries and other portfolios in Sri N.T. Ramarao's Cabinet. He was also elected as Member of Parliament from Hindupur in 1996. He strove for the welfare of the weaker sections.

He passed away on 9th December, 2005 at the age of 61 years.

### 2. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఎం. రామచంద్రయ్య గారి మృతి పట్ల

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri M. Ramachandraiah, former Member of Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of bereaved family."

Sri M. Ramachandraiah represented Bhadrachalam constituency of Khammam district during 1972-78. He rendered service in agency areas and fought un-comprisingly for the public problems. He served as Gram Panchayat President of Chinna Nalla Balli village and worked hard for the development of his Constituency.

He passed away on 10th December, 2005 at the age of 80 years.

We shall observed two minutes silence as a mark of respect to the departed souls.

(Silence observed for two minutes)

Now tea break for ten minutes.

(Then the House adjourned at 11.44 am for Tea)

**(The House re-assembled after the tea break at 11.55 a.m. with the Hon'ble Speaker in the Chair)**

MR. SPEAKER : I have an announcement to make.

## ప్రకటన

"I am to announce to the House that the following Bills will be taken up by the Assembly tomorrow the 15th December, 2005 in the evening sitting:

1. The Andhra Pradesh School Education (Community Participation) (Amendment) Bill, 2005. (L.A. Bill No.45 of 2005).

2. The Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2005. (L.A.Bill.No.46 of 2005).

3. The Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2005. (L.A.Bill No.47 of 2005).

4. The Andhra Pradesh School Education Teachers and other Employees (Abolition of existing service cadres and regulation of recruitment and conditions of service) (Amendment) Bill, 2005 (L.A.Bill No. 48 of 2005).

The Amendments to the Bills will be received upto 10.30 A.M. tomorrow, the 15th December, 2005."

Now, we shall take up the Short Discussion which was incomplete yesterday, and after its completion, we shall take up the issue posted under Rule 304. Do you want to add anything Ramakrishnudu Garu?

మ.12.00

## లఘు చర్చ

## వెనుకబడిన తరగతులు, గ్రామీణ చేతి వృత్తుల వారి సంక్షేమం గురించి (కొనసాగింపు)

శ్రీ పై. రామకృష్ణుడు: అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్: రామకృష్ణుడు గారు, మీరు యాడ్ చేయవలసింది ఏమయినా వుందా?

శ్రీ పై. రామకృష్ణుడు : అధ్యక్షా, యాడ్ చేయవలసింది కాదు, చెప్పవలసింది చాలా వుంది. తమరు సమయం యివ్వాలి.

మిస్టర్ స్పీకర్: మీరు ఆల్‌రెడీ 33 నిముషాల టైమ్ తీసుకున్నారు.

శ్రీ పై. రామకృష్ణుడు: ముఖ్యమంత్రిగారు, మరొక ముగ్గురు మంత్రులు యింటరప్ట్ చేశారు.

మిస్టర్ స్పీకర్: ఇంటరప్షన్స్ రికార్డ్ వేరుగా వుంది. ఐదు నిముషాల్లో కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ పై. రామకృష్ణుడు:అధ్యక్షా, బడ్జెట్ తయారయ్యేటప్పుడు ఈమంత్రి యింటరప్ట్ కాలేదు, మరొక మంత్రి యింటరప్ట్ కాలేదు బిసిలకు తగినంత బడ్జెట్ యివ్వాలని. బిసిలకు అన్యాయం జరిగిందని అంటే మటుకు యింటర్‌ఫియర్ అవుతున్నారు. జస్టిఫై చేయడం కాదు, బిసిలకు న్యాయపరంగా రావలసిన ఎలకేషన్ ఎందుకు యివ్వలేకపోయారనేది ప్రభుత్వం జవాబు చెప్పాలి. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. ఎలక్షన్స్ గురించి చెప్పారు. నేను అడుగుతున్నాను. ఎలక్షన్స్ వున్నప్పుడు ఎక్కువ ఎలకేషన్స్ చేస్తున్నారని చెబుతున్నారు. 2001 -02 సంవత్సరంలో ఎలక్షన్ ఎక్కడుంది అధ్యక్షా? 2000-01 సంవత్సరంలో కానివ్వండి, ఏ సంవత్సరం తీసుకున్నా ఎలక్షన్స్ వున్నా, లేకపోయినా , బడ్జెట్ యివ్వడంలో కానివ్వండి, స్కీమ్స్ తయారు చేయడంలో కానీయండి తెలుగుదేశం ప్రభుత్వం ముందుంది. వెనుకబడిన తరగతులకు సహాయం చేయడమే ప్రధాన ధ్యేయంగా పెట్టుకుంది. శాసనసభ్యులు చాలామంది మాట్లాడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం మొట్టమొదట

అధికారంలోకి రాకపూర్వం అంటే 1983కి ముందు హౌసింగ్ అంశం తీసుకోండి. నిన్న జనార్దనరెడ్డిగారు చెప్పినట్లు గుడిసెల కార్యక్రమంలో రు. 500 పెట్టి కట్టిన సందర్భంలో కూడా బిసిలకు ఒక్క ఇల్లు యివ్వలేదు. పక్కా గృహ నిర్మాణం తెలుగుదేశం ప్రభుత్వం మొదలుపెట్టింది. అప్పటినుండే బిసిలకు పక్కా గృహనిర్మాణం జరుగుతున్న విషయం తెలుసుకోవలసిన అవసరం వుంది. అదేవిధంగా 1989-94 మధ్యకాలంలో ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం మరొక ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో వుంది. ఐదు సంవత్సరాల కాలంలో సగటున వారి మీద 80 కోట్ల కంటే ఎక్కువ ఖర్చు చేయలేదు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తొమ్మిది సంవత్సరాల కాలం తీసుకున్నా, గడచిన ఐదు సంవత్సరాల కాలం తీసుకున్నా ఏవరేజ్న రు.250 కోట్ల చొప్పున ఖర్చు చేశాము. ఆ రకంగా బిసిలకు ప్రాముఖ్యత యిచ్చాము. ఈప్రభుత్వం కొత్తగా ఏదో చేస్తున్నాము, చేస్తున్నాము అంటూ కబుర్లు చెబుతోంది. ఇప్పటికి రెండు బడ్జెట్లు పూర్తి అయినాయి. 2003-04లో మీరు రు. 120 కోట్లు ఎందుకు తగ్గించారు? అందులో దురుద్దేశం ఏమిటి? మీకు బిసిల వెల్ఫేర్ అక్కరలేదా అని అడుగుతున్నాను. కావాలంటే రికార్డ్స్ చూసి జస్టిఫై చేయండని తమ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. జీవో 23ను గురించి నిన్న కొంత చెప్పడం జరిగింది. జీవో నంబర్ 23ను యిమీడియేట్గా విత్డ్రా చేసుకోవలసిన అవసరం వుంది. ఇది గవర్నమెంట్ దురుద్దేశంతో యిచ్చిన జీవో. దానిలో సుప్రీంకోర్టు కాన్సెప్ట్ అర్థం చేసుకోకుండా రాంగ్ చట్టం తీసుకురావడం వల్ల దీన్ని ఎమెండ్ చేయవలసిన అవసరం వుంది. జీవో 23 ఫస్ట్ ఫేజ్ లో 4 కులాలు, తరువాత ఫేజ్లో మరికొన్ని కులాలను , ఒకటొకటిగా బిసి కులాలను తీసివేసే వుద్దేశంతో తెచ్చిన జీవోను విత్డ్రా చేసుకోవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను. ' తరుణి' పథకం తెలుగు దేశం ప్రభుత్వం తెచ్చింది. తరువాత ' వెలుగు ' క్రింద చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రూరల్ పావర్టీ ఎరాడికేషన్ క్రింద రు.2750 కోట్లు , అర్బన్ ప్రాంతలలో రు. 750 కోట్లు రూరల్ పావర్టీ ఎరాడికేషన్ ప్రోగ్రామ్ క్రింద తెచ్చారు. బిసి, యస్సి, యస్టిలను పేదరికం నుండి బయటకు తీసుకువచ్చే కార్యక్రమం చేబడితే, అందులో భాగంగా ' తరుణి ' చేపట్టాము. ఈరోజు మీరు చేసిన ఘనకార్యం ఏమిటి? ' వెలుగు ' కార్యక్రమాన్ని ' ఇందిరా క్రాంతి పథకం' గా పేరు మార్చారు. ఒక్క పైసా అయినా ఎక్స్ట్రా ఖర్చు చేశారా? మేము తెచ్చిన డబ్బుకు పేరు మార్చి ఖర్చు చేసే సంస్కృతికి మీరు దిగారనేది శాసనసభ ద్వారా చెప్పవలసిన అవసరం వుంది. మీరు ఒక్క పైసా ఎక్స్ట్రా తీసుకురాలేదు. మేము తెచ్చిన డబ్బుకు పథకానికి పేరు మార్చి గొప్పగా మీరు చేశారని అంటున్నారు. ఇంప్లిమెంటేషన్లో ఇప్పటివరకు ఏమీ జరగడం లేదని మనవి చేస్తున్నాను. జీవో నంబర్ 767 కి సంబంధించి ముఖ్యమంత్రిగారు మీటింగ్స్కు వెళ్లారు. ముఖ్యమంత్రిగారు వచ్చారని కల్లు గీత కార్మికులు కొన్ని ఆశలు పెట్టుకున్నారు. ఆ జీవోను రద్దు చేస్తారని వారనుకున్నారు. ఈ జీవో వల్ల ఎంత ప్రమాదం వుందంటే ఆ వృత్తికే ప్రమాదం వాటిల్లే పరిస్థితి వుంది. ఆ రోజు ముఖ్యమంత్రిగారు వెళ్లి పూల దండలు వేయించుకొని, సన్మానాలు చేయించుకొని వచ్చిన సందర్భాలు కనబడుతున్నాయి. ఆ జీవోను రద్దు చేయవలసిందిగా కోరితే ఎందుకు రద్దు చేయలేదు? హైదరాబాదు సిటీలోనే కాదు, మిగతాచోట్ల కూడా రాబోయే రోజుల్లో కల్లు గీత కార్మికులు తమ వృత్తి మీద ఆధారపడకుండా చేసే దుర్భర నిర్ణయం తీసుకోబడింది. దీని గురించి ప్రభుత్వం జవాబు చెప్పవలసిన అవసరం వుంది. వెంటనే 767 జీవోను రద్దు చేయవలసిందిగా తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తున్నది. ఇటువంటి దుర్నీతికి పాల్పడవద్దు.

అధ్యక్షా, గొర్రెల కాపరులకు సంబంధించిన అంశం . వీరికి సంబంధించి 11 లక్షల గొర్రెలు చనిపోయాయి. ' ఏ ఊరికి వెళ్లినా, ఏ గొర్రెల కాపరిని అడిగినా తనకున్న వాటిలో 70 శాతం చనిపోయినట్లుగా చెప్పారు. జనార్దనరెడ్డిగారు, నోముల నర్సింహయ్య గారు కూడా యిదే విషయం చెప్పారు. ముఖ్యమంత్రి హేళనగా నూటికి ఒకటి చనిపోయినట్లుగా అంటున్నారు. గొర్రెల కాపరులైన బిసిలను చిన్నచూపు చూస్తున్నట్లుగా దీనిని బట్టి అర్థం అవుతుంది. వారికి రావలసిన యిన్సూరెన్స్ రిలీఫ్ ఎందుకు ఇప్పటివరకు ప్రభుత్వం యివ్వలేదని ఈ సందర్భంగా అడుగుతున్నాను. ఆ విధంగా యివ్వకపోవడానికి కారణం ఏమిటి? గొర్రెల కాపరుల కుటుంబాలు దాదాపు నాశనం అయినాయి. ఒక్క గొర్రె కూడా బ్రతకకుండా వారికున్న గొర్రెలన్నీ చనిపోతే , వారు జీవనోపాధి లేకుండా అప్పులపాలై వుంటే ఈ ప్రభుత్వం చాలా హేళనగా మాట్లాడడం సబబైన పద్ధతి కాదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదే విధంగా వీవర్స్ విషయం తీసుకుందాము. వారికి మేలు చేస్తామని చెప్పారు. ఏమి చేశారు యిప్పటివరకు? చేనేత కార్మికుల విషయంలో రోశయ్య గారి కమిటీని వేశారు. ఆ కమిటీ రిపోర్టు ఏమయింది? ఏమి సహాయక చర్యలు చేపట్టారు? ఒకవైపు చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటూ వుంటే వారికి యివ్వవలసిన రిలీఫ్ యివ్వలేదు. వెనుకబడిన తరగతులకు సంబంధించిన కులాలను రిజర్వేషన్ పరిధి నుండి బయటపడేయడం కోసం వెల్ఫేర్ కార్యక్రమాలు ఏమీ చేపట్టకుండా వుండడానికి చర్యలు తీసుకుంటున్నట్లుగా వుంది. ఈ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల పట్ల అవకాశ వాదంతో వుంది. వెనుకబడిన తరగతులను అణచివేసే ప్రయత్నం చేస్తోంది అని ఈ సందర్భంగా చెప్పకతప్పదు. కాకినాడలో చాలామంది ఫిషర్‌మెన్ వుంటే , అక్కడ షిప్ బ్రేకింగ్ యూనిట్ పెట్టి, పొల్యూషన్ తెచ్చి వీరిని అన్యాయం చేసే పరిస్థితి వుంటే, మేమంతా యాజిటేషన్ చేయగా తాత్కాలికంగా పెండింగ్‌లో పెట్టినట్లుగా ప్రభుత్వం చెబుతోంది. ఎందుకు ఈ రకమైన చర్యలు చేపడుతున్నారు? 'సునామీ' కి సంబంధించి కూడా ఫిషర్‌మెన్‌కు సరియగు సహాయం అందించలేదు. అనేక యిబ్బందులు వారు పడుతున్నప్పటికీ వారి బడ్జెట్ తగ్గించడం జరిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. బిసి ( డి) గ్రూప్ వారు తమను బిసి (ఎ) గ్రూప్‌లో చేర్చవలసిందిగా డిమాండ్ చేస్తున్నారు. ఇటువంటి డిమాండ్స్ చాలా వున్నాయి. ఆ డిమాండ్స్‌ను ప్రభుత్వం పరిశీలించడం లేదు. ఉన్న బిసి కులాలనే ఆ పరిధి నుండి బయట పడవేయాలని ప్రయత్నం చేస్తూ వుంది.

స్కాలర్‌షిప్స్‌కు సంబంధించి నిన్న చదివి వినిపించాను. తెలుగుదేశం ప్రభుత్వం 90 శాతం స్కాలర్‌షిప్స్ యిస్తే ఈనాడు 35 శాతం స్కాలర్‌షిప్స్ కూడా యివ్వడం లేదు. రియంబర్స్‌మెంట్ గురించి మాట్లాడడం లేదు. స్టూడెంట్స్ యాజిటేషన్ చేస్తూ వుంటే, బిసి సంఘాలు యాజిటేషన్ చేస్తూ వుంటే ఎందుకు పట్టించుకోవడం లేదో చెప్పవలసిన అవసరం వుంది.
మ. 12.10

ఆ విధంగా బి.సి. కులాల్ని అణచివేయాలనే ఉద్దేశ్యంతో, బి.సి. జనాభాను సప్రస్ చేస్తున్నారు. అదే విధంగా వెల్ఫేర్‌కు సంబంధించి బి.సి.లకు అందవలసిన స్కాలర్‌షిప్పులను తగ్గించే ఉద్దేశ్యంతో వెల్ఫేర్ బడ్జెటును తగ్గిస్తున్నారు. అదే విధంగా బి.సి. రిజరేష్వన్లు తగ్గించే ఉద్దేశ్యంతో బి.సి. కులాల జాబితా నుండి కులాల్ని తగ్గించేందుకు ప్రభుత్వం తాపత్రయం పడుతున్నట్లుగా వ్యవహరిస్తోంది. కాబట్టి వెంటనే జి.ఓ. 123, 767లను విత్‌డ్రా చేసుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా గొర్రె కాపర్లకు కావలసిన ఆర్థికపరమైన సహాయాన్ని వెంటనే అందించవలసిన అవసరం ఉందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.పార్థసారథి (ఉయ్యూరు) : అధ్యక్షా, బలహీనవర్గాల సంక్షేమం గురించి మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధ్యన్యవాదాలు. ఇప్పుడే పెద్దలు రామకృష్ణుడుగారు చెప్పారు రాష్ట్రంలో బలహీనవర్గాలకు పునాది వేసింది తామేనని, బలహీనవర్గాల గురించి తామే చర్యలు చేపట్టామంటూ నిన్నటి నుండి చెపుతున్నారు. ఒకసారి ఆలోచిస్తే, ఈ రాష్ట్రంలో, ఈ రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే బలహీనవర్గాలకు ఏదైనా న్యాయం కాని, లేదా వారికి ఒక నిర్దిష్ట ప్రయోజనం కాని కల్గింది అంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జరిగింది......

(అధికారపక్షం నుండి హర్షాతిరేకం )

ఎందుకంటే, 1966లో కాంగ్రెస్ ప్రభుత్వం బలహీనవర్గాలకు రిజర్వేషన్ కల్పిస్తే దాని మీద చాలా మంది హైకోర్టుకు వెళ్లి ఆ ఆర్డర్‌ను క్యాన్సిల్ చేయించారు. అయితే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఊరుకునే కూర్చోకుండా, సుప్రీంకోర్టులో పోరాడి, అనంతరామ్ కమీషన్ వేసి, విద్య, ఉద్యోగాల్లో వారికి 25 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఈ సందర్భంగా మీకు తెలియచేస్తున్నాను. అదే విధంగా మండల్ కమీషన్‌ను తామే వేశామని రామకృష్ణుడుగారు చెప్పారు. మండల్

కమీషన్‌ను జనతా ప్రభుత్వం ఏర్పాటు చేస్తే, 1992లో పి.వి. నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వమే దానిని అమలుచేసింది..........

(శ్రీ వై.రామకృష్ణుడు అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఎస్.....రామకృష్ణుడుగారూ.....

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, he is misleading the House. కమీషన్లు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం కాలక్షేపం చేసిందనే మాటను చెప్పాను. మనకు 1950లో రాజ్యాంగం వస్తే, 80లో మండల్ కమీషన్‌ను వారు వేశారు. ఆ కమీషన్ రిపోర్టును ఇంతవరకు ఎందుకు ఇంప్లిమెంట్ చేయలేదని అడిగాను. మండల్ కమీషన్‌ను మేమే వేశామని చెప్పలేదు. నేషనల్ ఫ్రంట్ గవర్నమెంట్‌లో వి.పి. సింగ్‌గారు నిర్ణయం తీసుకున్నారు. ఆ చిత్తశుద్ధి మీకు లేదు.

శ్రీ కె. పార్థసారథి : రామకృష్ణుడుగారు ఆర్టికల్స్ 14,16,17 గురించి చెప్పారు. రాజ్యాంగంలో బలహీనవర్గాలకు రిజర్వేషన్ కల్పిస్తూ క్లియర్‌గా ఎక్కడా పొందుపరచలేదు. కాబట్టి, 1966లోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కమీషన్ వేసి చేశాము. నిన్న రామకృష్ణుడుగారు మండల్ కమీషన్ రిపోర్టును తామే ఇంప్లిమెంట్ చేశామని చెప్పారు. అధ్యక్షా, మండల్ కమీషన్ రిపోర్టును ఆధారంగా చేసుకుని దేశంలో కులాల చిచ్చు రెచ్చగొట్టారు. యూనివర్సిటీల్లో చక్కటి వాతావరణాన్ని చెడగొట్టారు తప్ప బలహీనవర్గాలకు వారు చేసింది ఏమీ లేదు. మండల్ కమీషన్ రిపోర్టును ఇంప్లిమెంట్ చేసింది పి.వి. నరసింహారావు వచ్చిన తరువాతే. వి.పి. సింగ్‌గారి ప్రభుత్వంలో ఏ మాత్రం చేయలేదు.

బలహీనవర్గాల సంక్షేమం కోసం, బలహీన వర్గాల రిజర్వేషన్ కోసం ఈ దేశంలో కమీషన్లు వేసింది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే. అనంతరామ్ కమీషన్, మురళీధర్‌రావు కమీషన్, పుట్టుస్వామి కమీషన్, మండల్ కమీషన్ అన్నీ కూడా వేసింది మా ప్రభుత్వమే. పుట్టుస్వామి కమీషన్ ద్వారా బలహీనవర్గాలకు న్యాయం జరిగే విధంగా వారు ఒక్క నిర్ణయం తీసుకోలేదు. బలహీనవర్గాల జీవితాలకు భద్రత కల్గించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.

అధ్యక్షా, కులవృత్తుల కొరకు తామే అన్ని చేశామని పెద్దలు రామకృష్ణుడుగారు చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నాయి బ్రాహ్మణుల కొరకు, రజకుల కొరకు ఫెడరేషన్లు ఏర్పాటు చేసి, వాటికి ఫండ్స్ కూడా కేటాయించడం జరిగింది. అయితే వాళ్లు వచ్చిన తరువాత వాటిని ఉత్సవవిగ్రహాల మాదిరిగా తయారుచేసి, పూర్తిగా అన్యాయం చేశారు. ఒకసారి ఫండ్స్ విషయం కూడా చూసినట్లయితే, 1993-94లో వాషర్‌మెన్ ఫెడరేషన్‌కు రూ.35 లక్షలు శాంక్షన్ చేసి, రూ.45 లక్షలు ఖర్చు పెట్టడమయింది. అదే తెలుగుదేశం ప్రభుత్వం 2003-04 లో అదే 35 లక్షల రూ.లు తప్ప ఒక్క రూపాయి కూడా పెంచలేదు పది సంవత్సరాల తరువాత కూడా. ఈ పదేళ్లలో ఎంత ఇన్‌ఫ్లేషన్ పెరిగింది, వారి అవసరాలు ఎంత పెరిగాయో చూడకుండా, ఈరోజు కులవృత్తుల సంఘాలకు న్యాయం చేసింది తామేనని చెప్పుకోవడం చాలా అమానుషం, చాలా అన్యాయం. గొర్రె కాపర్ల సంఘం గురించి ఇందాకే రామకృష్ణుడుగారు చాలా బాధను వ్యక్తం చేశారు అనేక గొర్రెలు చనిపోతున్నాయని. అధ్యక్షా, విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గొర్రె కాపర్ల సంక్షేమం కొరకు ఒక ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంటే, ఆ తరువాత వచ్చిన తెలుగుదేశం పార్టీ ఆ నిర్ణయాన్ని తుంగలో తొక్కి, గొర్రె కాపర్ల సంక్షేమానికి ఎటువంటి ఆలోచన చేయని పరిస్థితి మీది కాదా అని అడుగుతున్నాను. 1999 ఎన్నికల్లో గొర్రె కాపర్ల సంఘానికి రూ.86 కోట్లు శాంక్షన్ చేస్తామని చెప్పి, ఎన్నికల తరువాత కేవలం రూ.2 కోట్లు మాత్రమే కేటాయించి, దానిని ముగించిన విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. తెలుగుదేశం పార్టీ ఎంతసేపూ బలహీనవర్గాలను నోట్లతో కొని, ఓట్లుగానే పరిగణించారు తప్ప, వారి సంక్షేమం కోసం, వారి బతుకు భద్రత కోసం ఆలోచించలేదు.

అదే విధంగా బి.సి. జనాభా లెక్కల గురించి రామకృష్ణుడుగారు చెప్పారు. బి.సి. జనాభాను తక్కువ చేసి చూపించి, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏదో లబ్ధి పొందిందని అన్నారు. నేను అడుగుతున్నాను ఏ ఆధారంగా 35 శాతం బి.సి. జనాభా లెక్కలు తప్పు అని చెప్పగల్గుతున్నారు. వారు ఏమంటున్నారు--బిల్లు కలెక్టర్ల ద్వారా ఏదో తూ..తూ...మంత్రంగా చేయడం వల్ల 35 శాతం వచ్చింది, వాస్తవానికి రాష్ట్రంలో 50 శాతం బిసి జనాభా ఉందని, మీరు తగ్గించి చూపించారని అన్నారు. అసలు బి.సి. జనాభా లెక్కలు తీయడానికి ఇప్పటివరకు ఒక నిర్దిష్టమైన విధానం ఏదీ లేదు. వారు కూడా 15 సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని పాలించారు. 1995లో హైకోర్టు క్లియర్‌గా చెప్పింది బి.సి. సెన్సెక్స్ తీసుకోండని. కాని వాళ్లు ఆ కార్యక్రమాన్ని చేపట్టలేదు, ఆ దిశగా ఆలోచించకుండా, ఈరోజున బి.సి.లకు అన్యాయం చేసింది వారు కాదా అని ప్రశ్నిస్తున్నాను. వాళ్లు 35 శాతం తప్పు అని చెపుతున్నారు. నేను ఒకసారి అడుగుతున్నాను – పట్టణాల్లో జనరల్‌గా బి.సి., ఎస్సీ పాప్యులేషన్ తక్కువగా ఉంటుంది అన్నది వాస్తవం. బి.సి. పాప్యులేషన్‌కు నిర్దిష్టమైన ఫిగర్స్ లేవు కాబట్టి వాళ్లు ఏవో రోపణలు చేస్తున్నారు. మరి 2001 జనాభా లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో ఎస్సీ జనాభా 16.14 శాతం కాగా, పట్టణాల్లో 2.14 శాతం. దీనిని నేను ఎక్కడ నుండో తీసి చెప్పడం లేదు. Statistical Abstract నుండే చెపుతున్నాను. ఈ విధంగా ఎస్సీ జనాభాకు సంబంధించి పట్టణాలకు, గ్రామీణ ప్రాంతాలకు మధ్య తారతమ్యం ఉన్నప్పుడు బి.సి. లకు కూడా ఉంటుంది. ఏదో రాజకీయ లబ్ధికోసం ఆరోపణలు చేయడం తప్ప మరొకటి కాదు. బి.సి.ల సంక్షేమానికి కేటాయించే బడ్జెట్‌ను కూడా తగ్గించినట్లుగా ఆరోపణలు చేస్తున్నారు. అది కేవలం రాజకీయ దిగజారుడుతనం. బలహీనవర్గాల మీద వారికి ఎటువంటి ప్రేమ లేదు అని నేను మీకు మనవి చేస్తున్నాను. అదే విధంగా ఎంప్లాయిమెంట్ గురించి, సోషల్ జస్టిస్ గురించి రామకృష్ణుడుగారు చాలా వివరంగా చెప్పారు. ఒక విషయం చెపుతాను. ప్రజలకు కూడా తెలియాలి. బలహీనవర్గాల మీద మాకే ప్రేమ ఉంది, బలహీనవర్గాల పార్టీ మాది, బలహీనవర్గాల ఆదరణే మా లక్ష్యం అంటూ తెలుగుదేశం పార్టీ చెప్పుకుంటుంది. దేవేందర్‌గౌడ్, రామకృష్ణుడులను ముందు కూర్చోబెట్టి, ఒక బి.సి. మాస్క్ వేసుకుందే తప్ప, వారికి నిజంగా బలహీనవర్గాల వారి మీద ఎటువంటి ప్రేమ లేనే లేదని మనవి చేస్తున్నాను.....

(అధికారపక్షం నుండి చప్పట్లు )

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వంలో కాని, పార్టీలో కాని, క్యాబినెట్‌లో కాని, పార్టీ పదవుల్లో కాని మొత్తం సీట్లల్లో 50 శాతం బి.సి.లకే ఇవ్వాలనే సిద్ధాంతాన్ని పెట్టుకున్నది. ఇవ్వడమే కాకుండా ప్రధానమైన పదవులను వారికి ఇవ్వాలని నిర్ణయించడమే కాకుండా, చేసి చూపించడమయింది. మీ మ్యానిఫెస్టో నే చూడండి. బి.సి. కి చెందిన డి. శ్రీనివాస్‌గారిని మాత్రం దాంట్లో బాగా చూపించారు ఎలక్షన్స్ సందర్భంగా. కాని తీరా గవర్నమెంట్‌కు వచ్చేసరికి మీరు ఎవరికి ఇచ్చారు అధ్యక్షా? శాఖ ఎవరికి ఇచ్చారు అధ్యక్షా? అసలు కొన్నాళ్ల వరకు శాఖనే ఎవరికీ ఇవ్వలేదు. వేరే వాళ్లకు ఇచ్చారు. అది ఖాళీ అయితే, అప్పుడు బి.సి.మినిస్టర్‌కు ఇచ్చారు.

మ.12.20

ఇటువంటి పరిస్థితులు ఉంటే వాళ్లు ఎలా డిఫెండు చేసుకుంటారధ్యక్షా?

శ్రీ కె. పార్థసారథి : ముఖ్యమంత్రి ఎవరనేది సిఎల్‌పి నిర్ణయిస్తుంది గానీ మ్యానిఫెస్టోలో ఫొటోల ఆధారం గా నిర్ణయించరు. మరి వాళ్లెట్లా చేశారో గాని, ఎన్‌టి రామారావు గారు, చంద్రబాబు నాయుడు గారి చరిత్ర అందరికీ తెలిసిందే. రాజశేఖర రెడ్డి గారు కాంగ్రెసు పార్టీని అధికారం లోకి తెచ్చారు. దానికి శ్రీనివాస్ గారు చేదోడువాదోడుగా ఉన్నారు. అది వాస్తవం. ఎన్నికలలో శ్రీనివాస్ గారిని ముఖ్యమంత్రి చేస్తామని ఎక్కడా చెప్పలేదు.

అధ్యక్షా, బలహీన వర్గాల వారికి ఏదో చేస్తామని ఎన్నో కార్యక్రమాలు చేశామని తెలుగుదేశం వారు చెబుతున్నారు. చంద్రబాబు నాయుడు గారి విజన్ 2020 అని ఒక్క చక్కని పథకం రూపొందించారు. దాని ఉద్దేశ్యం లక్ష్యం మంచివే. కాని విజన్

2020లో బలహీనవర్గాల వారికి ఏదైనా భూపంపిణీ చేసే కార్యక్రమం ఆలోచించారా? వారి గవర్నమెంటులో బలహీన వర్గాలకు ఒక్క ఎకరమైనా పంచారా? రాజశేఖర రెడ్డి గారు 1500 కిలోమీటర్లు పాదయాత్ర చేసి బలహీన వర్గాల వారి సమస్యలను స్వంతంగా తెలుసుకుని వారికి ఏదైనా న్యాయం చెయ్యాలని, వారి జీవితానికి ఒక నిర్దుష్టమైన ప్రయోజనం చేకూర్చాలని లక్షల ఎకరాలు బలహీన వర్గాలకు పంచిన మాట వాస్తవమా కాదా? మరి మీ గవర్నమెంటులో అప్పుడూ భూములు ఉన్నాయి, ఇప్పుడు కొత్తగా పుట్టించినవి కావు. తెలుగుదేశం పార్టీ ఒకవేళ బలహీనవర్గాలకు సహాయం చేయాలంటే మీరు ఎందుకు భూపంపిణీ చేయలేదు. మేము వచ్చి 10 వందల ఎకరాల భూమిని పంచాము. అదే కాక, తుప్పలు, మెట్టలు బాగుచేసుకోవాలంటే బలహీనవర్గాల ఆర్థిక పరిస్థితి బాగుండదని ఇందిరా క్రాంతి పథకం కింద రూ.500 కోట్లు శాంక్షను చేసిన ఘనత కాంగ్రెసు ప్రభుత్వానిదే. దాని వల్ల బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందా జరగదా అని తెలుగుదేశం వారిని అడుగుతున్నాను. ఏదో కడుపు మంటతో మాట్లాడుతున్నారు. ప్రతి నియోజకవర్గంలో బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుంది.

ఆదరణ పథకం కింద చాలా ఇదిగా తెలుగుదేశం ప్రభుత్వం వాళ్లు చెప్పారు. వాళ్లకు ఎన్నికలు రాగానే బలహీనవర్గాలు, దళితులు చాలా బాగా గుర్తుకు వస్తారు. ఎలక్షన్సు కాగానే మరిచిపోతారు. బలహీన వర్గాల వారు కూడ నమ్మేరు, మా పార్టీ అని, వారి కల్లబొల్లి మాటలను నమ్మి 1999లో అధికారంలోకి తెచ్చారు. కాని వారు ఆదరణను నిరాదరణ చేసి, బలహీన వర్గాలను పూర్తిగా మరిచిపోయారు. 1998 – 2001 లోపల రూ.266 కోట్లు ఆదరణ పథకం కింద శాంక్షను చేశారు. ఎంత రిలీజు చేశారు? రూ.193 కోట్లు రిలీజు చేశారు. దానిలో డిస్ట్రిక్ట్ ఎడ్మినిస్ట్రేషను కేవలం రూ.143 కోట్లు డ్రా చేసుకుంటే, ఫైనల్‌గా ఖర్చు చేసింది రూ.112 కోట్లు. దానిలో దాదాపు రూ.10 కోట్లు పనికిరానివే.

కేవలం రూ.42 శాతం చేసి, బలహీనవర్గాలకు మేము ఎంతో చేశామని అంటున్నారు. వారి ఆదరణను పేరు మార్చామంటున్నారు. ఆదరణ పథకం మాకు అక్కర్లేదు. మీ సమయంలోనే అది నిరాదరణకు గురయ్యింది. బలహీన వర్గాల సంక్షేమం కోసం పూర్తిగా క్షుణ్ణంగా తెలిసిన నాయకుడు వైఎస్ రాజశేఖర రెడ్డి గారు బలహీనవర్గాలకు రూ.1500 కోట్లతో ఇందిరా అభ్యుదయ పథకం ప్రవేశ పెట్టారు. ఆదరణ పథకంలో ఆలోచిస్తే, లబ్ధిదారుల ఎంపిక గురించి చూడండి. దానికి ఒక విధానం లేదు. ఒక సిస్టం లేదు. ఇష్టం వచ్చినట్లు కార్యకర్తల ద్వారా చేశారు. ఇది నేను చెప్పడం లేదు అధ్యక్షా, కాగ్ రిపోర్టు లో క్లియర్‌గా ఉంది. అధ్యక్షా, లబ్ధిదారుల ఎంపిక ఒకసారి చూస్తే పొలం, ఆదాయం వివరాలు లేకుండా ఇచ్చేశారు. పోనీ ఎవరికో ఒకరికి ఉపయోగించిందా అంటే అదీ లేదు. కొంతమంది లబ్ధిదారులకు సంతకాలు లేకుండా, మునిసిపల్ కమిషనర్లు సంతకాలు పెట్టి తీసుకున్నారు. మరి వీరు ఎవరికి ఇచ్చారు? బలహీనవర్గాల వారికా? అధికారులకా? మీ పార్టీ కార్యకర్తలకు ఇచ్చారా? ఆలోచించండి. కాగ్ రిపోర్టులో క్లియర్‌గా ఇచ్చారు.

వారు చేసింది, బలహీన వర్గాల వారికి కాకుండా పరిశ్రమాధిపతులు, ఫారెన్ బిల్‌గేట్సు వంటి వారికి ఉపయోగపడింది. అదే కాకుండా, 4 గ్రూప్సు చేశారు. కేటగిరీ 1లో రూ.2500. కేటగిరీ 2లో రూ.2500 నుంచి 5000. కేటగిరీ 3లో రూ.5000 నుంచి రూ.10,000. కేటగిరీ 4లో రూ.10,000 నుంచి రు.20,000. కేటగిరీ 3లోను, 4 లోను ఆదరణ పథకం నుంచి కేవలం 2 శాతం మాత్రమే ఇచ్చి, 98 శాతం కేటగిరీ 1,2 లో ఇచ్చారు. రూ.2,000 కి రూ.2,500 కి విలువ ఎంతో ఆలోచించండి. దానితో ఏం లబ్ధి పొందుతారో చెప్పండి. కల్లబొల్లి మాటలు చెప్పేరు. నేతిబీరకాయలో నెయ్యి ఉన్నట్లే బిసిలకు ఆదరణ పథకం. అంతే తప్ప ఏమీ లేదు. అంతే కాదు. వీళ్లు ఆదరణ పథకాన్ని ఒక విధివిధానమంటూ రూపొందించక పూర్తిగా విఫలమయ్యారు.

కేవలం 16 నెలల్లో 174 సార్లు ఈ విధి విధానాలను మార్చారు. ఒకసారి ఒకటి, ఇంకోసారి ఇంకోటి. నిజంగా బలహీన వర్గాల వారికి ఏ విధంగా లబ్ధి చేయాలనే ఆలోచన, లక్ష్యం లేకుండా కేవలం పేపర్సు మీద తూతూ మంత్రంగా చేశారే తప్ప చిత్తశుద్ధి లేదు. 10 లక్షల మంది లక్ష్యం అయితే కేవలం 5 లక్షలకు ఇచ్చారు. వీటిలో కూడ ముఖ్యంగా ఇచ్చింది వాళ్ల ఎలక్షను సింబలు

సైకిల్సు. అది కూడా ఎలక్షన్సు రాబోతున్నాయని. దానిలో కూడా అవినీతి. నాసి రకం సైకిల్సు ఇచ్చారని మన పార్టీ గుర్తుకే దిక్కు లేదని కార్యకర్తలు బాధపడ్డారు. అందుకనే కాంగ్రెసు పార్టీని అధికారంలోకి తెచ్చారు.

అధ్యక్షా, ఎంప్లాయిమెంటు గురించి చెప్పారు. రూల్ ఆఫ్ రిజర్వేషను గురించి రామకృష్ణుడు గారు ఘనంగా చెప్పారు. మేము బిసి కమిషను తరపున అన్ని జిల్లాలు వెడితే, అర్బన్ ప్రైవేటు ఎయిడెడ్ కాలేజీలలో ఎక్కడా రూల్ ఆఫ్ రిజర్వేషను అబ్జర్వు చేయని పరిస్థితి ఉంది. అధ్యక్షా, ఎంప్లాయిమెంటు బ్యాన్ విధించి, కాంట్రాక్టు పద్ధతిలో దొడ్డిదారిన ఎంప్లాయిమెంటు చేసిన మాట వాస్తవమా కాదా? కాంట్రాక్టు పద్ధతిలో ఎంప్లాయిమెంటు ఇచ్చినపుడు బలహీన వర్గాల గురించి ఒకసారి ఆలోచించారా? రూల్ ఆఫ్ రిజర్వేషనును అబ్జర్వు చేయమని చెప్పారా? అదే కాకుండా ప్రతి కాలేజీలో చెబుతున్నారు, దానిని మెయిన్‌టైన్ చేయనక్కర లేదని. వాళ్ల ప్రభుత్వంలో బలహీన వర్గాలకు జరిగిన న్యాయం అది.

గతంలో కాంగ్రెసు ప్రభుత్వంలో ఎన్నో ఫ్యాక్టరీలు నిర్మించి, బలహీన వర్గాలకు ఉద్యోగాలకు అవకాశాలు కల్పిస్తే, వాళ్లు పూర్తిగా కారు చౌకగా పరిశ్రమ అధిపతులకు అందించారు. ఆర్థిక పరమైన అధికారాలు పక్కన బెడదాము. వంద కోట్ల రూపాయల విలువ చేసే ఫ్యాక్టరీలను 90 కోట్ల రూపాయలకు అమ్మి, 10 కోట్ల రూపాయలు లబ్ధి చేకూరుస్తున్నారు. మీరు ఫ్యాక్టరీ వాళ్లకు ఇచ్చేక కంపల్సరీగా రూల్ ఆఫ్ రిజర్వేషను మెయిన్‌టైన్ చేయాలని ఒక్క మాట చెప్పారు. మీరు చేసిన నిర్ణయాలు బలహీన వర్గాలకు ఏ విధంగా లాభం చేకూరుస్తాయి? పూర్తిగా ప్రైవేటు వాళ్లకు ధారాదత్తం చేశారే తప్ప, ప్రైవేటు రంగంలో ఒక ఫ్యాక్టరీని స్థాపించిన పరిస్థితి ఎప్పుడూ లేదు. ఏ విధంగా సోషల్ జస్టిస్ చేశారు. సోషల్ జస్టిస్ అంటే అందరికీ సమాన అవకాశాలు రావాలి. ఎక్కడ వచ్చాయి? అభివృద్ధి అంతా బడా బాబులు, పట్టణాలు కాలనీలలోనే చేశారు తప్ప, పల్లెలను విస్మరించి ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసినందువల్ల కరువు కోరలలో అల్లాడిపోతున్న బలహీన వర్గాల వారికి ఏం లాభం చేకూరుతుంది?
మ . 12 . 30

మీరు బలహీన వర్గాలకు ఎక్కువ లబ్ధి చేకూర్చే వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించి, ఒక్క ప్రాజెక్టు కూడా కట్టకుండా ఒక్క ఎకరం వ్యవసాయాన్ని కూడా పెంచకుండా వచ్చిన పరిస్థితి వాస్తవం కాదా అని అడుగుతున్నాను . వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేశారు . పరిశ్రమల రంగాన్ని ప్రైవేటైజేషన్ పేరుమీద మీ ఇష్టం వచ్చిన విధంగా దోచిపెట్టారు . ఉద్యోగాలు ఎవరు ఇస్తారు ? ప్రైవేటు వారు రూల్ ఆఫ్ రిజర్వేషన్ అబ్జర్వ్ చేస్తారా ? అన్నీ ప్రైవేటు కాలేజ్‌లు, ప్రైవేటు స్కూల్స్, గవర్నమెంట్ స్కూల్స్‌ను నిర్లక్ష్యం చేసి ఒక్క రూపాయి కూడా పెట్టుబడి పెట్టకుండా సర్వశిక్షా అభియాన్ పేరు మీద రంగు రంగుల బొమ్మలు వేయడానికి పెట్టారు తప్పించి, టీచర్స్‌ను అపాయింట్ చేయకుండా, బలహీన వర్గాలు, పేదవారు ఆధారపడిన గవర్నమెంట్ స్కూల్స్‌ను పూర్తిగా మర్చిపోయి పూర్తిగా అన్యాయం చేసిన పరిస్థితి వాస్తవం కాదా ? తెలుగుదేశం ప్రభుత్వం హయాములో బలహీనవర్గాలు పూర్తిగా అన్యాయం అయ్యాయి తప్ప ఎటువంటి లబ్ధి పొందలేదు .

జివో 23 గురించి చెబుతున్నారు . 1992 లో సుప్రీంకోర్టు ఆర్డరు ఇచ్చింది సహానీ కేసులో . The Government of India and the State Governments have the power to and ought to create permanent mechanism in the nature of a Commission for examining the requests of the inclusion and compliance of over inclusion or non-inclusion in the list of OBCs and to advise the Government, which advise shall ordinarily be binding upon the Government. Where however, the Government does not accept the advise, it must record its reasons therefor అని అన్నారు . ఈ డైరెక్షన్ ఆధారం చేసుకుని 1993 లో కాంగ్రెస్ గవర్నమెంట్ ఉన్నపుడు ఒక యాక్ట్‌ను తీసుకుని వచ్చారు . బలహీన వర్గాల కమీషన్ ఏర్పాటుచేయడానికి యాక్ట్ తెచ్చారు . ఆ కమీషన్ మెయిన్ ఎయిమ్స్ ఏమిటంటే, the Commission shall examine requests for inclusion of any class of citizens as a Backward Class in the list and hear compliance of over inclusion or under inclusion of any B.C. in such lists and tender such advise to the Government as it deems appropriate. ఈ రిజర్వేషన్ ఎప్పుడు ఏర్పాటుచేసినా కూడా ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి రెవ్యూ చేయాల్సిన అవసరం ఉంది . 2001 లో రెవ్యూ

చేయవలసింది పోయి పుట్టుస్వామి కమీషన్ ఉన్నపుడు ప్రైవేటు సంస్థల నుండి, ఎయిడెడ్ కాలేజీల నుండి రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుచేయడంలేదని కంప్లయింట్స్ వస్తే టిడిపి వారు వాటిని కమీషన్ ముందు పెట్టి సాల్వ్ చేశారా ? కమీషన్ ఉన్నపుడు కూడా కమీషన్ ద్వారా బలహీనవర్గాలకు చేరాల్సిన న్యాయం చేరకుండా అడ్డుపడిన విషయం వాస్తవం కాదా ? రెండు మూడు సార్లు యాక్ట్‌కు ఎమెండ్ చేయడం జరిగింది . ఎమెండ్‌మెంట్స్ చేసినపుడు అనుకూలమైన పద్ధతిలో ఉండాలి . యాక్ట్ చేసిన తరువాత మీ ప్రభుత్వం 9 సంవత్సరాలు అధికారంలో ఉంది రెండు సార్లు సవరణ వచ్చింది . అటువంటపుడు బలహీనవర్గాలకు అన్యాయం జరుగుతున్నది అని మీ దృష్టిలో ఉన్నపుడు క్లాజులో ఎందుకు సవరణ తేలేదు ? ఆ రోజు చేయకుండా రాజకీయ లబ్ధి కోసం బలహీన వర్గాలు ఆందోళన పడే విధంగా ఈ రోజు టిడిపి నాటకం ఆడుతుంది తప్ప జివో 23 వలన బలహీన వర్గాలకు ఎటువంటి అన్యాయం జరగదు . ముఖ్యమంత్రిగారు క్లియర్‌గా వున్నారు . యాక్ట్ ప్రకారం చేయవలసిన దానిని తప్ప కొన్ని కులాలను తీసివేస్తామనీ అనవసర భయాందోళన బలహీనవర్గాలలో రేకెత్తిస్తున్నారు . దీనిపై ఎవరూ ఎటువంటి భయాందోళనలు పడవలసిన అవసరం లేదు . మీకు చిత్తశుద్ధి ఉంటే నిజంగా ఏదన్నా జరుగుతుందనే అనుమానం ఉంటే మీరు అధికారంలో ఉన్నపుడు చేయవలసినది . ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్‌కు రాజ్యాంగ పరంగా కల్పించినపుడు దానికి కొంత టైం లిమిట్ పెట్టి ఆ ప్రకారంగా రెవ్యూ చేయాలి . బలహీన వర్గాలకు రాష్ట్రంలో ఇచ్చిన రిజర్వేషన్ ప్రకారం ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి చేయాలి . 1970 లో అనంతరామన్ కమీషన్ వేసి రిజర్వేషన్ ఇచ్చారు . 1980 లో మరల కమీషన్ వేశారు . 44 శాతం రిజర్వేషన్ రికమండ్ చేస్తే దానిపై ఏమన్నా యాక్షన్ తీసుకున్నారా ? కోర్టులో నయినా ఏమన్నా యాక్షన్ తీసుకున్నారా ? స్టే ఇస్తే ఈ రోజు వరకు అతి గతి లేకుండా వదిలివేశారు . ఇంకా బలహీనవర్గాలకు ఏదో చేశామని చెప్పుకోవడం చాలా హాస్యాస్పదంగా ఉంది . ఆ యాక్ట్ ఆధారంగా జివో 23 ఇస్యూ చేయబడింది కానీ ఇటువంటి కులాలు తీసివేయాలని గానీ .......... వారు అవాస్తవాలు చెబుతారు కాబట్టి అందరూ ఆ విధంగానే ఉంటారు అనుకుంటే మేము చెబుతున్నది వాస్తవం . మనసు లోపల నుండి మాట్లాడుతున్నాము . బయట నుండి కాదు . మీలాగా బయట మాటలు మాట్లాడను . బలహీనవర్గాలకు మీరు చేసింది పూర్తిగా అన్యాయం . మీరు కేవలం 25 శాతం రిజర్వేషన్ పై 2 శాతం పెంచడానికి ఏమి చర్యలు తీసుకున్నారు . మొండిచేతులు చూపించారు . మీరేమి చేశారు ? జివో 23 ప్రకారం బలహీన వర్గాలకు ఎటువంటి అన్యాయం జరగదు . మీరు అధికారంలో ఉన్నపుడు బలహీన వర్ణాలు ఇంకా అన్యాయం అయ్యారు తప్ప ఎటువంటి అభివృద్ధి చెందలేదు . ప్రస్తుతం ఉన్న కులాలను తీసివేయడం జరగదని తెలియజేస్తున్నాను .

బిసి స్కాలర్‌షిప్స్ గురించి చాలా గొప్పగా చెబుతున్నారు . మనం ఇచ్చిన పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ విషయం చూస్తే తెలుగుదేశం గవర్నమెంట్ 1 లక్ష 29 వేల 999 ందికి ఇస్తే, కాంగ్రెస్ గవర్నమెంట్ 1 లక్ష 83 వేల 98 మందికి , మీరు ఇచ్చినదానికి దాదాపు 50 శాతం ఎక్కువ మేము స్కాలర్‌షిప్స్ ఇచ్చాము . మీరు బలహీనవర్గాలకు అన్యాయం జరుగుతుందని స్లోగన్స్ చేస్తున్నారు తప్ప , కాంగ్రెస్ గవర్నమెంట్‌లో బలహీనవర్గాలకు అన్యాయం జరుగదని మనవిచేస్తున్నాను . స్కాలర్‌షిప్స్ తగ్గిపోతున్నాయని అంటునానరు . వేరే రాష్ట్రాల విషయానికి వస్తే, .......... మీరు బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతుంటే కేంద్రప్రభుత్వంపై వత్తిడి తేలేకపోయారు . మేము తప్పకుండా వారికి న్యాయం చేస్తాము . ప్రతిసారీ బలహీనవర్గాలకు అనుకూలంగా ఉండే ప్రభుత్వం గా మా ప్రభుత్వం ఉందని నవిచేస్తున్నాను .
మ.12.40

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

అధ్యక్షా, వారు చాలా గొప్పగా చెప్పుకుంటున్నారు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు తమ హయాంలో చాలా ఎక్కువ మందికి ఇచ్చామని చెబుతున్నారు. 2001-02లో 74 శాతం మందికి ఇచ్చారు. 2002-03లో 69.99 శాతం మందికి స్కాలర్‌షిప్‌లు ఇచ్చారు. 2003-04లో 48 శాతం మందికి ఇచ్చారు. ఇదేనా వారు గొప్పగా చెప్పుకుంటున్న బలహీన వర్గాల మీద ప్రేమ ?

ఇదేనా బలహీన వర్గాల వారి అభ్యున్నతికీ, అభివృద్ధికీ వారు అనుసరించే విధానం ? ప్రతి సంవత్సరమూ తగ్గించుకుంటూ వచ్చి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ బి.సి.లకు అన్యాయం చేస్తోందని చెప్పారు. గత సంవత్సరం వారు 48 శాతం ఇస్తే, మేము రాగానే దానిని 54 శాతానికి పెంచాము. నా లెక్క ప్రకారం 65 శాతానికి పెరిగాయి. అయినా బలహీన వర్గాల వారికి ఇంకా న్యాయం చేయవలసిన అవసరం వుంది.

మేము ముఖ్యమంత్రి గారిని కలసి మాట్లాడితే వారు తప్పకుండా ఇంకా ఎక్కువగా పెంచుతామని చెప్పారు. ఈ రకమైన పరిస్థితికి గల కారణమేమిటంటే, ప్రైవేటు రంగంలో ఇంజనీరింగ్, మెడికల్, జూనియర్, డిగ్రీ కళాశాలలు వచ్చాయి. అందువల్ల రిక్వైర్‌మెంట్ పెరిగింది. అందువల్లనే ఈ గ్యాప్ వస్తోంది. బలహీన వర్గాల వారికి అన్యాయం చేయాలని మేము ఎప్పుడూ భావించలేదు, ఇప్పుడూ అనుకోవడం లేదు. మీరు వారికి రు.260/- ఇస్తే మేము 290 ఇస్తున్నాము.

( శ్రీ కె.అచ్చన్నాయుడుచే అంతరాయం )

నేను బడ్జెట్ గురించే చెబుతున్నాను. రు.266 కోట్లు కేటాయించి మీరు కేవలం 44 శాతమే ఖర్చు పెట్టారు. ఇప్పుడు మీరు బడ్జెట్ గురించి మాట్లాడుతున్నారు. మీరు కేవలం లెక్కలు చూపిస్తున్నారు కాని, ఎక్కువ భాగం దళారుల చేతులలోకే పోయాయి. అందువల్లనే స్కాలర్‌షిప్‌ల కుంభకోణాలు జరిగాయి. కాని బలహీన వర్గాల వారికి ఎటువంటి న్యాయమూ జరగలేదు.

( శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడుచే అంతరాయం )

అయ్యా, నేను అచ్చమైన బలహీన వర్గాలకు చెందిన వాడిని, మీకు అనుమానం అక్కరలేదు.

( తిరిగి అంతరాయం )

అధ్యక్షా, బలహీన వర్గాల వారికి పూర్తిగా అన్యాయం జరిగే కార్యక్రమం తెలుగుదేశం పార్టీ చేస్తే, ఒక్క మాట కూడా మాట్లాడని వారు, బలహీన వర్గాల గురించి ఇప్పుడు మాట్లాడుతున్నారు. ఈ రాష్ట్రంలో బలహీన వర్గాల వారికి ఏమైనా న్యాయం జరిగినా, లేకపోతే వారి జీవితాలకు భద్రత కలిగినా, అది కేవలం కాంగ్రెస్ పార్టీ పాలనలోనే సాధ్యం. మా నాయకుడు తప్పకుండా పేదల పాలిట పెన్నిథి. కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో బి.సి.లకు పూర్తిగా న్యాయం జరగడానికి మేము తప్పకుండా పోరాడతాము. తెలుగుదేశం వారి పరిపాలనలో బలహీన వర్గాల వారు మరింత బలహీనమయ్యారు. బి.సి.లు ఇతర రాష్ట్రాలకు వలసలు పోయారు తప్ప వారికి ఎటువంటి న్యాయమూ జరగలేదు.

ఈ రోజు బి.సి.లకు చేపట్టిన గృహ నిర్మాణం చూసుకున్నా, బడ్జెట్ చూసుకున్నా, కాంగ్రెస్ పార్టీ విశేషమైన కృషి చేసింది. వాస్తవంగా సరిపోయినంత బడ్జెట్ లేదు. రాబోయే రోజులలో బలహీన వర్గాల వారికి ఎక్కువ బడ్జెట్ కేటాయించాలి. మేము మన ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి దృష్టికి బలహీన వర్గాల వారి సమస్యలను అన్నిటినీ తీసుకొని వచ్చి, వాటి పరిష్కారానికి కృషి చేస్తాము.

( తెలుగుదేశం సభ్యులచే అంతరాయం )

అధ్యక్షా, తెలుగుదేశం వారు నేవర్లకూ, పద్మశాలీ కులస్తులకు న్యాయం చేస్తామని చెప్పారు. వీరి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నడిచేటపుడు నూలు మీద 9.5 శాతం ఎక్సైజ్ డ్యూటీ వేసి, నేవర్లకు పని లేకుండా కేంద్ర ప్రభుత్వం చేసినపుడు వీరు నోరు మెదపకుండా కూర్చున్నారు కాని, ఎక్కువ మొత్తంలో విధించిన ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించే ప్రయత్నం ఏమీ చేయలేదు. సెంట్రల్ గవర్నమెంట్ నుంచి కేవలం రు.47 కోట్లు మాత్రమే శాంక్షన్ అయిందని చెప్పారు. నేను అడుగుతున్నాను, కేంద్ర ప్రభుత్వాన్ని గుప్పిట్లో పెట్టుకున్నాము, మా ఎం.పి.ల వల్లనే కేంద్ర ప్రభుత్వం మనగలుగుతోందని వారు చెప్పుకున్నారు కదా, మరి

వారి 9 సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం నుంచి బలహీన వర్గాల వారికి ఎంత మంజూరు చేయించారు ? మరి వారికి బాధ్యత లేదా ? కేంద్ర ప్రభుత్వం నుంచి రు.47 కోట్లు మంజూరు అయిందంటే అది కేవలం వారి ఫెయిల్యూర్ తప్ప మరొకటి కాదు.

అధ్యక్షా, తమ ద్వారా నేను ముఖ్యమంత్రి గారిని కొన్ని కోరికలు కోరుకుంటున్నాము. ప్రస్తుత రాజకీయ, ఆర్థిక పరిస్థితులలో, ఈ పోటీ ప్రపంచంలో తట్టుకొని నిలబడగలిగి పోరాడే శక్తి బలహీన వర్గాల వారికి లేదు. మనది సంక్షేమ రాజ్యం కాబట్టి బలహీన వర్గాలు కూడా ఈ రాష్ట్ర ప్రజలే కాబట్టి కేవలం వారికి ఎడ్యుకేషన్, ఎంప్లాయ్‌మెంట్‌లలో రిజర్వేషనే కాకుండా ఆర్థికపరమైన రిజర్వేషన్లను కూడా కల్పించాలి. అధ్యక్షా, మన గౌరవ ముఖ్యమంత్రి గారు జలయజ్ఞం వంటి అనేక వినూత్నమైన కార్యక్రమాలను చేపడుతున్నారు. ప్రపంచం మొత్తం మీ వైపు చూసే విధంగా చక్కటి కార్యక్రమాలను చేపడుతున్నారు. అందువల్ల మా ఈ కోరికను కూడా సహృదయంతో పరిశీలించమని రిక్వస్ట్ చేస్తున్నాను.

మనం అనేకమైన కన్‌స్ట్రక్షన్స్‌కు కాంట్రాక్టులను ఇస్తున్నాము. బలహీన వర్గాల వారిలో ఇంజనీరింగ్ వంటి వున్నత విద్యలు చదివి ఉద్యోగాలు లేక విలవిల్లాడుతున్నారు. బలహీన వర్గాలకు చెందిన విద్యార్హతలు కలిగిన నిరుద్యోగ యువతకు చిన్న చిన్న కాంట్రాక్టులను ఇచ్చి వారిని ప్రోత్సహించే విధంగా పంచాయతీరాజ్ మినిస్టర్ గారు కాని, ఇరిగేషన్ మంత్రి గారు కాని ఒక జి.ఒ.ను ఇస్తే నిరుద్యోగ బిసి యువత లాభపడతారని తమ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

మన రాష్ట్రంలో ఎస్.ఎఫ్.సి., ఎ.పి.ఐ.డి.సి. సంస్థలు వేలాది కోట్ల రూపాయలను పరిశ్రమలకు రుణాలుగా ఇస్తున్నాయి. ఈ పోటీ ప్రపంచంలో, ఈ మెకానిజమ్‌లో ఫిట్ కాలేక బలహీన వర్గాల వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారి దగ్గర స్కిల్స్ వున్నాయి, సిన్సియారిటీ, కమిట్‌మెంట్ వున్నాయి. కాబట్టి ఈ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఇచ్చే లోన్స్‌లో కొంత శాతాన్ని బలహీన వర్గాల వారికి ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

బి.సి. కార్పొరేషన్ నుంచి బలహీన వర్గాల వారికి ఎన్ని లోన్స్‌ను ఇస్తున్నాము ? హైర్ పద్ధతి మీద డిఫరెంట్ డిపార్ట్‌మెంట్స్ వారు కార్లను తీసుకుంటున్నారు. దాదాపు రు.25 నుంచి 30 కోట్ల వరకూ అద్దెలు కడుతున్నారు. ఆ వెహికిల్ రిక్వైర్‌మెంట్స్‌లో 75 శాతం మేరకు ఫుల్‌ఫిల్ చేసేలా వారికి లోన్స్ ఇచ్చి, ఆ కార్లను కార్పొరేషన్ వారే అద్దెకు తీసుకునేటట్లయితే చాలా మంది డ్రైవర్లు ఉద్యోగాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి వారికి ఆ సౌలభ్యం కల్పిస్తే ఉపయోగకరంగా వుంటుందని తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

అట్లాగే, కాంట్రాక్ట్స్‌లో ప్రీ క్వాలిఫికేషన్ క్లాజ్ పెట్టి బలహీన వర్గాల వారిని తీసేస్తున్నారు కాబట్టి, ఆ ప్రీ క్వాలిఫికేషన్‌ను రిలాక్స్ చేసి, బలహీన వర్గాల వారికి న్యాయం చేయమని కోరుతున్నాను.

అదే విధంగా బలహీన వర్గాల వారిలో ఎక్కువ మంది ఇటీవలి కాలంలో ఉన్నత విద్యలను అభ్యసిస్తున్నారు కాబట్టి మనం కేటాయించుకుంటున్న రు.300 కోట్ల బడ్జెట్ సరిపోదు. వారికి స్కాలర్‌షిప్పులూ, ఇంకా ఇతరత్రా సదుపాయాలు కల్పించాలి కాబట్టి వచ్చే సంవత్సరం బడ్జెట్‌ను కూడా పెంచాలని కోరుకుంటున్నాను.

ఆఖరుగా ఒక్క మాట ఏమిటంటే, రాజ్యాధికారం లేకపోతే పూర్తి న్యాయం జరగదని బలహీన వర్గాల వారు నమ్మారు ఒకాబట్టి ముస్లిమ్‌లకు 5 శాతం రిజర్వేషన్లను కల్పించి దేశంలో ముఖ్యమంత్రులందరూ తన వైపు చూసేలా మన గౌరవ ముఖ్యమంత్రి గారు చేసారు కాబట్టి మీరు స్పీకర్‌గా వున్న సమయంలోనే చట్టసభలలో బలహీన వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పించే

విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మ.12.50

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :–అధ్యక్షా, నేను కాంట్రవర్సీ చేయాలని కాదు. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి 50% ప్రజలకు సంబంధించిన సంక్షేమం గురించి ఇక్కడ చర్చిస్తున్నాము. కాంగ్రేస్ పార్టీ తరఫున మాట్లాడిన కొంత మంది సభ్యులు, ఆ పార్టీలో ఉన్న బలహీన వర్గాల ఎమ్.ఎల్.ఏ.లు, బి.సి.ల కోసం కొన్ని సూచనలు చేసి, ఏవిధంగా ప్రభుత్వం నుండి ఇంకా నిధులు తసుకురావచ్చా అనే విధంగా ప్రయత్నించాలి. ఈ వర్గాలకు ఎక్కువ నిధులు కేటాయింపు చేసేట్లుగా వత్తిడి తీసుకురావాలి. అంతే కాకుండా, వారి సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహిస్తే, దాన్ని ఎట్లా పరిష్కరించాలో సజషన్స్ చేస్తే బాగుంటుంది. మేము అపోజిషన్‌లో ఉన్నాము. మేమేదో బ్రహ్మాండమైన కార్యక్రమాలు చేశామని అనడం లేదు. మాకు చేతనైనంత వరకు చేశాము. ఇప్పుడు మీరు అధికారంలో ఉన్నారు. మీరిచ్చిన హామీలు చాలా ఉన్నాయి. ఇప్పుడు మాట్లాడిన వ్యక్తులు, మాట్లాడుతున్న తీరు చూస్తుంటే, తెలుగుదేశం వర్సెస్ కాంగ్రేస్‌గా ఉంది. అసలు సమస్య ఇది కాదు. బయట బి.సి.లు చాలా ఇబ్బందికరమైన పరిస్థితుల్లో ఉన్నారు. ఈ సభలో బి.సి. ఎం.ఎల్.ఏ.లు ఉన్నారు. వారి(కాంగ్రేస్) పరిస్థితి గురించి మాట్లాడిన, మా(తెలుగుదేశం) పరిస్థితి గురించి మాట్లాడినా ఏమీ సాధించలేము. మాకు సాధ్యమైన మేరకు, మా శక్తి మేరకు మేము మా పార్టీని ఒప్పిస్తూ చేసుకొంటాము. మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, మేము ఏ ఏ కార్యక్రమాలు చేశామో మాకు తెలుసు. ఈ రోజు వారు జీ.ఓ. 23ని వారు తెలిసో తెలియకో డిఫెండ్ చేస్తున్నారు. స్కాలర్‌షిప్స్ బ్రహ్మాండముగా అందుతున్నాయని అన్నారు. ఒక పర్యాయం లంఛ్ టైమ్‌లో ఐదుగురు బి.సి. ఎం.ఎల్.ఏ.లము కలిసి ప్రక్కనే ఉన్న హాస్టళ్లను చూసి వచ్చాము. వాటి పరిస్థితి ఎట్లా ఉందో మీకే తెలుస్తుంది. ఆ పిల్లలు అర్ధాకలితో ఎలా ఉన్నారో మీకే అర్థమౌతుంది. ఎంతమందికి స్కాలర్‌షిప్స్ ఇస్తున్నారని అడుగుతున్నాను. స్కాలర్‌షిప్స్ లేకుండా, ఎగ్జామినేషన్స్‌కి పోలేని పరిస్థితి ఉంది.

మిస్టర్ స్పీకర్ :– మీ అభిప్రాయాలు మీరుచెప్పారు. వారి అభిప్రాయాలు వారు చెప్పారు.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :–చర్చలు జరుగుతున్నప్పుడు ప్రభుత్వానికి వాస్తవాలు చెప్పాలి. ప్రభుత్వం పై వత్తిడి తీసకువచ్చి, వారికి మేలు జరిగేట్లు పనిచేయాలి. ఈ శాసనసభలో జరుగుతున్న చర్చల వల్ల ఏమి ప్రయోజనం పొందగల్గుతామా అని బయట ప్రజలు ఆదుర్దాతో చూస్తున్నారు. దీన్ని అర్థం చేసుకోకుండా, దీన్నేదో రాజకీయ డిబేట్ చేసేసి, సభలో చర్చించాము, మన పని అయిపోయిందని కూర్చొంటే ముఖ్యమంత్రి గారు సంతోషపడతారేమో నాకు తెలియదు, కానీ, బయట ప్రజలు సంతోష పడరని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. పార్థసారధి :– అధ్యక్షా, బి.సి.లకు పూర్తిగా న్యాయం జరిగిందని నేను చెప్పడం లేదు. రామకృష్ణుడు గారు అంత సేపు మాట్లాడినా బి.సి. వెల్ఫేర్‌కి ఇవి కావాలని స్పష్టంగా అడగలేదు. కానీ నేను చాలా విషయాలు అడిగాను. మీరు మా కృష్ణా జిల్లాకు రండి. మీరు అధికారంలో ఉన్నప్పుడు బిల్డింగ్స్ ఎట్లా ఉన్నాయో, మా పార్టీ అధికారంలో బి.సి. హాస్టల్ బిల్డింగ్స్ ఎలా కట్టామో వెళ్లి చూద్దము. దాదాపు 25% స్కాలర్‌షిప్ సొమ్ముని పెంచి బలహీన వర్గాల విద్యార్థులకు ఇవ్వబోతున్నాము. కావాలంటే మీరు రండి.

(అంతరాయం)

శ్రీ వై.రామకృష్ణుడు :– అధ్యక్షా, పార్థసారధి గారు నా పేరుని ప్రస్తావించారు. ఈ అంశాన్ని నేను కాంట్రవర్సీ చేయదలచుకోలేదు. నేను చేసిన ప్రసంగంలో బి.సి.ల గురించి ఏమీ కోరలేదని అన్నారు. నేను బి.సి.ల వెల్ఫేర్ నిమితం ప్రభుత్వాన్ని అనేక అంశాలపై కోరడం జరిగిందని చెప్పారు. ముఖ్యమంత్రి గారు చెపితే బాగుంటుంది. బి.సి.లకు అన్యాయం జరిగే జి.ఓ. 23ని

విత్‌డ్రాచేయాలని చెప్పాము. జి.ఓ. 76ని విత్‌డ్రా చేయమని చెప్పాము. బి.సి.ల బ్యాక్‌లాగ్ పోస్టులు 70 వేలు ఉన్నాయి. వాటిని భర్తీ చేస్తామని మ్యానిఫెస్టోలో చెప్పారు. వాటి గురించి చెప్పమని అడిగాము. ఇప్పుడు కూడా అడుగుతున్నాము. చెప్పమనండి.

శ్రీ కె.పార్థ సారధి :– అధ్యక్షా, జి.ఓ. 23 ప్రకారం Caste over inclusion గానీ, under inclusion గాని review చేస్తారు. అంతే కానీ తీసివేస్తారని ఎక్కడా చెప్పలేదు. వీరు తీసేస్తారు, తీసేస్తారని గ్లోబల్ ప్రచారం చేస్తున్నారు తప్ప మరొకటి కాదు. మీ ప్రభుత్వంలో బలహీన వర్గాల ఆర్థిక స్థాయి, సామాజిక స్థాయి పెరిగిందని అనుకొంటున్నారా, తీసివేయడానికి అని ప్రశ్నిస్తున్నాను. కేవలం గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని మనవి చేస్తున్నాను.

శ్రీ ఇ. రాజేందర్ (కమలాపూర్) :– అధ్యక్షా, ప్రపంచ వ్యాప్తంగా మతాలు, జాతులను చూశాము. కానీ భారతదేశంలో ఎన్నో కులాల వ్యవస్థ ఉంది. మన రాష్ట్రంలో 95 కులాల వారు ఉన్న మాట వాస్తవం. ఈ కులాలను బట్టి, వారి వేష భాషలను బట్టి, వారి ఆచార వ్యవహారాలను బట్టి ఈ రోజు నిర్ణయించే పరిస్థితి ఉంది. గతంలో ఏపార్టీ ఎన్ని సంవత్సరాలు పరిపాలించిందన్నది ముఖ్యం కాదు. హాస్టళ్లలో ఉన్న విద్యార్థుల పెదాలు ఎండిపోయి, ముఖాల్లో కళా కాంతులు లేకుండా పోతున్నాయి. ఈ ప్రభుత్వం మా కోసం ఎమి చేస్తుందా అని బి.సి. విద్యార్థులు ఎదురు చూస్తున్నారు. గ్రామీణ ప్రాంతల్లో కుల వృత్తులను పోగొట్టుకొన్న వెనుకబడిన కులాలకు చెందిన వారు, మన కోసం ప్రభుత్వం ఏమి చేస్తుందా అని చూస్తున్నారు. ఈ చర్చ సమర్థవంతంగా ఉపయోగ కరంగా జరగాలని కోరుతున్నాను. నిన్న, నేడు జరిగిన చర్చను చూస్తే 'ఆత్మ స్తుతి పరనింద' లాగా ఉంది. ఒకరి నొకరు విమర్శించుకొంటున్నారు. ఏ పార్టీ వారు అధికారంలో ఉన్నా వారు పార్టీలకు అతీతంగా ఏ ప్రజానీకంకోసం పని చేస్తామని చెపుతున్నామో, వారి కోసం రూపొందించిన పథకాలను సక్రమంగా అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని మా తెలంగాణా రాష్ట్ర సమితి పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాను. 95 కులాల్లో వైవిధ్యం ఉన్నా కొన్ని కామన్ ఫీచర్స్ ఉన్న విషయం తథ్యం. వెనుకబడిన కులాల ఆర్థిక పరమైన వనరులు లేవు. వారిపైన అణచివేత ఉంది. సాంస్కృతికంగా కానీ, ఆర్థికంగా కానీ, రాజకీయంగా గానీ వారిలో డెవలప్‌మెంట్ లేదు. స్వాతంత్ర్యం కంటే ముందు నుండి హరిజన గిరిజనులు పోరాటం చేశారు. వారి హక్కుల కోసం వెనుకబడిన వర్గాల వారు కూడా ఉద్యమాలు నడిపారు. ఈ మాట సత్యం. శ్రీ రామ్ మనోహర్ లోహియా, డా. బి.ఆర్. అంబేద్కర్, కమ్యూనిస్ట్ నాయకులు, అన్ని రకాల వారు, వెనుకబడిన వర్గాల వారికి న్యాయం చేయాలని పోరాడారు. అంబేద్కర్‌గారు భారత రాజ్యాంగాన్ని రాసిన కాలంలో కేవలం హరిజనులు, గిరిజనులకు మాత్రమే రిజర్వేషన్ కల్పించారు తప్ప, వెనుకబడినకులాల కోసం రిజర్వేషన్ కల్పించ లేదు. కానీ ఒక మాట చెప్పారు. తెల్ల వారి నుండి మనకు స్వాతంత్ర్యం వస్తోంది కాబట్టి, అధికారం మన దగ్గర ఉంటుంది. దానితో గ్రామీణ ప్రజానీకాన్ని అన్ని విషయాల్లో ముందుకు తీసుకు వెళ్లవచ్చని, అన్ని వర్గాల ప్రజలను సమిష్టిగా ముందుకు తీసుకువెళ్లి, ఈ పేదరికం, అణచి వేత వంటి డిస్ప్యారిటీస్ తగ్గించ వచ్చని ఆనాడు అంబేద్కర్ అనుకొని వారి కోసం రిజర్వేషన్ పెట్టి, వెనుకబడిన వర్గాల వారి కోసం కొన్ని ఆర్టికల్స్‌లో స్పష్టంగా చెప్పడం జరిగింది. ఆర్టికల్ 39 బి, ఆర్టికల్ 39 సి, ఆర్టికల్ 41,46,48 లలో ఏమి చెప్పారు. తప్పకుండా ఈ అభివృద్ధి వీటితోనే జరగాలి. అన్ని వర్గాల ప్రజలను ముందుకు తీసుకు వెళ్లే పరిస్థితిలో జరగాలి. పని హక్కు తప్పకుండా కల్పించాలి. వెనుకబడిన వర్గాలను సమున్నతంగా అభివృద్ధి చేయాలి. వారిని ముందుకు తీసుకువెళ్లకపోతే డెవలప్‌మెంట్ కాదు అందుకే, development with equal justice అనే పద్ధతిలో ఈచట్టాలు సూచిస్తున్నాయి. 1970 ముందు రాజభరణాల రద్దు కానీ ఇతరత్రా చట్టాలు సామాజికంగా, ఒక సోషల్ యాంగిల్‌లో ఫ్రేమ్ చేశారు. పది, ఇరవై సంవత్సరాల తరువాత తప్పకుండాఈ దేశం ముందుకు పోతుందని అంబేద్కర్ గారు కలలు కన్నారు. కాని దానికి విరుద్ధంగా వెనుకబడిన వర్గాల్లో డిస్ప్యారిటీస్ పెరుగుతున్నాయి. అంతరాలు పెరిగిపోయాయి. వారు మరింత పేదలుగా మారిపోయారు. ప్రభుత్వాలు ఈ వర్గాలకు న్యాయం, సహాయం చేయకపోతే ప్రజలు క్షమించరని అనుకొన్న సందర్భంలోనే అనంతరామన్ కమీషన్ వేయడం జరిగింది. సుదీర్ఘంగా చర్చ జరిగిన తరువాత వారుచాలా సూచనలు చేశారు. వీటిలో ప్రధానమైనవి విద్యా, ఉద్యోగాల్లో తప్పకుండా, వెనుకబడిన వర్గాల వారికి రిజర్వేషన్ కల్పించాలని చెప్పడం జరిగింది.

మ.1.00

రెండవది, అతి ముఖ్యమైన విషయం. బిసి క్లాసెస్ విద్యార్థులకు తప్పకుండా ప్రతి తాలూకాలో ఒక హాస్టల్ నిర్మించాలని చెప్పడం జరిగింది. అదే విధంగా స్కాలరుషిప్పు ఇవ్వాలని సూచనలు చేయడం జరిగింది. ఇంకొక విషయం కూడా చెప్పింది. ప్రభుత్వంలో 10 సంవత్సరాలకు దీనిని పూర్తిగా సమీక్షించి, దానిలోని విధి విధానాలు చర్యల వల్ల ఎలాంటి లాభాలు ఉన్నాయో వాటిని తీసుకుని ముందుకు పోవాలని సమీక్షించాలని చెప్పడం వల్ల దానిలో భాగంగా మురళీధర రావు కమిషను కూడా 1982వ సంవత్సరంలో వేయడం జరిగింది. కమిషను అప్పుడు స్పష్టంగా స్టడీ చేయలేదు. కేవలం 25 శాతం రిజర్వేషను ఆ వర్గాలకు సరిపోవడం లేదని, తప్పకుండా 44 శాతం రిజర్వేషను కల్పించాలని అప్పుడు గాని ఈ వర్గాలు ముందుకు పోవని వారు చెప్పారు. అంతేకాదు, ప్రతి మండలానికి ఒక హాస్టలు నిర్మించాలని చెప్పారు. రెండవది, అన్ని రకాల ఫీజులను మాఫీ చేయాలని చెప్పడం జరిగింది. అన్నిటి కంటే ఆ నాడు కులాల గురించి చెప్పారు మురళీధర రావు గారు స్పష్టంగా. ఈ రాష్ట్రంలో గాని దేశంలో గాని కేటాయించిన బడ్జెటులో తప్పకుండా 10 శాతం ఈ వర్గాలకు కేటాయించాలని, లేకపోతే వీరు ముందుకు రారని చెప్పడం జరిగింది. దురదృష్టవశాత్తు అప్పుడు ఉన్న కమిషను అనంతరాము కమిషను, మురళీధరరావు కమిషనుకు గాని చట్టబద్ధత లేని కారణంగా వారు చెప్పిన సమస్యలను ఆనాడు తు.చ. తప్పకుండా పాటించలేదు. ఆనాడు బడ్జెటులో వారు వీటికి సంబంధించిన ఆర్థిక సామాజిక అసమానతలను గురించి జనాభా గురించి పూర్తి సమాచారం ఇవ్వలేని కారణంగా దీనిని కూడా కొట్టి వేశారు అన్న విషయం వాస్తవమా? కాని నాడు ఆ కమిషన్లకు చట్టబద్ధత కల్పిస్తే తప్పకుండా ఈనాడు వాళ్లకు 44 శాతం రిజర్వేషన్సు వచ్చి ఉండేవి. ఈ రోజు ఈచర్చ చేయవలసిన అవసరం ఉండేది కాదు.

పుట్టస్వామి కమిషను అవసరం ఉంది. అది కూడా 8 నుంచి 9 సంవత్సరాలు స్టడీ చేసినప్పటికీ ఒక్క రిపోర్టు సబ్మిట్ చేయలేదు. ఇప్పుడు సుబ్రహ్మణ్యం కమిషను వేయడం జరిగింది. ఇప్పటికైనా అవసరమైన విధంగా మానవతా హక్కుల కమిషను, మహిళా కమిషను, ఎస్‌సి ఎస్‌టిల కమిషను ఎలా అయితే ఉన్నాయో ఆ విధంగా బిసి లకు తప్పకుండా కమిషను ఏర్పాటు చేసి దానికి చట్టబద్ధత కల్పించాలి. ఇప్పుడు మనం కన్‌ఫ్యూజన్‌లో ఉన్నాము. బి.సి.ల జనాభా ఎంత అనే దానిని గురించి. 35, 45, 52 శాతమా? జనాభా ఎంత అన్నది స్పష్టంగా చెప్పలేని దుస్థితిలో ఉన్నాము. దానిని ఒకసారి అర్థం చేసుకోవాలి. దీనిని పార్టీలకు అతీతంగా తప్పకుండా వారి జనాభాను స్టడీ చేయడం, దానికి చట్టబద్ధత కల్పించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. వాటికి సంబంధించిన డబ్బును కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

స్కాలరుషిప్పుల విషయంలో ఈ రోజు, గతంలో ఈ పరిస్థితి ఉంది. ఈ రోజు మాలాంటి వాళ్లము చాలా మంది, నేను కూడా హాస్టలులోనే పెరిగాము. అక్కడ హాస్టలులో బాధలను తలచుకుంటే నన్ను కదిలిస్తే దుఃఖం కలుగుతుంది. ఎందుకు చెబుతున్నానంటే, 1977వ సంవత్సరంలో ఆనాడు నేను హాస్టలులో ఉన్నపుడు మాకు రెండు పూటలా భోజనానికి రూ.40 ఇచ్చేవారు. అంటే రూ.1.33 భోజనానికి. ఆనాటి మా పరిస్థితిని మీరు అర్థం చేసుకోండి. ఇప్పుడు అవి జోక్సు అవుతున్నాయి. ఎక్కడైనా స్కూలుకు పోయి, విద్యార్థుల పక్కన నిలబడితే ఈ విద్యార్థులు ఎవరో గుర్తించే వారు. సోషల్ వెల్ఫేర్ విద్యార్థులని ఆ నాడు గుర్తించే పరిస్థితి ఎందుకు ఉంది? మా మొఖాలలో కళ ఉండేది కాదు. మా కళ్లల్లో రక్తం ఉండేది కాదు. అంటే కేవలం మా బ్రతుకులు ఎలా ఉన్నాయో మాకే తెలుసు. అతి విచిత్రం. ఆనాడు రూ.40 మాకు ఇస్తూ వుంటే చెన్నారెడ్డి గారి కాలంలో అప్పటికి పిల్లలుగా ఉన్న మేము అర్ధనగ్నంగా మాకు ప్రభుత్వం ఇచ్చిన ప్లేట్లు, గ్లాసులు పట్టుకుని మాకు అన్నం కావాలని కోఠి నుంచి పెద్ద ఎత్తున ధర్నా చేస్తూ వారి వద్దకు వచ్చి రూ.40 నుంచి రూ. 80కి పెంచమని అడిగి, రూ.80 తెచ్చుకున్న చరిత్ర మాది.

ఈ రోజు బి.సి.లకు రూ.300 కోట్లు ఇస్తున్నాము, లేదా రూ.263 కోట్లు ఇస్తున్నాము అనేది, సబబు కాదు. తప్పకుండా మురళీధరరావు కమిషను ఏం సలహాలు ఇచ్చిందో వాటిని అమలు చేసి, బి.సి. వెల్ఫేరు బడ్జెటులో 10 శాతం కేటాయించాలి.

ప్రభుత్వం హాస్టల్సును ఇంకా పెట్టాలి. ఒకవైపు ఎక్స్‌పెరిమెంట్సు చేశారు. స్కూల్సు హాస్టల్సు కలిపి పెట్టారు. ఆ విధంగా ఎక్కడైతే పెట్టారో అక్కడ విద్యలో మంచి ఫలితాలు వచ్చాయి. అది సత్యం. దానిని మేము గ్రహించాము. మొత్తం 3 వేల హాస్టల్సు కావలసి ఉంటే ఇప్పటికీ 1,430 హాస్టల్సు ఉన్నాయి. మొత్తం గవర్నమెంటు మెయిన్‌టైన్ చేసే హాస్టల్సు ఉండేవి. తర్వాత స్టూడెంట్స్ మెయిన్‌టైన్ చేసే హాస్టల్సు వచ్చాయి. ఈరోజు కేవలం స్కాలరుషిప్పు మాత్రమే ఇస్తున్నారు. ఇది ఎంతవరకూ న్యాయము? తప్పకుండా వారికి ఇచ్చే ఫీజులు, స్కాలరుషిప్పులు అన్‌కండిషనల్‌గా ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికీ ఎలిజిబిలిటీ కలిగిన వారికి స్కాలరుషిప్పులు ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలియజేస్తున్నాను.

కేవలం శారీరక శ్రమ మీద బ్రతికే రోజులు కావు. ప్రపంచీకరణ జరిగింది. గ్లోబలైజేషను జరిగింది. సైన్స్ అండ్ టెక్నాలజీలో ముందుకు పోతున్నది. గ్రామీణ ప్రజానీకానికి ఆ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆ గ్లోబలైజేషను ఉందన్న విషయాన్ని శోధించకుండా వాళ్ల బ్రతుకులకు అన్వయించుకునే విధంగా డెవలప్‌మెంటు రావడానికి ఆస్కారం లేదు కాబట్టి కేవలం వాళ్లకు కుక్కకు బొక్క వేయడం లాగా ఇది ఇచ్చే బిచ్చంగా కాకుండా ఆ విషయంలో ఫలాలు ప్రజానీకానికి అందుబాటులోకి రావాలంటే నిబంధనలు తప్పకుండా పెట్టి, నిర్బంధ విద్య ఏర్పాటు చేయాలి. అదే కాకుండా ఇంటర్మీడియెట్, డిగ్రీ వరకు చదువుకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలియజేస్తున్నాను.

కులవృత్తుల వెల్ఫేర్‌కు సంబంధించిన విషయాలు చూస్తే, ఈ కుల వృత్తులలో దారుణమైన పరిస్థితి ఉంది. ఒకప్పుడు అగ్గిపెట్టెలో పెట్టగలిగిన చీర నేయగలిగిన ప్రపంచ చరిత్ర కలిగిన ఒక గొప్ప దేశం మనది. అంతేకాదు, కుల వృత్తి వలన ఈనాడు చాలామంది డెవలప్‌మెంటు జరిగిందని చెబుతున్నారు. నేను చెబుతున్నాను, అందరికీ చాలా కోరికలు ఉం టాయి. ఎ.సి. రూమ్సులో ఉండాలని ప్రతి వాడికి కోరిక ఉంటుంది. మంచి స్కూలులో చదువుకోవాలని కోరిక ఉంటుంది. మనది భారత దేశం. అమెరికా కాదు. జపాన్ కాదు. కులాల మధ్య వైవిధ్యం, ఆర్థిక విధానం, ప్రామాణికంగా మన భౌగోళిక పరిస్థితి, ఫిజికల్ పరిస్థితులకు అనుగుణంగా ఉండాలి తప్ప మెకానికల్‌గా చట్టాలు వస్తున్నాయి. వాటిని తు.చ. తప్పకుండా అమలు చేయాలి గాని, దుర్మార్గంగా చేస్తే సమస్యకు పరిష్కారం దొరకదని ప్రభుత్వం గ్రహించాలని తమ ద్వారా ప్రభుత్వానికి నేను తెలియజేస్తున్నాను.

మత్స్యకారుల విషయంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా, అందుకు అన్ని రకాలుగా సపోర్టు ఇచ్చినా నిర్విరామంగా ఆత్మహత్యలు ఎందుకు కొనసాగుతున్నాయో ఈ సందర్భంగా అడుగుతున్నాను. చైనాలో చూస్తే, వాళ్లు కుల వృత్తికి అనుబంధంగా బేస్ చేసుకుని, ఎస్‌టి లకు ఇన్‌పుట్ చేశారు. సబ్సిడీ ఇచ్చారు. ఎంతో డబ్బు ఖర్చు అయినా దానిని వారు వృత్తి గానే చేసుకుని ముందుకు పోతున్నారు. కాబట్టి ఆ వైవిధ్యం అక్కడ లేదు. కాని మన దేశంలో కేవలం తెలివి ఉండే వారికే డబ్బు అన్న కాన్‌సెప్టు ఉంది. ఒకటి మాత్రం మరచిపోకూడదు. మన దేశం, మన దేశ రాజ్యాంగంలోని రాజకీయ సామాజిక స్పృహను మనం విడిచిపెట్టక పోవడం, ఆ విధంగా సామాజికంగా ముందుకు పోకపోతే మనకు పుట్టగతులు ఉండవని, వీటికి ఈ రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు కారణమని ఎరగాలని నేను మనవి చేస్తున్నాను. ఇది ప్రధానం కాదు. ఈ రోజు సీరియస్‌గా డిబేట్ జరపండి. వాటిని అన్ని రాజకీయ పార్టీలు తు.చ. తప్పకుండా పాటించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. చేపల వృత్తి విషయంలో ఎలాంటి సీడ్ ఇస్తున్నారు? ఈ రోజు వాళ్ల కోసం ఒక కార్పొరేషను ఉంది. దాని దగ్గరకు వెళ్లి, అయ్యా నేను ఎమ్మెల్యేను. మాకు సహాయం చేయండని అడిగితే, మాకు సీడ్ ఖర్చు తప్ప ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు అన్నారు. అదే విధంగా మత్స్యకార్మికుల సొసైటీ ఛైర్మన్, ఇతర సొసైటీల ఛైర్మన్లు రాష్ట్ర ప్రభుత్వం, గత ప్రభుత్వం, పాలకమండలి వారికి ఏమీ సమకూర్చడం లేదు. ఆ విధంగా నిధులు సమకూర్చి సహాయ సహకారాలు ఇవ్వాలి. బి.సి. కార్పొరేషనుకు ఇచ్చిన నిధులు రూ.48.12 కోట్లు 50 శాతం అంటున్నాము. మొన్న మైనారిటీ వెల్ఫేర్ చర్చ వచ్చినపుడు సి.ఎం. గారు ఈ రోజు జరుగుతున్న డెవలప్‌మెంటు భారం కదా అన్నారు.

మ.1.10

(శ్రీ యు. పుర్షుత్తమ రెడ్డి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

కాని ఇంకో సత్యం ఏమంటే ఇవాళ ఆర్థికపరమైన ఎన్నో రకాలు బాధలు ఉంటాయి. చర్చ పెట్టిన తరువాత ఆ వర్గాలకు సముచితమైనటువంటి లోన్సు ఇవ్వకపోతే సహాయం చేయకపోతే వాళ్ల కాళ్ల మీద వాళ్లు బ్రతికేటటువంటి వ్యవస్థ ఎట్లా చేయగలము. భారతదేశం లోపల మొట్టమొదటి సారిగా భూపాల్ డిక్లరేషన్ చేశారు. దీనికి సంబంధించి అప్పుడు దిగ్విజయసింగ్‌గారు చాలా గొప్పగా ప్రజలలో ఉన్నటువంటి మేధావివర్గంతో చర్చపెట్టి ఈ వర్గాలను ఏవిధంగా ముందుకు తీసుకురాగలమని చర్చ పెట్టి పెద్ద మొసాయిదాను మన దేశానికి అందించిన చరిత్ర వారికి ఉన్నది. భూపాల్ డిక్లరేషన్‌లో సూచనలు చేసినారు తప్పకుండా దానిని మనం చదువుకొని పాటించవలసిన అవసరం వుందని చెప్పి తమరి ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఇంకా ప్రమాదకరమైన పరిస్థితి కొనసాగుతున్నది . స్థానికసంస్థల ఎన్నికలలో రిజర్వేషన్సు ఉన్నాయి. మొన్న ఎన్నికలలో ఒక్క బిసి అభ్యర్థి కూడా దొరకలేదు. ఎందుకని అని ప్రజలను అడిగినాము. జండా పట్టుకున్న వాళ్ల కమిట్‌మెంటు ఉన్న వాళ్లను మనం నిలబెట్టాలి కదా అంటే, లేదు అన్నా అట్లా కాదు డబ్బు వుంటేనే తప్ప ఎన్నికలలో గెలవలేని పరిస్థితి వచ్చింది అని అన్నారు.. ఇవాళ చట్ట సభలలో రిజర్వేషన్సు లేకపోయినప్పటికి కూడా డబ్బు వుంటే కాని చట్ట సభలకు ఎన్నిక కాని దుర్మార్గం పరిస్థితి రాబోతుంది. ఒకవేల అన్నీ పార్టీలు ఏకమై ఈ వర్గాలకు తప్పకుండా పార్టీల పరంగా ఇంత రిజర్వేషన్ ఇస్తేనే వాళ్లు చట్ట సభల్లో ఎన్‌టర్ కాని విషయాన్ని పరిగణలోకి తీసుకోవలసిన అవసరం వున్నదని చెప్పి తమరి ద్వారా మనవిచేస్తున్నాను. ఎందుకంటే డబ్బు ఉన్న వాళ్లు రావాలంటే ఈ వర్గాలు రోజు రోజుకు తగ్గిపోయే పరిస్థితి వస్తుంది. ఇవాళ 50 శాతం జనాభాలో అసెంబ్లీలో ఎంత శాతం ఎంఎల్‌ఏలు ఉన్నది ఒకసారి చెప్పవలసిన అవసరం వున్నదని నేను మనవిచేస్తున్నాను. వేర్ దేరీజ్ పవర్ దేరీజ్ మనీ అన్నట్టుగా ఇవాళ రాజ్యాధికారం ఏమిచెప్పింది ఇంపార్టెంటు కాదు, రాజ్యాధికారం ఎవరి చేతుల్లో ఉన్నది కూడా చాలా ఇంపార్టెంటు క్రైటేరియా, అందుకనే ఇవాళ అధికారంలోకి రాకుండా వాళ్ల బ్రతుకులు వాళ్ల ప్రజల బ్రతుకులు బాగుపడడానికి ఆస్కారం లేదు. కాబట్టి ఆ కోణం లోపల అన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నం చేయాలని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఉదాహరణకు చెబుతున్నాను. ఇవాళ స్కాలర్‌షిప్పు 250 రూపాయలు ఇస్తున్నారు. నిన్న , ఇవాళ పేపర్లో రాసినారు హాస్టల్ విద్యార్థులకు జబ్బులు వస్తున్నాయని, రోగాలు వస్తాన్నాయని చెబుతున్నారు. 250 రూపాయలు అంటే పూటకు మూడు రూపాయలు, ఇవాళ మూడు రూపాయలు అంటే ఒక్క మూడు రూపాయలు పెడితే ఒక్క సిగరెట్టు వచ్చే పరిస్థితి లేదు. మూడు రూపాయల ఇస్తే పాన్‌పరాగ్ వచ్చే పరిస్థితి లేదు. అందుకని వాళ్ల స్కాలర్‌షిప్పు తప్పకుండా పెంచవలసిన అవసరం వున్నది. అన్ని రకాలుగా సౌకర్యాలు మెరుగుపర్చి ఆ వర్గాలను ముందుకు తీసుకుపోవాలని చెప్పి మీ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ నమస్కరిస్తున్నాను.

చైర్మన్: థ్యాంక్యూ

శ్రీ నోముల నర్సింహయ్య : మీరు చైర్‌లో ఉన్నందుకు ముందుగా మీకు ధన్యవాదాలు. నేను మంత్రిగారిని కోరేది ఏమంటే మంత్రిగారు ఎక్కడో బయట ఉన్నారు, ఆంధ్రప్రదేశ్‌లో లేరు కాబట్టి నోట్ ఇచ్చుకోలేకపోయామని ప్రభుత్వం వైపు నుంచి చెప్పారు. ఇది పాత నోటే తమరికి పంపీయమంటే ఇది అయిపోయినాక తరువాత పంపిస్తాను. ఇది కొత్త నోట్, నేను అనేది ఏమంటే పాలకులు మారుతున్నట్టుగానే కుర్చీలు మారిన తరువాత మాట మారుతున్నట్లుగానే కనీసం వీటిలో సంక్షేమం ఏమన్నా చేసివుంటే మీరు ఇచ్చిన నోటు మారుతుంది. కాని కుర్చీలు మారుతున్నాయి, మాట మారుతుంది తప్ప వీళ్ల సంక్షేమం మారడం లేదు. అందుకనే రోనియో చేసి ఇచ్చిన నోట్ ఇచ్చివేయడం ఇది అత్యంత బాధాకరం . ఈరోజు ఉన్న పరిస్థితులలో బిసిలు అంటే ఎదో కరివేపాకు లాగా మీకు తెలుసు, ఆడకూతుర్లు కూర ఉడికేటప్పుడు కరివేపాకు పోపులో వేస్తారు, వేసిన తరువాత తినేటప్పుడు ఎవ్వరు చూడరు. అది తినే వాళ్ల ప్రక్కన పడిపోతుంది. ఎన్నికలప్పుడు మాత్రమేఈ వర్గాల మీద పాలకులకు తొందర వుంటుంది. అందుకని ఆలోచించాలి, పరిష్కారం ఏమి అన్నది సూచనలు, రెండు మూడు దృక్కోణాలు చూడాల్సిన అవసరం వున్నది. 50, 52 శాతం జనాభా అంటున్నారు. ఇప్పుడు నిదర్శనం ఏమిటాయ్యా ఎక్కడ అవసరాలు,

ఇప్పుడు కంకణం కట్టుకొని  అద్దంలో చూడవలసిన అవసరం లేదు. మన హౌస్‌లో  బిసిలు సగానికి లేరు దానికి అనేక కారణాలు నేను అటుపోను. ఆ రకంగా రావాలంటే సామాజిక దృక్పథమే కాదు  మొట్టమొదట  ఆర్థికపరమైన దృక్పథం కావాలి . ఇవాళ అందరికి విద్య కావాలి. విద్య తరువాత రాజకీయ వెసులుబాటు కావాలి. వీటిని ఒకసారి  పరిశీలిస్తే ఎంత  అధ్వాన్నంగా వున్నదో మన రామకృష్ణుడుగారు చెప్పారు.  5 సంవత్సరాలు వారి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఫైనాన్సు మంత్రిగా వుండిన అనుభవంతో లెక్కలు చెప్పారు.   నేను లెక్కలు ఎక్కువ చెప్పను. వారు చేసింది అణగారిన వెనుకబడిన వర్గాలకు అన్యాయం జరిగింది. కొద్దో గొప్పో లాభం  జరగలేదని చెప్పను. రాజకీయంగా లాభం ఎప్పుడు జరిగింది మండల్ కమీషన్ వచ్చిన తరువాత  30,40 సంవత్సరాలు ఉన్న సర్పంచిని ప్రక్కన పెట్టేసి పేదలు సర్పంచులుగా వచ్చినారు మీకు తెలుసు.  రిజర్వేషన్ వున్నది, మండల క మీషన్ వుంది కాబట్టి. అంతకుపూర్వం  మహానుభావుడు ఎన్.టి.రామారావుగారు పంచాయితీ వ్యవస్థలో మండల  ప్రెసిడెంట్సును పెడితే  నాబోటి వాళ్లు  ఆ రకంగా రాజకీయాల్లోకి ఎన్‌టర్ అయినారు.

ము.1.20

ఇప్పుడు వారిని బాగుచేయాలనే తలంపు ప్రభుత్వానికి ఉన్నదని పెద్దలు రాజశేఖరరెడ్డిగారు ఘంటాపథంగా అన్నారు. అభివృద్ధిచేసి తీరతామని అన్నారు.  ఆ కమిట్‌మెంట్ ఉండాలి.  ఏదైనా వచ్చినప్పుడు మొట్టమొదటిగా త్యాగాలు చేసినవారు వీరే. దొడ్ల కొమరయ్యగారిగురించి తమకు బాగా తెలుసు.  4,000 మందికి పైగా బలిదానం అయిన విషయం తమకు తెలుసు. దాంట్లో సగానికి పైగా దళితులే ఉన్నారు.  ఈనాడు పల్లకీ మోస్తున్నవారు, బలిదానం అవుతున్నవారు ఎవరు?  నక్సలైట్లు మొదలు ఫ్యాక్షన్ గ్రూప్‌లలో ఉండేవారిలో ఎక్కువమంది బి.సి.లే.  దీనికి కారణం ఏమిటి?  ఉపాధి, ఆర్థిక వెసులుబాటు, తగిన అవకాశాలు లేకపోవటమే.  ఈ కోణంనుండి కూడా ఆలోచించాలి.

పెద్దలు రాజశేఖరరెడ్డిగారు ప్రాజెక్ట్‌లు కడుతున్నారు.  అయితే 90% భూమి 10% మంది చేతుల్లో ఉన్న విషయం మరచిపోకూడదు.  అత్యధికంగా మిగిలి ఉన్న ప్రజలచేతుల్లో 10% భూమి మాత్రమే  ఉన్నది.  ప్రాజెక్ట్‌లవల్ల లాభం ఏమిటి? ప్రాజెక్ట్‌లలో కూలిపనులు, ఇతర పనులు చేయటానికి పనికివస్తారు.  ఆకలిచావులు చావకుండా అంతో, ఇంతో ఉంటారు. మిర్యాలగూడానే మాకు నిదర్శనం.  ఆనాడు మా కూలీలు అర్థాకలితో ఉండి వరి అన్నం కూడా తినేవారు కాదు.  ఈనాడు సాగర్ వచ్చిన తరువాత రైతులు, కూలీలు వరి అన్నం తింటున్నారు.  నేను అడిగేది ఆ అభివృద్ధి కాదు.  ఆ ప్రాజెక్ట్‌లు వచ్చేంతవరకు బి.సి.ల సంక్షేమ కార్యక్రమాలపై శ్రద్ధపెట్టాలి. It is a first aid. డాక్టర్‌గా ముఖ్యమంత్రిగారికి బాగా తెలుసు.  ఫస్ట్ ఎయిడ్ ట్రీట్‌మెంట్ ఇవ్వకపోతే బ్లడ్ మొత్తం పోయిన తరువాత వారు బ్రతకరు.  వారిలో బ్లడ్ ఉండాలంటే సంక్షేమ కార్యక్రమాలు ఉండితీరాలి.  వారేమి చేశారు, వీరేమి చేశారు, ఎటుపోయారనేది కాదు.  ఫస్ట్ ఎయిడ్ కోసం సంక్షేమ కార్యక్రమాలు అవసరం.  సన్న, చిన్నకారు రైతుల శ్రేయస్సు ఎవరైనా చుడాలి.  ఆ దిశలో ఆలోచించాలి.  వారి పరిస్థితి నేడు అత్యంత బాధాకరంగా ఉన్నది.  రామకృష్ణుడుగారి కాలంలో వెసులుబాటు ఎక్కువ ఉంది, తక్కువ ఉంది, ఎన్.టి.ఆర్.గారు బాగా చేశారని కాదు.  మీరు ఇచ్చింది ఎంతో ఒక్కసారి చూడండి.  2003-04లో రూ.403 కోట్లు ఇవ్వగా 2004-05లో అది రూ.283 కోట్లకు అనగా రూ.120 కోట్ల తక్కువకు పడిపోయింది.  మీరు ఇవ్వవలసిన ప్రాథమిక చికిత్స అందక అసలే కునారిల్లుతున్న వారి బ్రతుకులు ఆరిపోయే పరిస్థితికి వచ్చాయి.  డి. శ్రీనివాస్‌గారికి బాగా తెలుసు.  పిండి లేకుండా రొట్టె చేయలేము.  పిండి కావాలి.  బడ్జెట్ లేకుండా అది చేస్తాము, ఇది చేస్తామంటే కుదరదు.  బడ్జెటరీ ఎలొకేషన్స్ ఎక్కడ ఉన్నాయో ఒక్కసారి గమనించండి.  బి.సి.లకు రూ.60 కోట్లు ఇస్తామని ఇప్పటిదాకా ఇచ్చింది ఎంతంటే రూ.2.7 లక్షలు అంటే సుమారు రెండున్నర లక్షలు మాత్రమే.  బెల్లం అరచేతిలోపెట్టి మోచేతితో నాకితే అందుతుందా?  ఆర్థికపరమైన వెసులుబాటుకు ఇది మార్గం కాదు.  హాండ్లూమ్ క్రెడిట్ కార్డ్స్ గవర్నమెంట్ అత్యంత ఉత్సాహపూరితంగా మొదలుపెట్టింది.  ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఇస్తున్నవారితో కలిపి ఈమధ్యనే ముఖ్యమంత్రిగారు రెవ్యూచేశారు. 23 జిల్లాలకు 30,000 క్రెడిట్‌కార్డ్స్ ఇస్తామని అన్నారు.  మన జిల్లాకు, నల్గొండ జిల్లాకు 3,000 ఇస్తామన్నారు. ఆ 30,000లలో కూడా వీరు గుర్తించింది 29,678 మాత్రమే.  అందులో వచ్చినవి 31 మాత్రమే.  6,550 మందికి 30,000 ఇస్తామంటే మీరు

ఇచ్చేది 12% క్రెడిట్ కార్డ్సా? ఇది అత్యంత బాధాకరం. మీరు ఇస్తామన్నదే కదా? ఎందుకు ఇవ్వలేకపోతున్నారు? రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా సుమారు లక్ష కోట్ల రూపాయల బ్యాంక్ సొమ్మును పెద్దలు ఎగేశారు. ఎందుకు వారిని కంట్రోల్ చేయలేకపోతున్నారు? ఇది అతి మీగర్ ఎమౌంట్.

పి.ఎమ్.ఆర్.వై. క్రింద చాలా ఇచ్చామని చెబుతున్నారు. పరిశీలనచేస్తే రాష్ట్రవ్యాప్తంగా 1,495 కాగా అందులో గ్రౌండ్ అయినవి 638 మాత్రమే. ఇది నేను ఇచ్చిన లెక్క కాదు. ప్రభుత్వానికి సంబంధించిన ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఇచ్చిన లెక్క ఇది. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో బి.సి.లకు సంబందించి, బ్యాంక్ లింకేజ్ అనేది చిన్నది కాదు. వీరు 6,715 మందికి ఒప్పుకున్నారు. వీరికి అయినది ఎంతంటే 632 మాత్రమే. ఈ 632 మంది మాత్రమే ఇస్తే ఎట్లా అవుతుంది? మీరు ఇస్తున్న ఫైనాన్షియల్ అసిస్టెన్స్ చాలా అధ్వాన్నంగా ఉన్నది. మీరు చెబుతున్నారు. రాజీవ్ అభ్యుదయ యోజనక్రింద రూ.1300 కోట్లు ఖర్చుపెడుతున్నామని అంటున్నారు. బ్యాంకర్స్ ఈ పరిస్థితుల్లో ఉంటే ఎట్లా ఖర్చుపెడతారు? డైరెక్ట్ లోనింగ్ లేకుండా, బడ్జెట్‌లో డబ్బులేకుండా ఎట్లా ఖర్చుపెడతారు?

బి.సి. వెల్ఫేర్‌కు సంబంధించి బి.సి. కార్పొరేషన్‌కు కేటాయిస్తున్న ఉపకార వేతనాలను ఒక్కసారి చూడండి. మీ నియోజకవర్గానికి వెళ్లినప్పుడు ఈ బాధలు మీరు కూడా చూస్తున్నారు. ఇప్పటివరకు ఉపకార వేతనాల కోసం 3,34,000 మంది దరఖాస్తులు పెట్టుకుంటే 1,83,000 మందికి మాత్రమే వచ్చాయి. 1,51,629 మంది రాలేదు. ఇదెట్లా అవుతుంది? ఉపకార వేతనాలు ఇవ్వకపోతే వీరెట్లా మిగులుతారు? రీఇంబర్స్‌మెంట్ విషయానికి వస్తే 3,20,000 మందికి ఇవ్వవలసి ఉండగా కేవలం 24,000 మందికి మాత్రమే ఇచ్చారు. అంటే దాదాపు 3 లక్షలమందికి ఇవ్వలేదు. అంటే 52% జనాభా ఉన్నటువంటి అణగారిన వర్గాలను ఎంత చిన్నచూపు చూస్తున్నారో అర్థంచేసుకోవాలి. సమాజానికి ఊడిగం చేస్తున్నవారు ఎవరు? చాకలి, మంగలి, కమ్మరి లేకపోతే మనం తెల్లగా ఉంటామా? వీరికి మనం ఇస్తున్న బహుమతి ఏమిటి? చట్ట సభలలో ఉన్నవారు దీనిని గుర్తించాలి. 5 సంవత్సరాలు సీటులో కదలకుండా కూర్చుంటామంటే కాదు. మెడికల్ రీఇంబర్స్‌మెంట్ ఒప్పుకోని కారణంగా 780 మంది ఇంజనీరింగ్, మెడికల్ గ్రాడ్యుయేట్స్ ఎగ్జామినేషన్స్ వ్రాయలేదు. ఇది అత్యంత బాధాకరమైన విషయం. దీనిని సంస్కరణలవైపు వెళ్లిన పాలకులు కూడా ఒక్కసారి ఆలోచించారే. దయచేసి ఆలోచించండి. హాస్టల్స్‌లో 87% రిజల్ట్స్ వచ్చేది ఈనాడు అది 77%నికి పడిపోయింది. రామకృష్ణుడు కాలంలో జి.ఓ.33 ఉత్తగా పేపరుమీద మాత్రమే పెట్టారు. వడ్డెర, మత్స్యకారులు, గొర్రెల కాపరుల కులాలకు సంబంధించిన 83 హాస్టల్స్ రద్దైపోయాయి. ఈనాడు ఉన్న పరిస్థితుల్లో బాల కార్మికులలో ఎవరు ఎక్కువ? 52% జనాభా ఉన్న బి.సి.లలో ఉన్న అక్షరాస్యత ఎంత? వీరిలో అక్షరాస్యత 20% లోపలే ఉంటుంది. 90% డ్రాపౌట్స్ ఎవరైనా ఉన్నారంటే ఈ క్రింది వర్గాల పిల్లలే. ఎడ్యుకేషన్ ఫెసిలిటీస్ ఇవ్వకపోవటంవలన డ్రాపౌట్స్ పెరిగిపోతున్నాయి. రీఇంబర్స్‌మెంట్ ఇవ్వకపోవటంవలన ఇంజనీరింగ్ మానుకుని వచ్చారు. ఈ విషయాలు ఆలోచించాలి.

గౌరవ ముఖ్యమంత్రిగారు గంభీరంగా కొన్ని విషయాలు చెబుతున్నారు, కొన్ని విషయాలు చేస్తున్నారు. పావలా వడ్డీ మంచిదే. డ్వాక్రా మహిళలలో ఎవరు ఉన్నారు? ఫీల్డ్ అనుభవం మీకు కూడా ఉన్నది. డ్వాక్రాసంఘాలలో చెమట కార్చే మహిళలు కాక సెంటు వాసన మహిళలు ఉన్నారు. చెమట కార్చవలసిన మహిళలు ఉండవలసినచోట సెంటువాసన మహిళలను పెట్టటంవలన వారు మా పరిస్థితి ఏమిటని అడుగుతున్నారు. అటువంటివారిని ఎలిమినేట్‌చేసి ఖచ్చితమైన పద్ధతుల్లో ఎకనమికల్‌గా పరిపుష్టంచేయటానికి ప్రభుత్వం తగురీతిలో వ్యవహరించాలి. ఇది ప్రచారం కోసం కాదు. మెడికల్ అడ్మిషన్ జి.ఓ.లు గత ప్రభుత్వం ఇచ్చింది. కోర్టు చెప్పింది. అయినప్పటికీ ఒకసారి మారుస్తారు, ఒకసారి తీస్తారు. దానివల్ల ఎటువంటి ప్రయోజనం చేకూరుతుంది? ఆందోళన పెరుగుతోంది, అన్ని రకాలుగా నష్టం జరుగుతోంది.

బి.సి.ల విషయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అడ్మిషన్స్ వద్దనే చూస్తాము. మార్కులు ఎక్కువ వచ్చినా వారిని బి.సి. క్వోటాలోనే ఉండమంటారు. ఇదేమి పాలన? పాలకులుగా వీరు ఉన్నప్పటికీ, వారు ఉన్నప్పటికీ ఈ రకమైన అన్యాయం జరుగుతోంది. ఈ మధ్య కాలంలో పోస్టింగ్స్ లెక్కేలేకుండా ఇస్తున్నారు. క్రింది వర్గాలకు చెందినవారిని కూడా అత్యున్నత స్థానాల్లో ఉంచవలసిన అవసరం ఉన్నది.

రజకులకు ఇచ్చేది రూ.84 లక్షలా? ఆర్థిక పరిపుష్టి కోసం రూ.3 కోట్లు వారు అడిగారు. సుమారు 30 లక్షలమంది జనాభా ఉన్నారు. రూ.84 లక్షలు ఇస్తే వారి జీతాలకే సరిపోతుంది. నాయీబ్రాహ్మణులకు కూడా వీరితో సమానంగా ఇచ్చారు. చాకలి, మత్స్యకారులందరికీ సమానం ఇచ్చామని చెబుతున్నారు. వారి కోసం మూడు, నాలుగు కోట్లు అవసరమని అడుగుతున్నాము. ఇస్తే ఏమైతుంది? రూ.46,000 కోట్లుపెట్టి ప్రాజెక్టులు కడుతున్నారు. సంక్షేమాన్ని విస్మరిస్తే ప్రాజెక్టులు కట్టినా వారు బ్రతకలేరు. పెదరమాసం వచ్చేదాకా ఆగితే పెద్ద రొట్టెచేసి పెడతానంటే వారు ఉంటారా? ఆ రొట్టెకోసం వారు అప్పటిదాకా బ్రతుకుతారా? ఈ వృత్తులకు ప్రత్యామ్నాయం ఏది? కులవృత్తులను ఆదుకోవటంలో పాలకులు చిత్తశుద్ధితో వ్యవహరించటంలేదు. ఆదరణ విషయానికివస్తే ఆదరణ బాగోలేదని ఆరోజు చెప్పాము, ఈరోజు చెబుతున్నాము. ఆదరణ మోసం అన్నారు. రూ.40 కోట్లు కేటాయించారు, మూసేస్తున్నారు. పరిష్కారం ఇది కాదని చెబుతున్నాము. వారి వృత్తులను నిలబెట్టుకోవటానికి ఋణసౌకర్యం ఇవ్వండి. మార్కెటింగ్ ఇవ్వండి, చేయుత ఇవ్వండి. కుమ్మరివారి విషయం మీకు బాగా తెలుసు. నూటికి 66 మంది గతంలో కుండలుచేస్తే ఈరోజు 1% మంది మాత్రమే కుండలు చేస్తున్నారు. వారెక్కడకు పోయారు? పై ఉద్యోగాలేమైన చేస్తున్నారా? కోటీశ్వరులయ్యారా? కాలేదు. వ్యవసాయ కూలీలుగానో, భిక్షగాళ్లుగానో లేక మరొక దానినో ఎంచుకుని వెళ్లారు. ఇంతకంటే బెస్ట్ ప్రొఫెషన్ అయితే ఫర్వాలేదు. మీరు ఎస్.ఎస్.ఐ. యూనిట్స్ పెడుతున్నారు. ఈ వృత్తులపైన ఆధారపడినవారు ఉన్నారు. కమ్మరి, వడ్రంగి, కంసాలి వారికి ఇవ్వండి. వీరిని గుర్తించండి. గుర్తింపుకార్డులు ఇవ్వండి. ఆ ఆలోచన ప్రభుత్వానికి రావాలని చెబుతున్నాను. గతంనుండే చెబుతున్నాము, ఆ ఆలోచన లేకుండా ఉన్నారు.
మ.1.30

ఇక వంశరాజ్ కులస్తుల విషయానికొస్తే మన సభలో సగం మందికి తెలియకపోవచ్చు కాని గ్రామాల్లో వారిని పిచ్చిగుంట్ల వాళ్లంటారు. వీళ్ల కూడా బీసీలలో వున్నారు. కాని వీళ్ల ప్రభుత్వ సహాయం పొందే విషయంలో అన్ని చోట్లా దూరంగానే వుంటున్నారు. అలాగే మత్స్యకారులైతే చెరువులు నిండినా నిండకపోయినా ఏటా పది శాతం లీజ్ అమౌంట్ కడుతూనే వున్నారు. గత ఆరు సంవత్సరాలుగా వరుసగా చెరువులు నిండకపోయినా పది శాతం చొప్పున కట్టాలంటే ఆ సొసైటీలను రద్దు చేసుకొని మూసుకోవాల్సిందే. కాంట్రాక్టర్ల చేతుల లో పావులుగా మారిపోయారు తప్పితే మత్స్యకారులకు ఏమైనా ప్రయోజనం చేకూరుతున్నదా? ఈ విషయంలో పాలకులకు కొంతైనా ఆలోచన వుండాలి కదా? అలాగే మత్స్యకారులకు సంబంధించి మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాల్సిన అవసరముంది. నేత కార్మికుల గురించి ఇంతకుముందే చెప్పాను. 30 వేలు ఇచ్చామన్నారు. ఆరు వేలు కూడా ఇవ్వలేదు. ఇక గీత కార్మికులకు సయబంధించి 767 జీఓ వారికి ఒక ఉరితాడయ్యింది. మీరు కల్తీని నిరోధించాల్సిందే. కాని ఆ పేరుతో వాళ్లను ఇబ్బందుల పాలు చేయకూడదు. 13 మంది గీత కార్మికులు ఆత్మహత్య చేసుకుంటే అందులో ఒక్క కాంట్రాక్టర్ అయినా వున్నాడా? ఒక్కరైనా కల్లు బేరం చేసుకునే వారున్నారా? అందరూ కార్మికులే వున్నారు. మీరు ఇందిరమ్మ రాజ్యం అని అంటున్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే బర్రె గొర్రె లాంటివి ఇస్తారని ప్రజలు అనుకుంటుంటే ఒక బర్రె ఇచ్చింది లేదు.ఒక గొర్రె ఇచ్చింది లేదు. ఇక డ్వాక్రా సంఘాలంటే వాళ్ల పేదలకు వడ్డీలకు ఇస్తున్నారు. ఈ విధంగా వాళ్లలో వాళ్ల ఒకరికొకరు వడ్డీలకు ఇచ్చుకుంటున్నారు తప్పితే వారి వల్ల ఉత్పత్తి వచ్చే పరిస్థితి లేదు. ఆ సంఘాల్లో కూడా అధ్వాన్నకరమైన పరిస్థితులున్నాయి. వాటిని చక్కదిద్దాల్సిన అవసరముంది. వాటికి సంబంధించి మీరు ఏరకమైన ఆలోచన చేస్తారో చెప్పాల్సిన అవసరముంది. ఇక చేతివృత్తులు చేసుకునే బీసీలకు సంబంధించి వారి ఉత్పత్తులకు తగిన మార్కెటింగ్సౌకర్యాలు కల్పించి వారిని ఆదుకోవలసిన అవసరముంది.

ఈ రోజు గొర్రె కాపరులకు సంబంధించి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి లక్షలాది గొర్రెలు చనిపోతే పట్టించుకునే దిక్కే లేకుండా పోయింది. వాస్తవంగా వంద కోట్ల రూపాయాల ఆదాయం గీత కార్మికులకు సంబంధించిన పరిశ్రమ వల్ల వస్తే ఈ గొర్రె కాపరుల నుంచి సుమారుగా 70, 80 కోట్ల వరకు ప్రభుత్వానికి ఆదాయం లభిస్తుంది. అయినా మీ నుంచి వారు ఏమీ ఆశించరు. గీత కార్మికులు ప్రకృతి ప్రాదించిన చెట్ల నుండి గీసుకుంటారు. గొర్రెల కాపరులు మాత్రం తమ విధి ఇంతే అనుకొని తనకున్న భూమిలోనే గొర్రెలను మేపుకుంటూ బ్రతుకుతెరువు చూసుకుంటున్నారు. వాళ్లకు ప్రభుత్వం భూమి కూడా ఇవ్వడం లేదు. వాళ్ల సామాజికంగా అత్యంత వెనుకబడిన వారు కాబట్టి సర్పంచ్ కూడా తుమ్మ చెట్ల భూమి కూడా ఇవ్వడం లేదు. వారికి సంబంధించి నిన్నా మొన్నా చూశాము కదా. గౌరవ ముఖ్యమంత్రి గారికి కరెక్ట్ ఫీడింగ్ ఇవ్వలేదు. నేను జిల్లాల వారిగా సమాచారం ఇచ్చాను. మన రాష్ట్రంలో రెండున్నర కోట్లకు పైగా గొర్రెలుంటే 11 లక్షల గొర్రెల వరకు చనిపోయాయి. ఆ విధంగా చూస్తే 25 శాతం దాటుతుంది. కాని వారు మాత్రం ఒకటే పర్సెంటు అంటున్నారు. ఈ రకమైన విపత్తు గత పది సంవత్సరాలలో ఎన్నడూ రాలేదు. ఈసారి వచ్చింది. వచ్చిన దానికి ఎంతో కొంత మేము మిమ్మల్ని రక్షించడానికి మేము వున్నామంటూ పాలకులు చెప్పాలి కదా. అటువైపు ఆలోచించకపోతే ప్రభుత్వం మీద ఏరకమైన ఆలోచన వుంటుంది ప్రజలకు? ఆ దిశలో ఆలోచించకపోవడం అత్యంత బాధాకరం. ఈ రోజున్న పరిస్థితులను గురించి మీ ద్వారా ప్రభుత్వానికి చెప్పదలచుకున్నదేమంటే బీసీల జాబితాలో వున్న కులాలను తీసివేయడం కాదు. గరీబీ హటావో అని ఇందిరాగాంధీ గారు అన్నారు. దాని అర్థం గరీబోంకో నై హటానా అని. అయితే ఏంజరిగిందనేది నేను మీకు చెప్పడం లేదు కాని ప్రాక్టికల్‌గా ఏమి జరిగిందో మీకు తెలుసు. బీసీ కులాలను తగ్గించవద్దని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

ముఖ్యమంత్రి గారు ఆలోచించవలసింది ఏమంటే సుప్రీం కోర్టు క్రీమీలేయర్ అమలు చేయమని ఎప్పుడో తీర్పు చెప్పింది. రామకృష్ణుడు గారినో, నర్సింహయ్య గారినో తీసేస్తే వారిలో నే మరొకరు వస్తారు. మేము తగ్గితే ఎవరికి వస్తుంది అధ్యక్షా? మా వాళ్లకే వస్తుంది కదా. నేనదేమంటే సుప్రీం కోర్టు తీర్పును అమలు చెయ్యమని. ఈ తీర్పు వచ్చి చాలా కాలమైనా వారి టైంలో అమలుచేయకపోవడానికి కారణాలేమిటో మీకూ తెలిసి వుండాలి. కాబట్టి బీసీ కులాలను తగ్గించాలనే ఆలోచన చేయడమంటే.......

సార్, మన దగ్గర అంటారు కదా సార్...... చేద తాడు అందకపోతే బావిని పూడ్చేసుకుంటారా సార్?

అందుచేత సుప్రీం కోర్టుకు సంబంధించిన తీర్పు మేరకు క్రీమీ లేయర్‌ను అమలు పరిచే విషయం ఆలోచించండి. ఈ నాడు ఇతర రాష్ట్రాలలో కూడా అమలు చేస్తున్నారు కేరళ రాష్ట్రంలో అమలు చేస్తున్నారు.

మనం ఎక్కడ చూసినా ఫెడరేషన్స్ ఏర్పాటు చేసుకున్నాము.ఈవిధంగా ఫెడరేషన్స్ పెట్టడమనేది అభినందించదగ్గ విషయం . అయితే ఈ ఫెడరేషన్స్‌కు సంబంధించి గతంలో తగిన ఆర్థిక పరిపుష్టతనివ్వకుండా నామమాత్రంగా వాటిని వుంచారు. మీరు కూడా అటువైపు వెళ్లకండి. మీరు గొర్రెలఫెడరేషన్‌కు సంబంధించి ఏవో కొన్ని కార్యక్రమాలు చేశారు. కొంత డబ్బు ఇచ్చారు. కాని అది దేనికి వుపయోగపడింది ఇప్పటివరకు? గొర్రెలకు సంబంధించి ఇంత విపత్తు జరిగితే ఈ విపత్తులో మీకు జరిగిన నష్టాన్ని కొంతవరకు మేము ఆదుకుంటామని వారికి ధైర్యం చెప్పవలసి వుండింది.. అలా చెప్పడం వల్ల ప్రజలు ఏమనుకుంటారు? పాత ప్రభుత్వం మంచిగా లేదు. కొత్త ప్రభుత్వం మంచిగా వుందని అనుకుంటారా లేదా? ఈ విషయాన్ని కూడా ఆలోచించాలి.

ఇకపోతే వృత్తిదారులందరికీ గుర్తింపు కార్డులివ్వమంటున్నాను. మీరిచ్చిన నోట్‌లోనే సవాలక్ష మంది వున్నారు. అందులో ఇంకా చోటు చేసుకోని వారు కూడా కొందరున్నారు. కాబట్టి వారందరినీ గుర్తించండి. వారందరికీ వృత్తిదారులుగా కార్డులివ్వండి. వారికి ఏమీ లేదు కాబట్టి బ్యాంకులతో లింకేజి పెట్టి రుణాలివ్వండి. రాజీవ్ అభ్యుదయ యోజన క్రింద పది శాతం సబ్సిడీ అట. 20 శాతం మాఫీ. మిగిలిన 70 శాతం బ్యాంకువాళ్లు ఇవ్వాలట. ఇస్తారా సార్? రైతులకు ఎంతవరకు లోన్స్ ఇచ్చారో మీకు తెలుసుకదాసార్? అందుకే మీరు డైరెక్ట్ లోనింగ్ ఇవ్వండి. డైరెక్ట్ లోనింగ్ ఇచ్చి మీరు చెప్పండి. మీరేమో లోన్స్ ఇచ్చిన వెంటనే వెంటబడి వసూలు చేస్తున్నారు. ఇచ్చిన లోన్స్‌ను వసూలు చేయడానికి మేము ముందుంటాము అని చెప్పండి. ఈ విధమైన పద్ధతులలో మీరు గ్యారంటీ ఇస్తున్నామని చెప్పి అప్పులిప్పించేపరిస్థితికి వస్తే కునారిల్లుతున్న ఆ వర్గాల వారికి కనీసం కొంచెమైనా ఆసరాదొరుకుతుంది. మీరు ఈరోజు డ్వాక్రా గ్రూపులకు నాబార్డు లింకేజీతో, గ్యారంటీతో ఇస్తున్నారు కదా. అట్లాగే వీరికి కూడా కార్డులిచ్చి ఆ కార్డుల మీద అప్పులు ఇప్పించండి.

ఇక ఉపాధి విషయానికి వస్తే గ్రామాలలో కొంత ప్రయత్నం చేయమంటున్నాము. దీనికోసం ప్రయత్నం చేయకుండా వుంటే గ్రామీణులకు ఏ విధంగా ఉపాధి దొరుకుతుంది. నీ లోపల గాంగ్రిన్ వంటి దుర్మార్గమైన గడ్డలుంటే పైన మాత్రం దాని కోసం ఆయింట్‌మెంట్ రాసినంత మాత్రాన ఏమవుతుంది? నొప్పి తగ్గుతుందే కాని ఆ వ్యాధి తగ్గుతుందా? ఇలాంటి పై పూతల వలన ఏం ప్రయోజనం? ఇలాంటి వాటి వల్ల ఈ అణగారిన వర్గాలు బాగుపడవు.

ఇక ఇళ్ల స్థలాల విషయానికి వస్తే వీరికెవరికీ ఇళ్లస్థలాలు ఇవ్వడం లేదు. ఇక గీత కార్మికులు చెట్టుమీది నుండి పడి చనిపోతే రెండు లక్షల రూపాయలిస్తామని ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. దాని అమలుపై ఇంకా ఏలాంటి స్పందనా రాలేదు.

600 మంది చనిపోయివున్నారు. వారికి ఇంతవరకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదు. ఈ రోజున విద్య, వైద్యం అన్నీ ప్రైవేట్‌పరం చేయడం వల్ల సామాన్యుల పరిస్థితి దుర్భరంగా మారింది. సామాన్యులు బి ఇ డి సీటు కోసం లక్ష రూ పాయలు పెట్టే పరిస్థితి వుందా? అలాగే గ్రామీణ ప్రాంతానికి చెందిన ఒ సామాన్యమైన ఒక గర్భిణీ మహిళ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి రెండుమూడు వేలు ఖర్చు పెట్టుకునే పరిస్థితి వుందా? ఈ విధంగా అన్నీ ప్రైవేటుపరం చేయడం వల్ల సామాన్య పేద తరగతి ప్రజల పరిస్థితి ఏమిటో ఒకసారి ఆలోచించాలి ఇవన్నీ నేను చెప్పడం లేదు సార్, జయతీ ఘోష్ కమిటీ రిపోర్టులో రైతుల ఆత్మహత్యల గురించి చెప్పిన మాట ఇది. రైతుల ఆత్మహత్యలకు ఇది కూడా కారణమని చెప్పడం జరిగింది. ఇలాంటివన్నీ మేము అఫెక్ట్ అవుతాయని మేము పదే పదే చెబుతూ వచ్చాము. ఇక బడ్జెట్ కేటాయింపులు చూస్తే వారి జనాభాకు తగిన విధంగా కేటాయింపులు లేనే లేవు. కాబట్టి మీరు బడ్జెట్ కేటాయింపులు కూడా అందుకనుగుణంగా పెంచాల్సిన అవసరముంది. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని మీరు బీసీల అభివృద్ధి కోసం, వాళ్ల సంక్షేమం కోసం మీరు పెద్ద యెత్తున నిధులు కేటాయించడంతో పాటు వాటని పూర్తిగా ఖర్చు పెట్టవలసిన అవసరం కూడా వుందని మనవి చేస్తున్నాను.

మీరు జల యజ్ఞం పేరుతో ప్రాజెక్టులు కట్టాలంటున్నారు. అందుకు సంతోషమే. కాని జలయజ్ఞం పేరుతో మమ్మల్ని మల మల మాడ్చి చనిపోయే విధంగా యజ్ఞాన్ని మాత్రం చేయకండి. వెల్ఫేర్‌కు సంబంధించిన కార్యక్రమాల అమలు విషయంలో లో కూడా మీరు ఏమాత్రం అలసత్వం లేకుండా అన్ని వర్గాల ప్రజలను ఆదుకోవలసిన అవసరముంది. మీరు జల యజ్ఞం చేయండి. కాని అదే సమయంలో వెల్ఫేర్‌ను మాత్రం విస్మరించకండి.

మ 1.40

బిసి ల వెల్ఫేర్‌కు సంబంధించిన విషయాన్ని విస్మరించకండి. బిసి విద్యార్థులకు మార్చి వరకు అకాడమిక్ ఇయర్ వుంది, వారికి ఉపకార వేతనాలు ఇవ్వండి. గతంలో 90 శాతం వచ్చింది. వారిని పొగడడం కాదు, ఏదో మిమ్ములను దూషించడం

కాదు. తప్పకుండా ఉపకార వేతనాలు ఇచ్చే ఆలోచనచేయండి. ఈ వృత్తులకు సంబంధించి చేయడమే గాకుండా వారికి రాజకీయ రిజర్వేషన్ కూడా కావాలి. ఎందుకంటే మొన్న జరిగిన కోఆపరేటివ్ ఎన్నికలలో ఏ ఒక్కటైనా బిసి లకు వచ్చిందా సార్? లేదే . ఎందుకంటే అక్కడ రిజర్వేషన్ లేదు. రిజర్వేషన్ లేదు కాబట్టే రాకుండా పోయింది. భారత రాజ్యాంగం ఎందుకు ఇచ్చింది సార్ రిజర్వేషన్? ఎస్‌సి లకు ఇచ్చినా, ఎస్‌టి లకు ఇచ్చినా, మండల్ కమిషన్‌లో క్రింది వర్గాలకు ఇచ్చినా– నీ వర్గాల వారి కోసం నీవు ఆలోచిస్తావని చెప్పి రాజ్యాంగాంలో ఆవిధంగా పెట్టారు. అది రాజ్యాంగ స్ఫూర్తి . దానికోసమైనా ఆ రకమైన ఆలోచన చేయవలసిన అవసరం వుందని విజ్ఞప్తి చేస్తున్నాను.

చివరగా ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే 52 శాతం పైన ఉన్నటువంటి, కులవృత్తుల మీద ఆధారపడినటువంటి బిసి లకు ఒట్టి మాటలు చెప్పకండి. ఒట్టి మాటలు చెప్పి, మిమ్ములను దేవుళ్లలాగా చూస్తామని చెప్పిన గత పాలకులు ఏమయ్యారో మీకు తెలుసు . మీరు చాలాసార్లు పోయారు, మళ్లీ వచ్చారు . వాళ్లెందుకు పోయారో, మీరెందుకు పోయారో ఒకసారి విశ్లేషణ చేయండి. వారు 50 శాతం వున్న బిసిలను దేవుళ్లలాగా చూశారు. దేవుళ్లలాగా చూడడమంటే ఏమిటో మీకు తెలుసు . దానికి సంబంధించి ఒక చిన్న విషయం చెబుతాను. పిల్లలు వారి తల్లిదండ్రులకు అన్నం పెట్టలేదట, అప్పుడు మీలాంటి పెద్ద మనిషి దగ్గర వెళ్లి మాకు అన్నం పెట్టడం లేదని తల్లిదండ్రులు చెబితే ఆ పిల్లలను పిలిచి ఎందుకు వారికి అన్నం పెట్టడం లేదని అడిగారు . అయ్యో, ఎందుకు పెట్టడం లేదు, నీకు దండం పెడతా, వాళ్లను దేవుళ్లలాగ చూసుకుంటున్నాం అన్నాడట కొడుకు . అప్పుడు పెద్ద మనిషి – ఓరి ముండాకొడుకా, మిమ్ములను వాళ్లు దేవుళ్లలాగా చూసుకుంటున్నారంట గదా అనంటే , అవునయ్యా, నాకు చేతులు లేవు కాళ్లు లేవు, అక్కడ పెడతాడు మళ్లీ వాడే వచ్చి తీసుకుని తింటాడని తల్లి చెప్పిందట . అలా వుంది పరిస్థితి ఇక్కడ . అందుకనే క్రింది వర్గాల వారిని దేవుళ్లలాగా చూడకండి. వాళ్లు సజీవమైన వాళ్లు, శక్తివంతులు వాళ్లు , త్యాగాలు చేసిన వారు, ఇప్పటికీ త్యాగాలు చేస్తున్న వాళ్లు, ఇంకా పల్లకీలు మోస్తున్న వాళ్లు . ఈ సమాజానికి అనేక రకాలుగా ఊడిగం చేస్తున్న వాళ్లు సార్ . వారు లేకపోతే ఈ సమాజం ఇంత తేటగా ఉండేదా సార్? రాజుల చరిత్ర కావచ్చు, అనేక మంది కావచ్చు . అందుచేత వీటన్నింటినీ మీరు ఆ స్ఫూర్తితో ఆలోచించండి. వారికి బడ్జెట్ కేటాయింపులు చేయండి, ఋణ సౌకర్యం కల్పించండి, మంచి స్ఫూర్తితో తీసుకోండని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

ఛైర్మన్ ః ఈ సభను రేపు ఉదయం 8.30 గంటల వరకు వాయిదా వేస్తున్నాను.

(గురువారం, డిసెంబర్ 15, 2005 నాడు ఉదయం 8.30 గంటలకు తిరిగి సమావేశమయ్యే నిమిత్తం, సభ మధ్యాహ్నం గం|| 1.42 నిముషాలకు వాయిదా పడింది.)

★★★